# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, మార్చి 5, 2007

12 వ శా. స._ IX స. వాల్యూం -- III నంబరు --1

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 14

**MONDAY, THE 5th MARCH, 2007**

**12 L.A. IX S. VOL-- III No. - 1**

**14 - Phalgun, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పన్నెండవ శాసనసభ)

(తొమ్మిదవ సమావేశము : పదమూడవ రోజు )

**సోమవారము, మార్చి 5, 2007**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. సంతాప తీర్మానము
   ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ సురా పాపిరెడ్డి గారి మృతి పట్ల
3. 74వ నియమము క్రింద ప్రభుత్వం దృష్టికి తేబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల అంశము
   ''హైదరాబాద్ నగరపాలక సంస్థకు చెందిన వివిధ సర్కిళ్లలో పనిచేస్తున్న కార్మికుల జీతాల నుండి మినహాయించిన డి.ఎ. మొత్తాన్ని ప్రధాన కార్యాలయానికి జమచేయకపోవుటను'' గురించి
4. 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై
   గ్రాంట్ల కొరకు అభ్యర్థన
   1. అభ్యర్థన నెం. XXX (30) - సహకారం
   2. అభ్యర్థన నెం. XXVII (27) - వ్యవసాయము
   3. అభ్యర్థన నెం. XXXVIII (38) - పౌరసరఫరాల నిర్వహణ
   4. అభ్యర్థన నెం. XXVIII (28) - పశు సంవర్థన, మత్స్యాగారం
5. సభా కార్యక్రమము
6. 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)
   గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై - చర్చ (కొనసాగింపు)
7. సభా కార్యక్రమము
8. హోం శాఖా మంత్రిగారి వివరణ
   టి.వి.9 మీడియా టీమ్‌పై ఎం.ఎన్.ఆర్. ప్రైవేటు యాజమాన్యం దాడి గురించి
9. ఉన్నత విద్యాశాఖా మంత్రి వివరణః
   ఇంటర్మీడియెట్ విద్యార్థులలో కొందరికి హాల్ టికెట్లు ఇవ్వడానికి నిరాకరించడం గురించి


--------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు అడ్జర్నుమెంటు మోషన్స్ వచ్చాయి. మొదటిది,

1. Adjournment Motion given notice of by Sri E. Dayakar Rao Garu and others regarding alleged activities of the Government adversely affecting freedom of press including attack on TV9 media team by the Management of MNR Institutions is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding attack on TV9 Media Team by the Management of MNR Private Medical College is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding attack on TV9 Media Team by the Management of MNR Private Medical College adversely affecting the freedom of press is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding attack on TV9 Media Team by the Management of MNR Private Medical College adversely affecting the freedom of press is disallowed.

5. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding denial of hall tickets to the Intermediate students of Government Junior Colleges due to shortage of attendance is disallowed.

6. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding harassment of the media in general and on TV9 Media Team by the Management of MNR Private Medical College in particular is disallowed.

7. Adjournment Motion given notice of by Sri P. Shashidhar Reddy Garu regarding attack on TV9 Media Team by the Management of MNR Private Medical College in Medak District is disallowed.

8. Adjournment Motion given notice of by Sri Gummadi Narsaiah regarding the need to discuss Koneru Ranga Rao Report and the measures to be taken to distribute surplus land to the landless poor is disallowed.

All the Adjournment Motions have been disallowed.

( ప్రతి పక్షాలకు చెందిన పలువురు సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి తమ వాయిదా తీర్మానాలను అనుమతించాలని అభ్యర్థించసాగారు. )

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : టి.వి. కెమెరామెన్ పై దాడి. వైద్య విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో విద్యా ప్రమాణాలు సక్రమంగా ఉండటం లేదు.

(ప్రతిపక్షాలకు చెందిన పలువురు సభ్యులు లేచి, "ప్రతికా స్వేచ్ఛపై దాడులు ఆపండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ పత్రికలపై దాడికి నిదర్శనం " మొదలైన నినాదాలు గల ప్లకార్డులను ప్రదర్శించసాగేరు.)

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Today, Intermediate Examinations are going to start. Government can just make a note of it. More than 10,000 Intermediate students are denied hall tickets because of lack of attendance. They will be wasting their career and precious academic year. I request the Government through you to have a sympathetic approach towards the students and allow them to write the exams. More than 10,000 students are denied hall tickets. Their education would be affected. Their precious year would be wasted. It is a very important issue.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI : With a warning, they could be allowed to write the examinations.

MR. SPEAKER : You meet me in my Chambers. We will sort it out.

SRI AKBARUDDIN OWAISI : Examinations are going to start. There are more than 10,000 students Speaker Sir. Their precious year could be saved.

MR. SPEAKER : You can meet me in my Chambers. We will sort it out.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI, SRI CHADA VENKAT REDDY, SRI NOMULA NARASIMHAIAH, AND FROM MEMBERS BELONGING TO TDP CONTINUED)

SRI AKBARUDDIN OWAISI : Please Sir, students should be allowed to write. Examinations have started. You can give instructions. It is not a small issue.

MR. SPEAKER : We will work it out.

SRI AKBARURDDIN OWAISI : More than 10,000 students Speaker Sir. It is a very important issue. Denial of hall tickets is a major issue. There is a clear violation of the Government orders.

(అంతరాయం)

MR. SPEAKER : You can meet me in my Chambers. దయాకర రావు గారూ నా ఛాంబర్సులో కలవండి. శశిధరరెడ్డి గారూ, కిషన్ రెడ్డి గారూ, విజయరామారావు గారూ అందరూ నన్ను నా ఛాంబర్సులో కలవండి.

MR. SPEAKER : I have received 8 Adjournment Motions on 3-4 subjects. You meet me in my Chambers. We will sort it out.

SRI AKBARUDDIN OWAISI : There is a clear violation of the Government Orders.

جناب اسپیکر۔ دیکھئے ایک یا دو نہیں...... اسلئے پہلے آپ جاکر اپنی جگہ پر بیٹھ جایئے۔

This is not the only issue. Adjournment Motions are given on 3-4 issues. You have given with regard to denial of hall tickets to students. Some have given on attack on TV9 Media Team by the Management of MNR institutions. You meet me in my Chambers. We will sort it out.

ఉ 8 . 40

I understand the importance of all the issues. Not one issue.

SRI AKBARUDDIN OWAISI : This is very important. The boys will be wasting their one academic year and the drop out level will be increasing.

డా . జి . విజయ రామారావు ః మీడియాపైన దాడి జరగడం ఏమిటి ?

MR. SPEAKER : I will find a way out. You meet me in my Chambers.

శ్రీ ఇ . దయాకర రావు(వర్ధన్నపేట) ః హాల్ టికెట్స్ ముఖ్యం, పత్రికా స్వేచ్ఛ కూడా ముఖ్యమే సార్ .

శ్రీ జి . కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) ః అన్ని సమస్యలు పరిష్కారం చేయాలి . ఇది గవర్నమెంట్ బాధ్యత .

SRI AKBARUDDIN OWAISI : The House could be adjourned. More than 10,000 families are getting effected. You can see the G.O. Boys could be given permission to write the examinations. Today, examinations are started.

MR. SPEAKER : I understand.

جناب اسپیکر۔ آپ جاکر اپنی جگہ پر بیٹھئے جایئے میں بات کروں۔ میں آپ کو بلا کر چیمبر میں بات کروں گا آپ بیٹھ جایئے۔

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు ః స్పీకర్ సర్, వాయిదా తీర్మానం మీరు తిరస్కరించారు కాబట్టి, స్టూడెంట్స్ అందరూ యాజిటేటింగ్‌గా ఉన్నారని సభ్యులు లేవదీసిన దానికి, మీరు పర్మిషన్ ఇస్తే, రెండు గంటలు సమయం ఇస్తే నోట్ సభ్యులందరికీ సర్క్యులేట్ చేయిస్తాను . స్టేట్‌మెంట్ చేయాలంటే చేస్తాను . లేదు చెప్పాలంటే, మీరు ఏ రకమైన నిర్ణయం చేసినా దానికి కట్టుబడి ఉంటాను .

శ్రీ నోముల నర్సింహయ్య ః పరీక్ష రాయించలేరా?

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు ః సార్, మీరు చర్చకు అనుమతిస్తే దానికి కూడా సిద్ధంగా వున్నాను . సమాధానం చెప్పమన్నా, స్టేట్‌మెంట్ చేయాలన్నా మీరు ఏ నిర్ణయం తీసుకున్నా ప్రభుత్వం దానికి సిద్ధంగా ఉంది .

SRI AKBARUDDIN OWAISI : More than 10,000 students are getting effected.

MR. SPEAKER : Almost, 4-5 Adjournment Motions are given on different issues. I will sort it out.

SRI AKBARUDDIN OWAISI : You can assess as to which one is important. More than 10,000 students are getting effected. Is it not an important issue? If this is not important, what else is important?

MR. SPEAKER : All the issues are important.

جناب اسپیکر۔ آپ جاکر بیٹھ جایئے۔

(MEMBERS BELONGING TO MIM PARTY RUSHED TO THE PODIUM)

MR. SPEAKER : Please go back to your seats.

SRI AKBARUDDIN OWAISI : We don’t need a Statement. Permission should be given to the students to write the examinations.

శ్రీ నోముల నర్సింహయ్య(నకిరేకల్) ః ఇది బ్రతుకు సార్ .

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) ః అటెండెన్స్ రిలాక్స్ చేయించండి .

SRI AKBARUDDIN OWAISI : We do not want a Statement. Statement is not important. At 8.00 a.m. exams have started. Please give them permission to write the exams. It is important.

MR. SPEAKER : I have a suggestion on this. To save the valuable time of the House, I would suggest that the concerned Members on this subject can meet with the Minister and sort out the matter. Now, let us not waste the time of the House.

(INTERRUPTIONS CONTINUED)

SRI AKBARUDDIN OWAISI : Is the Government not serious on this matter?

MR. SPEAKER : An arrangement has been made where you can speak to the Minister and sort it out.

SRI AKBARUDDIN OWAISI : We want a solution for this. Statement will not be a solution. Permission could be given to the students to write examinations. Before it was 80%. Now, it is 60%.

(INTERRUPTIONS FROM MEMBERS, MIM PARTY FURTHER CONTINUED)

MR. SPEAKER : Via media an arrangement has been made. You can talk to the Minister concerned and sort it out.

SRI AKBARUDDIN OWAISI : There are no lecturers. There is no infrastructure. The Government is not serious.

(INTERRUPTIONS)

MR. SPEAKER : We cannot continue like this. Please go back.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 8.44 a.m.)

( సభ ఉదయం 10.30 గంటలకు తిరిగి సమావేశమైనది)
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

MR. SPEAKER : All the Questions are postponed to a later date including the S.N.Qs.

( టి.ఆర్.ఎస్. ఎం.ఐ.ఎం. సభ్యులచే తీవ్ర అంతరాయం )

స్టూడెంట్స్ ఇష్యూ పైనా, మీడియా ఇష్యూ పైనా, the concerned Ministers' will come back to the House.

( శ్రీ పి.శశిధర్ రెడ్డి చే తీవ్ర అంతరాయం )

MR. SPEAKER :I request the Hon'ble Members to kindly bear with me for a minute.

## సంతాప తీర్మానము

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ సురా పాపిరెడ్డి గారి మృతి పట్ల

MR. SPEAKER :This House places on record its deep sense of sorrow at the demise of Sri Sura Papi Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Sura Papi Reddy was born on 10th September, 1929. He represented Kanigiri Assembly Constituency, Prakasam District in the Assembly during 1972-78. He played a prominent part as the Leader of Farmers and Agricultural Labour Society. He strived for the development of his Constituency.

He passed away on 28th February, 2007 at the age of 78 years.

Let us observe silence for two minutes as a mark of respect to the departed soul.

(The House then observed silence nem con for two minutes)

(Interruptions)

MR. SPEAKER : The matter is very clear. As far as the adjournment motions are concerned, I sat with all the floor leaders………

(Interruptions)

That's what I am trying to say. You please ask whoever has participated in the meeting. What is this?

*( ' పత్రికా స్వేచ్ఛను కాపాడండి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి ' అనే ప్లకార్డును తె.రా.స. సభ్యులు శ్రీ ఎస్.రాములింగారెడ్డి అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శించారు )*

శ్రీ పి.శశిధర్ రెడ్డి(మెదక్) : సర్, ఇది ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సంబంధించిన ఇష్యూ. .......

( అంతరాయం )

MR. SPEAKER :I said the concerned Ministers' will come back to the House

శ్రీ పి.శశిధర్ రెడ్డి : సర్, ఈ రాష్ట్రంలో ఇంత కంటే ఇంపార్టెంట్ అయిన అంశం వేరే ఏమీ లేదు. కాబట్టి ఈ విషయం మీద ముందుగా చర్చించాలి . Now we will take up 74s.

( శ్రీ పి.శశిధర్ రెడ్డి చే తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : శశిధర్ రెడ్డి గారూ, మీరు నాన్ స్టాప్‌గా మాట్లాడుతూ పోతున్నారు. Can I enlighten you on what has happened. Owaisi saab, I have made it very clear. You please ask the Member to listen to me.

( తిరిగి అంతరాయం )

శ్రీ పి.శశిధర్ రెడ్డి : సర్, ఈ విషయం మీద ప్రభుత్వం నుంచి సమగ్రమైన వివరాలు రావాలి. ఇంత కంటే ముఖ్యమైన సబ్జక్ట్ ఏముంటుంది సర్ ?

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు 10.30 అయింది. స్పీకర్ మాట్లాడే సమయంలో కూడా మీరు మాట్లాడితే నేను చెప్పేది ఎట్లా అర్థమవుతుంది ? మీరు ఒక్క నిమిషం ఆగితే లోపల తీసుకున్న నిర్ణయాలను సభ దృష్టికి తీసుకువస్తాను. సుమారు గంటన్నర సేపు లోపల కూర్చుని, ............. will you please listen to me. What I am trying to say is at 12.30, the concerned Ministers' will come back to the House and they will give reply. Please sit down now. That is what has been decided.

(Interruptions)

Will you please listen to me. The House has to come to order. Now we will take up the other agenda.

(Interruptions)

SRI AKBARUDDIN OWAISI : Sir, it is such an important issue…….

MR. SPEAKER : I understand. I am not disputing the importance of the matter but I am only facilitating the House to function and in the process, I have said that at 12.30 the concerned Ministers' will come back to the House and give their reply.

## 74వ నియమము క్రింద ప్రభుత్వం దృష్టికి తేబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల అంశము

### "హైదరాబాద్ నగరపాలక సంస్థకు చెందిన వివిధ సర్కిళ్లలో పనిచేస్తున్న కార్మికుల జీతాల నుండి మినహాయించిన డి.ఎ. మొత్తాన్ని ప్రధాన కార్యాలయానికి జమచేయకపోవుటను" గురించి

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, సాధారణంగా హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి సంఘం ఆమోదం తరువాత, ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారం నియమిత కాలికంగా హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న అన్ని క్యాటగిరీలలోని ఉద్యోగులు, అధికారులకు కరువు భత్యాన్ని మామూలుగా విడుదల చేస్తూ వుంటుంది. ఉద్యోగుల జీతభత్యాల నుండి మినహాయించిన కరువు భత్యాన్ని జమ చేయకపోవడంకు సంబంధించి ఎటువంటి కేసులు లేవు.

2. ఈ సందర్భంలో ఇటీవలి, గత కాలంలో క్రింద తెలియజేసిన విధంగా మూడు వాయిదాలలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం కరువు భత్యాన్ని పెంచిందని తెలియజేయడమయింది.

(1) 5-5-2006 తేదీ గల (పి) నెం.112 జి.ఒ. ద్వారా ప్రభుత్వం 1-7-2005 తేదీ నుండి ప్రభుత్వ ఉద్యోగులకు 11.304 శాతం చొప్పున కరువు భత్యాన్ని పెంచింది. 1-7-2005 నుండి 30-04-2006 వరకు సంబంధిత ఉద్యోగుల జి.పి.ఎఫ్. ఖాతాలలో కరువు భత్యం బకాయిలను జమ చేయాలని, 2006 మే నెల నుండి నగదు రూపంలో చెల్లించాలని ఆదేశాలను ఇచ్చింది. ఆ ప్రకారంగా ఉత్తరువులను అమలు చేయడమయింది.

(2) 5-6-2006 తేదీ గల (పి) నెం.139 జి.ఒ. ద్వారా ప్రభుత్వం కరువు భత్యం రేటును 11.304 శాతం నుండి 14.130 శాతంకు పెంచింది. 1-1-2006 నుండి 31-5-2006 వరకు గల కాలానికి సంబంధించిన బకాయిలను సంబంధిత ఉద్యోగుల జి.పి.ఎఫ్. ఖాతాలో జమ చేయాలని, 2006 జూన్ నుండి నగదు రూపంలో చెల్లించాలని ఆదేశాలను ఇచ్చింది. ఆ ప్రకారంగా, ఉత్తరువులను అమలు పరచడమయింది.

(3) 2-2-2007 తేదీ గల ఆర్థిక ( పిసిఐ ) శాఖ (పి) నెం.19 జి.ఒ. ద్వారా ప్రభుత్వం 1-7-2006 తేదీ నుండి మూల వేతనంలో 14.130 శాతం నుండి 18.840 శాతానికి కరువు భత్యం రేటును పెంచింది. 2007 మార్చిలో చెల్లించే 2007 ఫిబ్రవరి నెల జీతం నుండి కరువు భత్యాన్ని నగదు రూపంలో చెల్లించాలని, 1-7-2006 నుండి 31-1-2007 వరకు గల కరువు భత్యం బకాయిలను సంబంధిత ఉద్యోగుల జి.పి.ఎఫ్ ఖాతాలో జమ చేయాలని ఆదేశాలను ఇచ్చింది.

3. ఆ ప్రకారంగా, ఈ అంశాన్ని స్థాయి సంఘం సమక్షంలో వుంచడమయింది. 7-2-2007 తేదీ గల తీర్మానం నెం.370 ద్వారా పెంచిన కరువు భత్యాన్ని విడుదల చేయడానికి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ స్థాయి సంఘం తీర్మానాలను చేసింది. దీనిని 2007 ఏప్రిల్ చివరి నాటికి విడుదల చేయడమవుతుంది.

ఉ. 10.40

MR. SPEAKER : Yes, Malreddy Ranga Reddy garu………. He is not there. So, the first 74 is answered. 2nd 74, I have already postponed. Now we will go to the demands. We will take up 304s tomorrow, because today we all agreed that we will take up the demands.

## 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన

5. అభ్యర్థన నెం. XXX (30) - సహకారం
6. అభ్యర్థన నెం. XXVII (27) - వ్యవసాయము
7. అభ్యర్థన నెం. XXXVIII (38) - పౌరసరఫరాల నిర్వహణ
8. అభ్యర్థన నెం. XXVIII (28) - పశు సంవర్థన, మత్స్యాగారం

(ప్రతిపాదించబడినవి)

SRI K.ROSAIAH : (Deputizing the Hon'ble Minister for Cooperation) : Sir, I beg to move:

" that the Government be granted a sum not exceeding Rs.197,86,59,000/- under Demand No. XXX (30) - Cooperation."

SRI K.ROSAIAH : (Deputizing the Hon'ble Minister for Agriculture) : Sir, I beg to move :

"that the Government be granted a sum not exceeding Rs. 1109,40,02,000/- under Demand No.XXVII (27) - Agriculture"

SRI K.ROSAIAH : (Deputizing the Hon'ble Minister for Agriculture) : Sir, I beg to move :

" that the Government be granted a sum not exceeding Rs. 823,11,85,000/- under Demand No.XXXVIII (38) - Civil Supplies Administration.

SRI GOLLAPALLI SURYA RAO : Sir, I beg to move :

" that the Government be granted a sum not exceeding Rs.455,47,52,000/- under Demand No. XXVIII (28) - Animal Husbandry and Fisheries."

MR.SPEAKER :Demands moved. Cut motions from 87 - 121 are deemed to have been moved.

## సభా కార్యక్రమము

ఈ రోజు మార్చ్ 5, ఈ రోజు జి. మాణిక్యవరప్రసాదరావుగారి జన్మదినము. వారికి సభ తరఫున శుభాకాంక్షలు. అదే విధంగా, జి. సాయన్నగారు, this House wishes him also. He may be celebrating his birthday with full vigour. We will take up the demands. Demands are very important.

డా. జి. కుతూహలమ్మ (వేపంజరి)ః అధ్యక్షా, చాక్లెట్లు పంచలేదే?

మిస్టర్ స్పీకర్ః సభలో చాక్లెట్లు ఇవ్వరు. తియ్యని మాటలు మాట్లాడతారు .

(At that juncture, Sri G.Saianna, Hon'ble Member came to the House)

MR.SPEAKER : Saianna garu, I went on record to acknowledge that today is your birthday The House wishes you a very happy birthday.

## 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై - చర్చ

(కొనసాగింపు)

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం)ః రాష్ట్రంలో దాదాపు 84 శాతం ప్రజానీకానికి అవసరమైన సంక్షేమ రంగం మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముఖ్యంగా తమకు ముందుగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ రోజు దేశంలోకానీ, రాష్ట్రంలోకాని ఆర్థిక సంస్కరణల పర్వం మొదలైన తరువాత ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం గణనీయంగా ఆదాయవనరులు పెరుగుతున్న సంగతి మనందరికి తెలుసు. ఆదాయ వనరులు పెరగడం వల్ల సంపంద క్రమంగా వృద్ధి చెందుతున్న సంగతి కూడా మనందరికి తెలుసు. పెరిగిన సంపదను వివిధ వర్గాల ప్రజలకు అందించడానికి ఎక్కడయితే ప్రభుత్వాలు చొరవ చూపుతున్నాయో అక్కడ పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్న పరిస్థితులు కూడా మనము గమనిస్తున్నాము. ఒక్కసారి మనం గతాన్ని కూడా గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలను మానవీయ కోణంతో అమలుచేసి, ఫలితంగా పెరుగుతున్న ఆదాయ వనరులను పేదవారికి అందించడానికి తీవ్రంగా కృషి చేసిన సంగతి ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు. దేశంలో మరే రాష్ట్రం కేటాయించని నిధులు తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమానికి కేటాయించిన సంగతి ఇక్కడున్న సభ్యులకు రాష్ట్ర ప్రజానీకానికి తెలుసునని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గతంలో సంక్షేమ రంగానికి పెద్ద పీఠ వేశారు.

మిస్టర్ స్పీకర్ః అచ్చంనాయుడు గారూ, ఒక్కసారి, మీరు కంటిన్యూ చేయండి, నేను సమయం కేటాయించాలి కాబట్టి, డిమాండ్స్ అన్నీ క్లబ్ చేసి పెట్టాము. మీరు మొదటి స్పీకర్ కాబట్టి మీరు అరగంట తీసుకోవాలి, తరువాత మిగతా వారు కంటిన్యూచేస్తారు.

(గౌరవ సభ్యులు శ్రీ యు. పురుషోత్తం రెడ్డి అధ్యక్షస్థానం వహించారు )

శ్రీ కె. అచ్చన్నాయుడుః గతంలో తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ రంగానికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులు కాకుండా అవసరమయితే కేటాయింపులు చేర్చి ఖర్చు చేసిన సంగతి మనందరికి తెలుసని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ రోజు బలహీనవర్గాలు, ఎస్.సి., ఎస్.టి., మహిళా మైనారిటీస్ కార్పొరేషన్స్ ద్వారా ఎక్కువ నిధులు కేటాయించి ఈ వర్గాలకు చెందిన వారికి సంక్షేమ రంగాల్లో అభివృద్ధి పథకలు ఆయా వర్గాలకు ఎంతో ప్రయోజనం చేకూర్చిన సంగతి గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన సంగతి ఈ రాష్ట్రంలో మనందరికి తెలుసు. దురదృష్టవశాత్తు ఇప్పుడున్న ముఖ్యమంత్రి ఆరోజు ప్రతిపక్ష నాయకుడిగా

1,600 కి.మీ., పాదయాత్ర చేసి ఈ రాష్ట్రం తిరిగి ఆచరణసాధ్యంకాని హామీలు ఇచ్చి ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని నమ్మించినందున, ఈ రాష్ట్రంలో 2004 సంవత్సరంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అధికారం కట్టబెట్టడం జరిగింది. ఈ రోజు నేనూ ఈ ముఖ్యమంత్రిగారు, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకంగా అడిగేదేమంటే, బలహీనవర్గాలు అంటే ఎందుకు వారికి అంత కక్ష. కాంగ్రెస్ ప్రభుత్వం పద్ధతి ఒకలాగా ఉంటే, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి బలహీనవర్గాల పేరు చెబితే ఒంటి కాలి మీద నాట్యం చేసే సందర్భాలు ఈ రాష్ట్రంలో కలగడం, బలహీనవర్గాలకు బాధ కలుగుతోంది. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజానీకంపట్ల కాస్త మానవతా కనీసం దృ కృథం లేకుండా, వారి మీద కక్షతో వ్యవహరించిన పరిస్థితులు చూస్తే చాలా బాధగా ఉంటుంది. పెద్ద ఎత్తున ఆదాయ వనరులు సమకూరుస్తూ వాటిని పేదలకు అందించకపోవడంతో పేదలు నిరుపేదలవుతున్నారు. మూడు సంవత్సరాలు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలో పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాజశేఖర రెడ్డిగారికి దక్కుతుంది. ఈ రోజు మనందరం ఆలోచించవలసినదేమంటే, రాష్ట్ర జనాభాలో షెడ్యూలు కులాలు, తెగలు, బలహీన వర్గాలు, మైనారిటి వర్గాలకు చెందిన ప్రజానీకం దాదాపు 84 శాతం పైగా ఉన్న సంగతి మనందరికి తెలుసు. (కం)
ఉ.10.50

అయినప్పటికి, న్యాయంగా లభించాల్సిన ఆర్థిక, సామాజిక, రాజకీయ ఫలాలను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నది. సామాజికంగా, ఆర్థికంగా అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్న సంగతి ఈ మూడు సంవత్సరాల నుండి స్పష్టంగా కనిపిస్తున్నదని తెలియజేస్తున్నాను. దళిత,గిరిజన,బలహీన, మైనారిటీ వర్గాల ప్రజల సంక్షేమం గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్య ధోరణిఉందో బడ్జెటులో కేటాయించిన కేటాయింపులును చూస్తేనే అర్థమౌతోందని తెలియజేస్తున్నాను.

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ప్రతి సంవత్సరం బడ్జెటును పెంచుకొంటూ వెళ్లాల్సి ఉంటుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దీనికి రివర్స్‌లో పనిచేస్తోంది. ప్రతి సంవత్సరం బడ్జెటు పెంచకుండా తగ్గించుకొంటూ వెళుతున్నారు. ఆర్థిక మంత్రి రోశయ్య గారు ఈ విషయాన్ని పరిశీలించాల్సి ఉంది. ఈ సంవత్సరం కేటాయించిన నిధులు చాలా తక్కువ. నిధులను కేటాయించినా వాటిని ఖర్చు చేయడం లేదు. కోత విధిస్తున్నారు. ఈ విషయం అందరికితెలిసిందే. 2007-08వసంవత్సరంకి గాను ప్రవేశ పెట్టిన బడ్జెటు రూ.81వేల కోట్లుగా పెట్టారు. మైనారిటీ, బలహీన, ఆర్థికంగా వెనుకబడిన చాలా కులాల వారు 84 శాతం మంది ఉంటే, మీరు కేటాయించిన కేటాయింపులో కేవలం రూ.3095 కోట్లు కాగా, అందు రూ.85 వేల కోట్ల బడ్జెటు అంటే 3.82 శాతం సంక్షేమానికి కేటాయించారు. అంటే, ఈ రోజు పేద వారిపట్ల, బడుగు బలహీన వర్గాల వారి పట్ల, గిరిజనులు, మైనారిటీల పెట్ల ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమౌతోందని తెలియజేస్తున్నాను. బడ్జెటుని కేవలం కాగితాలపై పెంచుతున్నారే తప్ప ఆచరణలో ఎక్కడా ఖర్చు చేయడం లేదని తెలియజేస్తున్నాను.

సంక్షేమ రంగానికి 2005-06వ సంత్సరంలో బడ్జెటు రూ.2004 కోట్లు కేటాయించి అందులో ఖర్చు చేసింది రూ.1475 కోట్లు మాత్రమే. మీరు కోత విధించారు. 2006-07వ సంవత్సరంలో కేటాయింపులు భారీ స్థాయిలో పెంచినప్పటికి ఈ రోజు మార్చి నెలలో మనం ఉన్నాము, అందులో చాలా ఎక్కువగా కోత విధిస్తున్నారు. సంక్షేమరంగానికి వచ్చినప్పుడే ఎక్కువ కోత విధిస్తున్నారు. బలహీన వర్గాల వారంటే ఇంత కక్ష ఎందుకని అడుగుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం బలహీన వర్గాల గురించి పుట్టింది. వీరికి తెలుగుదేశం

అనుకూలంగా ఉందన్న నెపంతోనే వారిని అణచివేయాలన్న ఏకైక ధ్యేయంతో కాంగ్రెస్ ప్రభుత్వం, రాజశేఖరరెడ్డి గారు ప్రత్యేకంగా పనచేస్తున్నారన్న విషయం, రాష్ట్రంలోని ప్రజానీకానికంతటికి తెలుసు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బలహీన వర్గాల సంక్షేమానికి కేటాయించిన కేటాయింపులుమీ దృష్టికి తీసుకు వస్తాను. ప్రతి సంవత్సరం బడ్జెటు అంకెలలో చూపించారే తప్ప ఖర్చులో బాగా వెనుకడుగు వేశారు. సంక్షేమానికి 2003-04వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా రూ.1630కోట్లు బడ్జెటులో పెట్టి, రూ.1711కోట్లు ఎక్కువగా ఖర్చు చేశారు. 2004-05వ సంవత్సరంలోకి మీరుం అధికారంలోకి వచ్చారు రూ.1550 కోట్లు సంక్షేమానికి కేటాయించారు. అందులో ఖర్చు చేసింది రూ.1400కోట్లు. అంటే తగ్గించడం జరిగింది. 2006-07వ సంవత్సరంలో రూ.2670 కోట్లు ఖర్చు చేశారు. ఈ సంవత్సరం కూడా రూ.3095 కోట్లు మీరు కాగితాల్లో చూపించారు. అది కాగితాలకే పరిమితమౌతుంది తప్ప, సంక్షేమపై ఎక్కువ శ్రద్ధ చూపించడం లేదని తెలియజేస్తున్నాను. నేను మాట్లాడితే విమర్శిస్తున్నానని అంటారు. తెలుగుదేశం పార్టీ మాట్లాడితే విమర్శిస్తారు. 'కాగ్' నివేదికను మీరు ఒక పర్యాయం పరిశీలించండి. 2005-06వ సంవత్సరంలో బి.సి.లకు,ఎస్.టి. లకు మరియు ఎస్.సి., మైనారిటీలకు, వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన నిధుల్లో భారీగా కోత విధించారని కాగ్ ఆరోపణ చేసింది. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. 2005-06 సంవత్సరంలో బి.సి., ఎస్.సి. మహిళా సంక్షేమానికి అలాగే గృహనిర్మాణ శాఖకు సుమారు రూ.3197 కోట్లు కేటాయిస్తే, అందులో వెయ్యి కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే 31శాతం మాత్రమే ఖర్చు చేశారు. ఈ విషయాన్ని కాగ్ నివేదిక స్పష్టంగా తెలియజేసిందని తెలియజేస్తున్నాను. మీరు ఈ తప్పులను సరిచేసుకోకుండా, ఇంకా బలహీన వర్గాలపై కక్షగట్టి పనిచేయడం చాలా దారుణమని తెలియజేస్తున్నాను.

2005-06వ సంవత్సరంలో మీరు హౌసింగ్ కార్యక్రమానికి రూ.921 కోట్లు కేటాయించారు. అందులో రూ.237కోట్లు కోత విధించారు. సాంఘీక సంక్షేమానికి రూ.1032 కోట్లు కేటాయించారు. రూ.383కోట్లు అందులో కోత విధించారు. గిరిజన సంక్షేమానికి రూ.650 కోట్లు కేటాయించారు. అందులో రూ.203 కోట్లు కోత విధించారు. వెనుకబడిన సంక్షేమానికి రా.19.70కోట్లు కేటాయించి అందులో రూ.4 కోట్లు కోత విధించారు మహిళా సంక్షేమానికి రూ.550 కోట్లు కోటాయించి రూ.193కోట్లు కోత విధించారు. ఇది మీరు అభివృద్ధిగా భావిస్తున్నారా. బలహీన వర్గాలకు కేటాయించిన నిధుల కంటే సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వమైతే ఇంకా అదనంగా నిధులు కేటాయించాలి. బలహీన వర్గాల వారికి న్యాయం చేయాలి. బడ్జెటులో అంకెలు చూపిస్తున్నారే తప్ప వాస్తవ రూపంలో ఎక్కడా డబ్బు ఖర్చు చేయకపోవడం దురదృష్టకరం. ఈ మూడు సంవత్సరాల్లో రాష్ట్రం అధోగతి పాలైందని తెలియజేస్తున్నాను.

సంక్షేమ రంగం ప్రధానమైనది. రాష్ట్రంలో 52శాతం మంది బలహీన వర్గాల వారు ఉన్నారు. వారికి ఏవిధమైన బడ్జెటు కేటాయిస్తున్నామని అడుగుతున్నాను. బలహీన వర్గాల వారి అభివృద్ధికోసం ఎట్లా పనిచేస్తున్నామో స్పష్టంగా మనందరం అర్థం చేసుకోవాలి. రాజశేఖరరెడ్డి గార్కి బలహీన వర్గాల వారంటే బాగా కక్ష ఉంది. తీవ్రమైన కోపంతో ఉన్నారు. మంత్రులైనా బలహీన వర్గాల వారి విషయమై ఆలోచన చేయాలి. బలహీన వర్గాలకుచెందిన శాసనసభ్యులు చాలా మంది ఉన్నారు. చాలా సందర్భాలలో నేను చెప్పాను. పదలవుల గురించి ఆశపడుతున్నారు. ఏ బలహీన వర్గాల ఒట్లతో అధికారంలోకి వచ్చారో వారి గురించి ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి నిధులు సాధించుకోవాల్సిన బాధ్యత ఉంది. పదవుల గురించి, ముఖ్యమంత్రిగారి మెప్పు పొందడానికి ప్రయత్నిస్తున్నారే కానీ బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేయడం లేదని తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం బి.సి. వర్గాలను చులకనగా చూస్తున్నది. కాంగ్రెస్ అధికారంలోకివిచ్చన బి.సి. కులాలు

అడుగడుగునా అన్యాయానికిగురౌతున్నారు. ఈ విషయాన్ని నేను చెప్పడం కాదు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బలహీన వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరూ బాధపడుతున్న సందర్భాన్ని మనం ప్రతి రోజూ చూస్తున్నామని తెలియజేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోబి.సి. సంక్షేమానికి పెద్ద పీట వేసిన మాట వాస్తవం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకివచ్చిన పిమ్మట వారి సంక్షేమానికి అడుగడుగున్నా తూట్లు పొడుస్తున్న విషయం మనందరికి తెలుసు. 2003-04వసంవత్సరంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు, బి.సి.ల గురించి రూ.348 కోట్లు ఆరోజున ఒక్క బలహీన వర్గాల వారికే కేటాయించిందని తెలియజేస్తున్నాను.

ఉ.11.00

అదేవిధంగా మీ మాయ మాటల నమ్మి ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. 2004 లో గౌ. రోశయ్య గారు బడ్జెటు ప్రవేశ పెట్టారు. ఆ రోజు తెలుగు దేశం ప్రభుత్వం రూ.348 కోట్లు కేటాయిస్తే, రోశయ్య గారు వచ్చాక రూ.236 కోట్లు బలహీన వ ర్గాలకు తగ్గించారంటే బలహీన వర్గాలకు మీరు మేలు చేస్తున్నారంటే ఎంతవరకు సబబు? 2005-06 లో బి.సి సంక్షేమ శాఖలో రూ. 4.88 కోట్లు మీరు కేటాయించిన నిధులలో కూడా ఖర్చు చేయకుండా బలహీన వర్గాల వారిని ఇబ్బందులకు గురి చేసిన విషయం మనకు తెలుసు. ఈ రోజు రూ.391 కోట్లు మీరు బలహీన వర్గాలకు బడ్జెటులో పెట్టారు. రూ.391 కోట్లు బడ్జెటులో పెట్టి, సిగ్గుపడ వలసిన విషయం ఏమిటంటే అందులో రూ. 166 కోట్లు కోత విధించారంటే ఇది కక్ష సాధింపు కాకపోతే ఏమిటనుకోవాలి? 2007-08 కి ముందు బడ్జెటు పెట్టారు. బలహీన వర్గాలకు రూ. 533 కోట్లు బడ్జెటులో పెట్టారు. మిమ్మల్ని ఏరకంగా నమ్మమంటారు? 2005-06 లో కోత పెట్టారు. 2006-07 లో రూ. 166 కోట్లు కోతపెట్టారు. మళ్లీ ఈ రోజు బలహీన వర్గాల మీద ప్రేమ అంటూ కాగితాల మీద రూ. 533 కోట్లు పెట్టారు. ఇది ఖర్చు చేస్తారని అంటే ఎవరు నమ్ముతారు?

బలహీన వర్గాల వారు బాగా చదువుకుంటారంటే మీరు చూడలేకపోతున్నారు. బలహీన వర్గాలు బాగా మాట్లాడితే చూడలేని ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉంది. చాలా బాధపడుతున్నాము. ఎవరైనా సరే, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు వెళితే ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు గర్వపడాలి. హర్షించాలి. కాని ఈ ముఖ్యమంత్రి గాని, ప్రభుత్వానికి గాని ఆ ఆలోచన లేదు. బలహీన వర్గాలను ఎట్లా పైకి తీసుకువస్తారని అంటే వెంటనే ఏ రకంగా కుంగదీసి, నష్టం చేయాలనే ఆలోచనతో ఈ ముఖ్యమంత్రి, ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేయడం చాలా దారుణం .

అధ్యక్షా, కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. బి.సి విద్యార్థులకు ఉపకార వేతనాలు ఈ 3 సంవత్సరాలలో ఒక్క సంవత్సరం అయినా సక్రమంగా చెల్లించిన పరిస్థితి లేదు. 2004-05 లో 2.5 లక్షల మంది బి.సి లకు, 2005-06 లో 1.75 లక్షలు, 2006-07 లో 2 లక్షల మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు పూర్తిగా ఇవ్వలేదని మనవి చేస్తున్నాను. 2005-06 లో రూ.80 కోట్ల ఉపకార వేతనాలు పెండింగులో ఉన్నాయి. అయ్యా, వారు బ్రతక లేక పోతున్నారని వేడుకున్నాము. పేద వాళ్లు చదువుకోలేకపోతున్నారు, బలహీన వర్గాల వారు చదువు మానేస్తున్నారు, తల్లితండ్రులు రక్తం అమ్ముకుని చదివిస్తున్నారు, దణ్ణం పెడుతున్నాము, కోపం ఉంటే మా మీద తీర్చుకోండి, కాని విద్యార్థుల మీద మాత్రం వద్దని ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక శాఖా మంత్రి గారికి చెప్పి, ఎన్నోసార్లు వేడుకున్నప్పటికీ కనికరించలేదు. ఈ రోజు విద్యార్థుల యూనియన్లు బలహీన వర్గాల వారు చదువు మానేస్తున్నారని చెప్పి ధర్నాలు చేస్తే, వారిని రాక్షసంగా పోలీసుల

చేత కొట్టించి, బలహీన వర్గాల వారి రక్తాన్ని కళ్ల చూసిన దుర్మార్గం ఈ ప్రభుత్వానిది, రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వానిది అని మనవి చేస్తున్నాను.

రూ. మొత్తం 185 కోట్లు మీరు కేటాయిస్తే తప్ప గత మూడు సంవత్సరాలుగా బలహీన వర్గాలకు చెందిన స్కాలర్‌షిప్పులు గాని, ట్యూషన్ ఫీజులు గాని ఇచ్చే పరిస్థితి లేదని ఇప్పటికైనా వేడుకుంటున్నాము, దయ చూపండి, చాలా బాధలలో ఉన్నారని మనవి చేస్తున్నాము. ఈ డబ్బు రిలీజ్ చేసి గత మూడు సంవత్సరాల ఉపకార వేతనాల బ్యాక్‌లాగ్‌లను చెల్లించాలని మనవి చేస్తున్నాను.

ప్రతిపక్షాలు చెబితే మీరు వినరు. ఎవరు చెప్పినా వినే పరిస్థితి లేదు. సాక్షాత్తు హైకోర్టు వారే ప్రభుత్వానికి చెప్పారు, బలహీన వర్గాల పిల్లలు చాలా బాధలలో ఉన్నారు, చదువు మానేస్తున్నారు, తల్లితండ్రులు రక్తాన్ని అమ్ముకుని చదివిస్తున్నారని, వెంటనే స్కాలర్‌షిప్పులు పెండింగులో ఉన్న వాటిని విడుదల చేయమని హైకోర్టు ఈ ప్రభుత్వానికి మొట్టికాయలు మొట్టింది. హైకోర్టు తీర్పు చూశాక వచ్చే సంవత్సరం పెడతామని అన్నారు. ఈ సంవత్సరం చూశాము. 2007-08 లో వేతనాలన్నీ రెట్టింపు చేస్తామన్నారు. ఇవన్నీ కూడా గతంలో ఉన్న స్కాలర్‌షిప్పులు ఇవ్వడానికే సరిపోతాయి తప్ప , ఈ సంవత్సరం బి.సి విద్యార్థులకు ఒక్కరికి కూడా చదువుకోవడానికి ఉపయోగపడవని తెలియజేస్తున్నాను. ఒకసారి ఆలోచన చేయాలి. మీరు చేసిన నిర్వాకం వల్ల, మీరు చేసిన తప్పుడు విధానాల వల్ల బలహీన వర్గాలకు చెందిన వారికి 3 విద్యా సంవత్సరాలు న ష్టపోయారు.

ప్రాజెక్టులు కడుతున్నామని మీరంటున్నారు. ప్రాజెక్టులు కట్టండి, కాదనడం లేదు. అయితే, కొన్ని వేల కోట్ల బలహీన వర్గాల వారికి అన్యాయం చేస్తున్నారు. నేనీ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. బలహీన వర్గాలకు చెందిన పేద వారికి ఎంత మందికి భూములున్నాయి? ఎప్పుడు ప్రాజెక్టులు కడతారు? ఎప్పుడు నీళ్లు ఇస్తారు? ఈ ప్రాజెక్టులు కట్టి, నీళ్లిచ్చి, పంటలు పండించేంతవరకూ బలహీన వర్గాల వారు చదువుకునే అవకాశం లేదా? ఆలోచన చేయాలి. అంత డబ్బు ఇరిగేషన్‌కు కేటాయించి, లంచాలు తింటున్నారు. పర్సంటేజ్‌లు తీసుకుంటున్నారు. మొబిలైజేషన్ అడ్వాన్సులు తీసుకుంటున్నారు. అందుకే మా చంద్రబాబు నాయుడు గారు రాజశేఖర రెడ్డి గారికి చెప్పారు, కనీసం మీరు ఒక ప్రాజెక్టులో తీసుకున్న లంచాలు బలహీన వర్గాలకు కేటాయిస్తే, వారికి స్కాలర్‌షిప్పులు ఇవ్వబడతాయి అన్నారు. అలా చెప్పినప్పటికీ బలహీన వర్గాలంటే చాలా చులకన భావంతో పని చేస్తున్నారు. ఈ సంవత్సరం కేటాయించిన నిధులు కూడా స్కాలర్‌షిప్పులకు సరిపోయేలా లేవు. వెంటనే దీనిని పెంచవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

హాస్టల్సు. పేదవాళ్లు తినడానికి తిండి లేక, చదివించుకోలేక తల్లితండ్రులు ప్రభుత్వంపై నమ్మకంతో వారి పిల్లలను హాస్టల్సులో పెడుతున్నారు. కాని వారిని పట్టించుకునే పరిస్థితి లేదు. మీ నిర్వాకం వల్ల ఈ రాష్ట్రంలో 300 మంది హాస్టలు విద్యార్థులు చనిపోయారు. హాస్టలు భవనాలు లేవు. వర్షం వస్తే కారిపోతాయి. సమయానికి బ్లాంకెట్సు ఇవ్వడం లేదు. సమయానికి భోజనం పెట్టడం లేదు. మినిస్టరు గారు చెబుతున్నారు, మేము వచ్చాకవ 20 శాతం మెస్ ఛార్జీలను పెంచామని. అయితే, మీ నిర్వాకం వల్ల, మీ దౌర్భాగ్యం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు 200 శాతం పెరిగాయి. ఒకసారి ఆలోచన చేయండి. 200 శాతం అవి పెరిగితే, మీరు 20 శాతం పెంచితే పేద పిల్లలు 3 పూటలా తిండితింటారా? చాలా చోట్ల హాస్టలు భవనాలు లేవు.

అద్దెకొంపల్లో నడుస్తున్నాయి. 100 మంది ఉండాల్సిన చోట 150 మంది విద్యార్థులు ఉంటే చదువు ఏ రకంగా సాధ్యం అవుతుంది. రోశయ్య గారిని అడుగుతున్నాను.

గత తెలుగు దేశ ప్రభుత్వ హయాములో పనికి ఆహార పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొంత డబ్బు ఇచ్చి, కొన్ని హాస్టలు భవనాలను ఈ రాష్ట్రంలో మంజూరు చేశాము. భవనాలు కూడా కట్టాము. ఒక్కొక్క హాస్టలు భవనానికి రూ. 1 లక్ష గాని, 2 లక్షలు గాని పెట్టి ఈ 3 సంవత్సరాలలో ఏవైనా పూర్తి చేశారా? కనీసం ఇప్పటికైనా సరే నివేదిక తెప్పించుకోండి. ఎన్ని భవనాలకు రూ. 10 లక్షలు ఖర్చు చేశాము? ఇంకా రూ. 2 లక్షలు పెడితే పని పూర్తి అయి ఉపయోగపడతాయి? పేదవాడు చదువుకునే పరిస్థితి అప్పుడు వస్తుంది. ఈ 3 సంవత్సరాలలో వాటిని పట్టించుకోలేదు. ఇప్పటికి ఎన్ని భవనాలు రూ.2 లక్షలు పెడితే పూర్తి అవుతాయో నివేదిక తెప్పించుకుని, ఆ భవనాలకు నిధులను మంజూరు చేస్తే అవి పూర్తయి పేదవాడికి చదువుకోడానికి అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను.

ఈ సంవత్సరం ఒక్క విద్యార్థి కూడా రోడ్డు మీదకు రాకుండా అర్హత ఉండి అడిగిన ప్రతి ఒక్కరికీ స్కాలర్‌షిప్పులు, ట్యూషన్ ఫీజులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
ఉ.11.10

అధ్యక్షా, బలహీనవర్గాలంటే వీరికి ఎంత చులకనో ఒక్క విషయం చూస్తే అర్థమౌతుంది. ఈ మధ్యకాలంలో వీరు ఔరంగజేబునే మించిపోతున్నారు. జుట్టుపై పన్ను వేశారు. సంబంధిత మంత్రి కోనేరు రంగారావుగారు. ఇది న్యాయమా, ధర్మమా, పేదవాడు జుట్టు కత్తిరించుకునే బార్బర్ షాప్స్‌పైన కూడా మీరు పన్నులు వేస్తున్నారంటూ అన్ని పక్షాలవారు, కులవృత్తుల సంఘాలవారు ఒత్తిడి తీసుకువచ్చిన తరువాతనే అవన్నీ వెనక్కుతీసుకుంటామని మంత్రిగారు చెప్పారంటే బలహీనవర్గాలవారిపై వీరు ఎంత కక్షతో ఉన్నారో మీరు అర్థంచేసుకోవాలి.

శ్రీ కోనేరు రంగారావు: మేము జుట్టుపై పన్ను వేయలేదు, వేయాలనే ఆలోచన కూడా లేదు. నేను ఈ విషయాన్ని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కూడా చెప్పాను. గార్బేజ్ కలెక్షన్ అనేది మాకు ఒకటి ఉంది. ఆ స్ట్రీట్‌లో ఉన్నటువంటి పెద్దపెద్ద సెలూన్స్‌కు గార్బేజ్ కలెక్షన్ పన్ను నోటీస్ ఇచ్చేప్పుడు వారికి కూడా పొరపాటున నోటీసు ఇవ్వటం జరిగింది. ఈ విషయాన్ని ప్రెస్ కాన్ఫరెన్స్‌పెట్టి మరీ చెప్పాను. జుట్టుపై పన్ను వేయటంలేదు. పొరపాటున ఇచ్చిన రెండు నోటీసులు విత్‌డ్రా చేసుకున్నామని చెప్పాను. గౌరవసభ్యులు మరల దానినిగురించి అసెంబ్లీలో మాట్లాడటం సరికాదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు: మంత్రిగారు మాట్లాడుతూ అన్ని షాప్స్‌కు నోటీసు ఇవ్వలేదు, రెండు షాప్స్‌కు మాత్రమే ఇచ్చామని చెప్పారు. దేనికి నోటీసులు ఇచ్చారో చెప్పండి? ఆ విషయం చెప్పండి. నోటీసులు దేనిమీద ఇచ్చారో చెప్పండి.

(తెలుగుదేశం సభ్యులనుండి అంతరాయం)

శ్రీ కోనేరు రంగారావు: మంత్రి ఇవ్వలేదు, ఎవరూ కావాలని ఇవ్వలేదు. నోటీసులు ఇచ్చేవాడు పొరపాటున ఇచ్చాడు. వెంటనే ప్రెస్ కాన్ఫరెన్స్‌పెట్టి మరీ విత్‌డ్రా చేసుకున్నామని చెప్పాను. ఇక్కడ కేకలు వేస్తే

సరిపోంతుందా? ఎవరు ఇచ్చారు? ఆఫీసర్స్ ఇచ్చారు. చిన్నచిన్న ఆఫీసర్స్ రెండు నోటీసులు ఇచ్చారు. తెలిసిన వెంటనే వాటిని విత్‌డ్రా చేయించాము. అనవసరంగా కేకలు వేస్తారేంటి?

ఛైర్మన్: మంత్రిగారు అది ఇప్పుడు లేదు కదా?

శ్రీ కోనేరు రంగారావు: లేదండీ, పన్ను లేదు ఏమి లేదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు: మంత్రిగారి ఆలోచన ఎలా ఉందో చూసుకుని క్రింద ఉన్నటువంటి అధికారులు నోటీసులు ఇస్తారు. మేము వాపసు తీసుకున్నామని మంత్రిగారు అంటున్నారు. ఎప్పుడు వాపసు తీసుకున్నారు? అన్ని ప్రతిపక్షాలవారు అసెంబ్లీలో వాయిదా తీర్మానం ఇచ్చిన తరువాత, అన్ని కులవృత్తుల సంఘాలవారు ఆందోళనకు దిగిన తరువాత వాపసు తీసుకున్నారు. మంత్రిగారు మాట్లాడుతూ నోటీసు ఎక్కడా ఇవ్వలేదని అన్నారు. అటువంటప్పుడు నిన్న పత్రికా సమావేశంపెట్టి ఇచ్చిన నోటీసులు వాపసు తీసుకుంటున్నామని చెప్పారు. ఇవ్వనప్పుడు వాపసు ఎలా తీసుకుంటారండీ?

శ్రీ కోనేరు రంగారావు: రెండే రెండు నోటీసులు ఇచ్చారు, అందరికీ ఇవ్వలేదు, ఇవ్వము కూడా. తెలిసిన వెంటనే వెనక్కు తీసుకున్నాము.

ఛైర్మన్: మంత్రిగారు మాట్లాడుతూ చాలా క్లియర్‌గా ఇద్దరికి మాత్రమే ఇవ్వటం జరిగిందని, వాటిని కూడా విత్‌డ్రా చేసుకున్నామని చెప్పారు. ఇక దానిపై మాట్లాడటం దేనికి?

శ్రీ కె. అచ్చన్నాయుడు: ఇద్దరికీ ఎందుకు ఇవ్వాలి? వారి మైండ్ ఏవిధంగా పనిచేస్తుందో చెప్పటానికి ఇది ఒక ఉదాహరణ. అదేవిధంగా ఈనాడు జి.ఓ.23 విడుదల చేశారు. బలహీనవర్గాలలో ఎవరైనా గట్టిగా మాట్లాడితే వారిని ఏరకంగా కత్తిరించాలనే ఆలోచనను రాజశేఖరరెడ్డిగారు చేస్తున్నారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే ఈనాడు బలహీనవర్గాలపై ఇంత ఇంపార్టెంట్ చర్చ జరుగుతుంటే బలహీనవర్గాలమంత్రి డి. శ్రీనివాస్‌గారు సభలో లేకుండా పోయారంటే ఎంత దారుణమో ఒక్కసారి ఆలోచించాలి. ఆలోచన ఉన్న మంత్రిగారైతే బలహీనవర్గాలపై చర్చ జరుగుతున్నప్పుడు మంత్రిగారు సభలో ఉండాలి. కనీసం మంత్రిగారు సభలో కూడా లేరు, ముఖ్యమంత్రిగారు లేరు. ఒక్కసారి ఎంతమంది ఎమ్.ఎల్.ఎ.లు సభలో ఉన్నారో లెక్కపెట్టండి. ఈరోజు జి.ఓ.23 ఇచ్చారు. కొన్ని కులాలపై సమీక్ష సాకుతో ప్రభుత్వం ఈ జి.ఓ.ను విడుదలచేసింది. ఆర్థికంగా, సామాజికంగా బాగా ఎదగాలన్న తపనతో ఉన్న గౌడ, పద్మశాలి, మున్నూరుకాపు, ముదిరాజ్ ఈ నాలుగు కులాలను తొలగించాలనే ప్రయత్నం చేస్తోంది. ఈ విషయం బి.సి. కమిషన్‌వద్ద పెండింగ్‌లో ఉందని ప్రతిరోజు వార్తలు వస్తున్న విషయాలు మనం వింటున్నాము. దీనిపైన మంత్రిగారు ప్రెస్‌మీట్ పెట్టి ఏ కులాలను తీయటంలేదని అంటున్నారు. ఈ నిర్ణయం బి.సి. కమిషన్‌వద్ద పెండింగ్‌లో ఉంది. మేలు చేయాలనే ప్రభుత్వం ఏదైనా ఇంకా వెనుకబడిన కులాలను ఇందులో చేర్చాలి తప్ప ఉన్న కులాలను ఎప్పుడూ తొలగించకూడదు. ఆవిధంగా ఏదైనా నిర్ణయం చేస్తే మేము ఊరుకునేది లేదు. బలహీన వర్గాల్లో ఎక్కువమంది పేదవారు. వృత్తుల మీద ఆధారపడినవారు ఎక్కువగా ఉన్నారు. ఆనాడు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆదరణ పేరుతో కులవృత్తులపై ఆధారపడిన బలహీనవర్గాల వారందరికీ బ్యాంకులద్వారా ఋణాలు ఇప్పించి, ట్రైనింగ్ ఇప్పించి, పరికరాలన్నీ కూడా ఇప్పించి

వారిని ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకురావటానికి ప్రయత్నం చేశాము. కాని దురదృష్టవశాత్తు బలహీనవర్గాలకు వ్యతిరేకంగా ఉన్న ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. మేము పెట్టిన ఆదరణ పథకాన్ని పూర్తిగా తొలగించిన సంగతి మనందరకు తెలుసు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవసభ్యులు అచ్చన్నాయుడుగారు మాట్లాడుతూ కొన్ని బి.సి. కులాల పేర్లు ప్రస్తావించి వాటిని బి.సి. కేటగిరినుండి తొలగిస్తున్నారన్నారు. అది వాస్తవం కాదు సర్. బి.సి. వెల్ఫేర్ మినిస్టర్‌గారు డి. శ్రీనివాస్‌గారు చాలా కేటగారికల్‌గా చెప్పారు. ఏ ఒక్క కులాన్ని బి.సి. కేటగిరినుండి తొలగించటంలేదని చెప్పారు. గౌరవసభ్యుడు సత్యదూరమైన విషయాలు ప్రస్తావిస్తున్నారు. ఆయా వర్గాలను మభ్యపెట్టటానిక ప్రయత్నిస్తున్నారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు: బి.సి.లను ఎవరినీ తొలగించటంలేదని మంత్రిగారు చెబుతున్నారు. అలాంటప్పుడు జి.ఓ.23 ఎందుకు విడుదలచేశారు? కమిషన్ రిపోర్ట్ హౌస్‌లో ప్రెజెంట్ చేశారు. దాంట్లో ఈ నాలుగు కులాలగురించి పరిశీలిస్తున్నాము, పరిశీలనలో ఉందంటున్నారు. పరిశీలనలో ఉంటే తీయటమో, ఉంచటమో అవుతుంది. దానిపై సమాధానం చెప్పండి.

ఛైర్మన్: గవర్నమెంట్ తరపున మినిస్టర్‌గారు చెబుతున్నారు. కాబట్టి దానిని పరిగణనలోకి తీసుకోవాలని, బయటి వార్తలతో సంబంధం లేదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు: నేను ఏది కూడా నా సొంతంగా మాట్లాడటంలేదు, ఉన్న వాస్తవాలను మాట్లాడుతున్నాను, జరుగుతున్న విషయాలను మాట్లాడుతున్నాను. ఎవరైతే చేతి వృత్తులవారు ఉన్నారో వారిని సామాజికంగా, ఆర్థికంగా స్థిరపరచాలనే ఉన్నత ఆశయంతో మేము ఆదరణ పథకం ప్రవేశపెట్టాము. ఈరోజు వీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఆదరణ పథకాన్ని పూర్తిగా తీసేశారు. రాజశేఖరరెడ్డిగారు ఎంతో అట్టహాసంగా రూ.2,400 కోట్లతో రాజీవ్ అభ్యుదయ పథకం ఈ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నామన్నారు. రూ.1,300 కోట్ల వ్యయంతో 5 సంవత్సరాల్లో 10 లక్షలమందికి ఉపాధి కల్పిస్తామని చెప్పి ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు మాట్లాడితే జిల్లాల్లో ఎమ్.ఎల్.ఎ.లు అందరు డబ్బా కొట్టి మరీ మాట్లాడారు. ఆ పథకాన్ని ప్రవేశపెట్టి ఇప్పటికి రెండున్నర సంవత్సరాలు అయినది. ఎక్కడా ఒక్కరికి కూడా న్యాయం చేయలేదు. సుమారు రూ.2,500 కోట్లు కేటాయిస్తామనిచెప్పి రూ.5 కేట్లు కేటాయించారంటే బలహీనవర్గాలపైన, చేతివృత్తులవారిపైన మీకు ఎంత ప్రేమ, అభిమానమో, మీరు పెట్టిన నిధులే దీనికి ఉదాహరణ అని మనవిచేస్తున్నాను. నేను ప్రభుత్వానికి ఒక్క సూచన చేయదలచాను. మూడు సంవత్సరాలనుండి బలహీనవర్గాలవారికొరకు ఒక్క కార్యక్రమం చేయలేదు. మీరు బలహీనవర్గాలవారికి న్యాయం చేయలేదు. ఎవరైతే కులవృత్తులపైన ఆధారపడ్డారో, ఎవరైతే మూడుపూటల తినటానికి ఇబ్బందులుపడుతున్నారో వారికైనా మీరు కొంతైనా న్యాయంచేయాలి. ఈనాడు బలహీనవర్గాల ఆర్థికసంస్థ నామమాత్రంగా ఉన్నది. ఆ సంస్థ సిబ్బందికి కనీసం జీతాలు కూడా ఇచ్చే స్థితిలో ఈ ప్రభుత్వం లేదంటే బలహీనవర్గాలకు వీరి కాలంలో ఏమి న్యాయం జరుగుతుంది? తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ సంస్థకు పుష్కలంగా డబ్బు ఇచ్చాము.

ఛైర్మన్: చాలాసేపు అయినది. ఎంతసేపు మాట్లాడతారు? 5 నిమిషాలకంటే ఎక్కువ ఇవ్వను, తరువాత నన్ను అడగవద్దు. ఎంతసేపటికి మీరు చేయలేదు, మేము చేశామని అంటున్నారు. త్వరగా ముగించండి.

శ్రీ కె. సుబ్బారాయుడు(నర్సాపురం): ఒక్క పది నిమిషాలు మాట్లాడనీయండి సర్.
ఉ.11..20

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, ఈ ప్రభుత్వం జిల్లాలలోని బలహీనవర్గాల ఆర్థిక సంస్థకు బాగా డబ్బులిచ్చి వృత్తి పని వారికి ఆర్థికంగా సహాయం చేయటానికి ఇప్పటికైనా సరే తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. పాదయాత్రలు చేస్తున్న సందర్భంలో వాళ్ల మగ్గాల దగ్గరకు వెళ్లి ఇంకా నాలుగు నెలలు ఆగండి. మేం అధికారంలోకి వస్తాము. మీకు అన్నీ చేస్తామని ప్రగల్భాలు పలికారు. మీరు అధికారంలోకి వచ్చి 34 నెలలయ్యింది. ఇప్పటి వరకు సుమారుగా 486 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు రు. లక్షా 50 వేల రూపాయలు పరిహారంగా ఇస్తామని ఎన్నో ప్రగల్భాలు పలికిన మీరు ఎక్కడా పరిహారం ఇవ్వటం లేదు. అడిగితే పోస్ట్‌మార్టం రిపోర్టు లేదని తప్పించుకునే పరిస్థితి ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో ఉన్నది. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని నేను కోరేది ఒకటే. ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు ఇప్పటికైనా ఇప్పటికైనా రు. లక్షా 50 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు చేనేత కార్మికుల సమస్యల గురించి తెలుసుకోవటానికి, మరియు వారి స్థితిగతులను ఏవిధంగా అభివృద్ధి చేయాలన్న విషయాలపై ఆర్థిక శాఖామంత్రి గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేశారు. చేనేత రంగాన్ని అభివృద్ధి చేయటానికి రు. 300 కోట్లతో ఒక ప్రత్యే ప్యాకేజీ ఇవ్వాలని ఆర్థిక మంత్రి గారు ఒక రిపోర్టు గవర్నమెంటుకు ఇచ్చారు. కాని ఆ రిపోర్టును ప్రభుత్వం వారు బుట్టలోపడేశారు తప్ప ఆ రిపోర్టుపై ఎక్కడా మాట్లాడేపరిస్థితి లేదు. అందువల్ల ఇప్పటికైనా సరే మీరు మేల్కొనండి. ఎందుకంటే వారికి వారి వృత్తి తప్ప వేరే పని చేయటానికి వీలు లేని పరిస్థితి ఉన్నందువల్ల వారి పరిస్థితి దుర్భరంగా ఉన్నది. చేనేత కార్మికుల సమస్యలు నా కంటే కూడా ఫైనాన్స్ మినిస్టర్ గారికే ఎక్కువగా తెలుసు. వారి నియోజకవర్గంలోనే అత్యధిక సంఖ్యలో చేనేత కార్మికులున్నారు. కాబట్టి చేనేత కారులను ఇంకా ఇబ్బందుల్లో కొనసాగనివ్వటం న్యాయం కాదు. కాబట్టి ఇప్పటికైనా సరే ప్రభుత్వం వారు చొరవ తీసుకొని వారు ఎదుర్కొంటున్న సమస్యలనుండి వారిని గట్టెక్కించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వం వారికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(బెల్ మోగింది)

అదేవిధంగా కల్లుగీత కార్మికులకు సంబంధించి 50 కిలోమీటర్ల పరిధిలోనే చెట్టు ఉండాలని, లేకపోతే ఆ సొసైటీలను రద్దు చేస్తామంటూ 767 జివో తెచ్చారు. దాని మీద మేమంతా ఆందోళన చేస్తే దానిని రద్దు చేశారు. కాని దాని వల్ల ఎక్కడా ఉపయోగం జరగటం లేదు. అందువల్ల కల్లుగీత కార్మికులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో బలహీనవర్గాలలో ఎక్కువ మంది మత్స్యకారులున్నారు. ఈ ప్రభుత్వం వారి గురించి ఎన్నడూ ఆలోచన చేయటంలేదు.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ః అధ్యక్షా, గౌరవసభ్యులు అచ్చెన్నాయుడు గారు పూర్తిగా వాస్తవ విరుద్ధమైన మాటలు మాట్లాడుతున్నారు. డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ......

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

వినండయ్యా ...... విన్ ఓపిక కూడా లేకపోతే ఎట్లా? ........ అధ్యక్షా, చేనేత కార్మికులకు సంబంధించి ఆత్మహత్యలు చేసుకున్నా లేదా చనిపోయిన వారికి 163 మందికి ఒక్కొక్కరికి రు. లక్షా 50 వేల చొప్పున పరిహారం ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వ హయాంలో చనిపోయిన వారే కాదు. వారి ప్రభుత్వ హయాంలో చనిపోయిన వారిని కూడా గుర్తించి ఈ ప్రభుత్వం పరిహారం ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పథకంలో భాగంగా చేనేత కార్మికులు 50 వేల మందికి ఒక్కొక్కరికి రు. 200 చొప్పున నెలకు పెన్షన్ ఇస్తున్నాము. అదేవిధంగా చేనేత కార్మికుల కోసం ఆరు టెక్స్‌టైల్ పార్కులను కూడా ప్రారంభించటం జరిగింది. వారి ప్రభుత్వం హయాంలో ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు నష్ట పరిహారంగా ఏమాత్రం డబ్బు చెల్లించని వారికి మమ్మల్ని విమర్శించే హక్కు తెలుగుదేశం పార్టీ వారికి లేదు.

శ్రీ కె.అచ్చన్నాయుడుః శభాష్ మంత్రి గారూ ..... మంచి సమాధానం చెప్పారు ..... అధ్యక్షా, 486 మంది చేనేత కార్మికులు ఆకలిచావులతో మరణిస్తే అందులో కేవలం 150 మందికి మాత్రమే ఇస్తే మిగతా వారి సంగతేమిటి? వారికి ఎప్పుడిస్తారు?

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, అచ్చెన్నాయుడు గారిని నేను డిస్టర్బ్ చేయటం లేదు. వారి పార్టీలోని వారు ఒకరు మాట్లాడుతున్నప్పుడు మిగతా వారు సైలెంట్‌గా కూర్చుంటే సభ బాగానే నడుస్తుంది. కాని వాళ్లలో ఒకరు మాట్లాడుతున్నప్పుడు అరడజను మంది లేచిమాట్లాడుతున్నారాయె .....

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

దయచేసి ఒక మాట వినండి ..... ఆత్మహత్యలు వేరు, మరణాలు వేరు ...... కొంచెం ఆవేశం తగ్గించుకొని నా మాట వినండి ....... ఆత్మహత్య చేసుకున్నారా, చనిపోయారా అనేది నిర్ధారణ ఐన తరువాత లక్షన్నర రూపాయల ప్యాకేజీ స్పష్టంగా ప్రకటించిన తరువాత ఆ ప్యాకేజి ప్రకారం ఇప్పటి వరకు 163 మందికి పరిహారం ఇచ్చాం. ఇది ఈ రాష్ట్రంలో ఉన్నటువంటిది. ఇదివరలో మీరు ఇవ్వలేదు. ఇది మీరు ఎందుకు ఇవ్వలేకపోయారని నేను అడగటం లేదు. మీకు ఆ ఆలోచన రాలేదు. అది వేరే విషయం. ఇక చేనేత కార్మికులకు సంబంధించినంత వరకు లైవరీ క్లాత్ ప్రొడక్షన్ తెలుగుదేశం ప్రభుత్వం ఈ రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న కాలంలో రెండు లక్షల 15 వేల మీటర్లకు మించి ఉత్పత్తి చేసేదానికి ఆస్కారమే లేకుండా చేసి వెళ్లిపోయారు. ఇవ్వాళ ఎనిమిదిన్నర లక్షల మీటర్ల ఉత్పత్తి చేసేదానికి అవకాశం కల్పించాం. కేంద్రంలో మీ మద్దతుతో కొనసాగుతున్న ప్రభుత్వం అధికారంలో వున్న రోజులలో 9.2 శాతం అడిషనల్ ఎక్సయిజ్ డ్యూటీ వీవర్స్ మీద వేస్తే ఆ భారాన్నిభరించలేరని దేశమంతా ఆందోళన చెందితే మీరు పట్టించుకోలేదు. ఆనాడు ప్రతిపక్షంలో వున్న మేము పట్టించుకొని రెప్రజెంట్ కూడా చేశాం. అ తరువాత మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్రానికి నచ్చ చెప్పి రద్దు చేయించాం. అంతేకాదు.... ఈ 50 సంవత్సరాల కాలంలో ఈ దేశంలో ఏ బలహీన వర్గాలకు చెందిన వారికైనా సరే 50 ఏళ్ల వయసు వారికి కూడా వృద్ధాప్య పింఛిన్ ఇచ్చిన ఉదంతం లేదు. కాని ఈ రాష్ట్రంలో ఇస్తున్నాం. నేను మనవి చేసేది ఒకటే..... ఇస్తున్న దానిని ఇవ్వలేదని చెప్పమాకండి. ఇంకా చేయాలని, ఎందుకు ఎక్కువ చేయటం లేదని అంటే సహేతుకత వుంటుంది. మీరు ఇప్పుడు ప్రతిపక్షంలో

ఉన్నారు కాబట్టి మీరు ఇంకా చేయాలని కోరవచ్చు. ఇంకా రెట్టింపు చేయాలనీ కోరవచ్చు. దానిలో తప్పు లేదు. ఇస్తూ వున్న దానిని కాదంటే ఎట్లా? ఇది న్యాయం కాదు.

( శ్రీ నాయిని నర్సింహారెడ్డి గారిచే అంతరాయం )

చైర్మన్ః నర్సింహారెడ్డి గారూ..... వినండి....... కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాట్లాడిన తరువాత మీ పార్టీవాళ్లే మాట్లాడతారు. మీరు మాట్లాడదలచుకుంది అప్పుడు మాట్లాడ వచ్చు. వాళ్లు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో మీకేమిటండీ ఇబ్బంది? మీకు ఆయన ఎందుకు జవాబు చెబుతారు?

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి(ముషీరాబాద్)ః అధ్యక్షా, కాంగ్రెస్ వాళ్లు తెలుగుదేశం వాళ్లు ఎప్పుడూ ఒకరిని ఒకరు విమర్శించుకుంటూన్నారు. తెలుగుదేశం వాళ్లు ఏదైనా ఆరోపణ చేస్తే కాంగ్రెస్ వాళ్లు సహించి దానికి సమాధానాలు చెప్పాలి కద సార్?

శ్రీ కె.అచ్చన్నాయుడుః నర్సింహారెడ్డి గారూ, నేను ఆరోపణలు చేయటం లేదు. రోశయ్య గారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి కొన్ని వాస్తవాలు తీసుకొస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడూ వీవర్స్ చనిపోయారు. అప్పుడు వాళ్లూ ఏమీ చేయలేదు. వాళ్లని ఉద్ధరించింది ఏమీలేదు. ఇప్పుడు వీళ్లొచ్చి ఉద్ధరించారని కాదు ....... వాళ్లు ఉన్నప్పుడూ చనిపోయారు. ఇప్పుడు వీళ్లు వచ్చిన తరువాత కూడా అదే జరుగుతున్నది. ఇవ్వాళ చనిపోయిన వారికి వీళ్లు రూల్స్ ప్రకారం వాళ్ల ఫ్యామిలీస్‌కి బెనిఫిట్ కల్పించడం లేదు. ప్రభుత్వం దానిని కరెక్ట్ చేయడం లేదు.

చైర్మన్ః కాదు కాదు ..... దానికి చిన్న సవరణ ...... వారి టైంలో చేశారు. వీళ్ల టైంలో కూడా చేశారు. కాని మీరు వెళ్లిపోయిన తరువాత చేశారు. మీరున్నప్పుడు చేయలేదు.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, రోశయ్య గారు బాగా మాట్లాడవచ్చు. వారికి మైకు దొరికితే ఏదో చెప్పి ప్రజలకు ఏదో చేస్తున్నామని చెప్పే ప్రయత్నం చేస్తారు. కానీ రోశయ్య గారూ, వాస్తవాలు తెలుసుకోకుండా ఈరకంగా మాట్లాడటం న్యాయం కాదని ఆలోచించాలి.

ఉ.11.30

ఈరోజు నేను ఎందుకు చేనేత కార్మికుల గురించి మాట్లాడుతున్నానంటే – ఇంకొక కులం వారైతే వేరే పని చేసుకుని జీవిస్తారు గానీ, చేనేత కార్మికులు వారు నమ్ముకున్న వృత్తి తప్ప వేరే పని వారికి రాదు. చాలామంది చేనేత కార్మికులకు మూడు పూట్ల తిండి లేక ఆకలి చావులకు గురవుతున్నారు. ఈరాష్ట్రంలో 468 మంది చేనేత కార్మికులు ఆకలి చావులకు గురై చనిపోయారు. స్వయానా ఈరాష్ట్రానికి ఆర్థిక మంత్రి అయిన రోశయ్యగారి నియోజకవర్గం చీరాలలో ఒక నేత కార్మికుడు ' నాకు మూడు పూట్లా తినడానికి తిండి లేదు, అందుకే చనిపోతున్నాను ' అని రోశయ్యగారికి లేఖ రాసి చనిపోతే కూడా ఇంకా మామీద ఎదురుదాడి చేస్తే ఈ ప్రభుత్వాన్ని ఇక ఏమనాలని అడుగుతున్నాను.

ఛైర్మన్ ః చర్విత చరణం లాగా చెప్పిందే చెబితే ఎలా? మీరు చెప్పిన టాపిక్స్ అన్నీ కూడా ఇదివరకే వచ్చాయి. మీరు మళ్లీ దాన్నే చెబుతూ టైము తీసుకుంటేఎలా?

శ్రీ కె. అచ్చన్నాయుడు ః చేనేత రంగానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ ఏదైతే రూ. 300 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ప్రభుత్వానికి రికమెండ్ చేసిందో, ఆ కమిటి రిపోర్టు ఆధారంగా మీరు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి చేనేత కార్మికులను ఆదుకుంటే తప్ప ఈ ఆకలి చావుల పరంపర ఆగదు, దాన్ని ఆపాలంటే మీరు వెంటనే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి. ఆకలి చావులకు గురై చనిపోయిన 468 మంది చేనేత కార్మికుల విషయంలో మీరు కుంటిసాకులు చెబుతూ వారి కుటుంబాలను ఇబ్బంది పాలు చేస్తున్నారు. వారందరికీ న్యాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఛైర్మన్ ః మీరు 50 నిముషాల నుంచి మాట్లాడుతున్నారు, ఎంతసేపు ఇలా మాట్లాడుతారు?

శ్రీ కె. అచ్చన్నాయుడు ః బలహీన వర్గాల గురించి మాట్లాడడానికి కూడా మాకు అవకాశం లేదా అధ్యక్షా ?

ఛైర్మన్ ః అచ్చన్నాయుడు గారూ, బలహీన వర్గాల మీద అందరికీ దయ, భక్తి చాలా వున్నాయి. ఇంకా ఎంతసేపు మాట్లాడుతారు? దయచేసి ముగించండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు ః బలహీన వర్గాలంటే ముఖ్యమంత్రిగారేమో ఒంటి కాలి మీద లేస్తారు, మీరు కూడా ఇక్కడ ఎగతాళి చేసి మాట్లాడుతున్నారు, ఇది మంచిది కాదు . బలహీన వర్గాలు చాలా బాధల్లో వున్నారు. కావాలని వారి పట్ల ఈ ప్రభుత్వం చాలా కక్షతో వుంది. మీరు ఇప్పటికైనా సరే వారి విషయంలో మారకపోతే మిమ్ములను ఎక్కడా కనిపించకుండా చేసే పరిస్థితి వస్తుంది. బలహీన వర్గాలకు కనీసం ఈ రెండేళ్ల కాలంలోనైనా న్యాయం చేయండి. బలహీన వర్గాలంటే చులకనగా చూడవలసిన అవసరం లేదు. ఈ రాష్ట్రంలో 52 శాతం మంది బలహీన వర్గాల వారున్నారు. వారు ఎవరిని నిర్ణయించుకుంటారో వారే అధికారంలోకి వస్తారు . వారి ఓట్లు తీసుకుని మీరు అధికారంలోకి వచ్చి వారినే అణగదొక్కాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు, మీరు అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ నేటి వరకు వారికి న్యాయం చేయలేదు.

బలహీన వర్గాలలో ఎక్కువ మంది మత్స్యకారు సోదరులున్నారు. రెండు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో సునామీ వచ్చిన విషయం మనకందరికీ తెలుసు . ఆ సందర్భంగా చాలా మంది మత్స్యకారులు ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. జీవనాన్ని సాగించడానికి వారు అనేక ఇబ్బందులు, బాధలు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సునామి బాధితుల కోసం వచ్చిన నిధులను ఖర్చు పెట్టడం చేతకాని ప్రభుత్వం ఇది. వెంటనే మీరు మత్స్యకారులకు సహాయం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అదే విధంగా రాష్ట్రంలో చాలా మంది గొర్రెల కాపరులున్నారు. గత తుఫాను కాలంలో 12 లక్షల గొర్రెలు చనిపోయాయి రాష్ట్రంలో . వాటికి సంబంధించి నష్టపరిహారం ఇవ్వాలని కోరాం, ఇంత వరకు ఇవ్వలేదు. కావున వారందరికీ కూడా న్యాయం చేయాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఇక సాంఘిక సంక్షేమం చూస్తే, ప్రతి సంవత్సరమూ అంకెల గారడీ చేయడం తప్ప చేసిందేమీ కనిపించడం లేదు, ఆ నిధుల్లో ప్రతి సంవత్సరమూ

కోత పెడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు సాంఘిక సంక్షేమానికి రూ. 807 కోట్లు బడ్జెటులో కేటాయించి రూ. 829 కోట్లు ఖర్చు పెట్టాం . వీళ్లు 2004 లో అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెటులో రూ. 860 కోట్లు కేటాయించి కేవలం రూ. 744 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. రూ. 116 కోట్లు అందులో కోత పెట్టిన సంగతి మనకందరికీ తెలుసు . 2005-06 సంవత్సరంలో రూ. 1020 కోట్లని బడ్జెటులో అంకెలు చూపించారు, అయితే అందులో రూ. 612 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 2005-06 లో సాంఘిక సంక్షేమానికి రూ. 407 కట్లు కోత విధించడం జరిగింది. ఇక ఈ ప్రభుత్వాన్ని ఏమనాలో అర్థం కావడం లేదు . 2007-08 లో భారీగా అంకెలు చూపించారు. రూ. 1553 కోట్లు సాంఘిక సంక్షేమానికి కేటాయిస్తున్నామన్నారు. గత రెండు, మూడు సంవత్సరాలు చూసుకుంటే, ఈ ప్రభుత్వం అంకెలు చూపించడం తప్ప ఎక్కడా కూడా కే టాయించిన నిధులు ఖర్చు చేసినటువంటి పరిస్థితి లేదు.

అధ్యక్షా, ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి సాంఘిక సంక్షేమం కోసం ప్రతి సంవత్సరమూ రాష్ట్రానికి రావలసిన నిధులను కూడా తెచ్చుకోలేని పరిస్థితి వుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి మన రాష్ట్రానికి రావలసిన ప్రయోజనాలన్నింటినీ మీరు పణంగా పెడుతున్నారు. సాంఘిక సంక్షేమానికి సంబంధించి మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ. 400 కోట్లు రావాలి. రెడ్యానాయక్‌గారు ప్రతిసారీ కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళుతున్నారు, మాట్లాడుతున్నారు తప్ప కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధుల్లో ఒక్క పైసా కూడా రాబట్టే పరిస్థిలో లేరు. ఈ ప్రభుత్వం ఏదైతే బడ్జెటులో కేటాయింపులు చేస్తోందో వాటిని సక్రమంగా ఖర్చు పెట్టడమే గాకుండా, కేంద్రం నుంచి సాంఘిక సంక్షేమం కోసం రావలసిన నిధులను రాబట్టడానికి తెలుగుదేశం పార్టీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీల సహకారం తీసుకుని , కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు తీసుకొచ్చి బలహీన వర్గాల వారందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టుల విషయంపై రిపోర్టు చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. రాజశేఖర్‌రెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నపుడు - ఈ రాష్ట్రంలో 50 వేల ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులున్నాయి, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం భర్తీ చేయడం లేదని ఆయనతోబాటు ప్రతిఒక్కరూ ఎక్కడ పడితే అక్కడ ఊకదంపుడు ఉపన్యాసాలు చేశారు. మరి ఈనాడు మీరు ఏమి చేస్తున్నారు? మీరు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైంది, ఎందుకు ఎస్‌సి, ఎస్‌సి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం లేదని అడుగుతున్నాను. ఇటీవల ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేస్తూ ఎన్ని బ్యాక్ లాగ్ పోస్టులున్నాయని అడిగితే, 950 బ్యాక్‌లాగ్ పోస్టులన్నాయని రెడ్యానాయక్‌గారు చెప్పడం జరిగింది. మీరు పెట్టిన మేనిఫెస్టోలో, మీరు ఏదైతే ఎన్నికల సమయంలో మాట్లాడారో, ఆ 50వేల బ్యాక్‌లాగ్ పోస్టులు ఎక్కడి వెళ్లాయని అడుగుతున్నాను. ఇదంతా ఎస్‌సి, ఎస్‌టి లను మోసం చేయడం కాదా? తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు టైము ప్రకారం భర్తీ చేయడం వల్ల ఈరోజు మీకు వెయ్యి బ్యాక్‌లాగ్ పోస్టులు కూడా లేవు. మీరు అధికారంలో వచ్చి మూడు సంవత్సరాలైనా, ఎస్‌సి, ఎస్‌టిలకు ఏమి చేశారని ప్రశ్నిస్తున్నాను. ఇప్పటికైనా సరే, ఏవైతే 50వేల బ్యాక్‌లాగ్ పోస్టులున్నాయని ఈ రాష్ట్ర ప్రజానీకానికి చెప్పారో, వాటిని మీరు వెంటనే భర్తీ చేయాలి, లేకపోతే లెంపలు వేసుకుని మేము తప్పు చెప్పాం, అధికారంలోకి రావడానికి అబద్ధం చెప్పామని ఈరాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టిలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టిలకు ఇస్తున్న ల్యాండ్స్‌ను వారు డెవలప్ చేసుకోవడానికి, అవి ఉపయోగపడే విధంగా చేసుకోవడానికి మీరు రాష్ట్రంలో ఇందిరా ప్రభ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమానికి ఆర్ఐడిఎఫ్-9 మరియు 10 లో రూ. 426 కోట్లు కేటాయించింది. ఈ రూ. 426 కోట్లను 2006, మార్చి నాటికి ఖర్చు పెట్టాలి, కాని ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. ఇది నేను చెప్పడం కాదు అధ్యక్షా . నేను మొన్న నాబార్డు బ్యాంకుకు వెళ్లాను. ఆర్ఐడిఎఫ్-9 మరియు 10 లో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా ప్రభ కార్యక్రమం కోసం ఏదైతే రూ. 426 కోట్లు తీసుకుందో,అందులో ఎంత ఖర్చు అయిందని నాబార్డు జి.ఎం . గారిని అడిగితే కేవలం రూ. 80 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు, మిగతాది ఖర్చు పెట్టలేదని ఆయన చెప్పారు. అంటే ఇది చేతగాని ప్రభుత్వమా, చేతనైన ప్రభుత్వమా? అసలు ఈ ప్రభుత్వం ఏమి చేయాలనుకుంటోంది?, ఈ ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టిలకు ఎటువంటి మేలు చేయలేదని చెప్పడానికి ఇది మంచి ఉదాహరణ . నాబార్డు నుంచి రూ. 426 కోట్లు లోన్ వచ్చినపుడు, దాన్ని సరైన రీతిలో ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టలేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇకపోతే మైనారిటీ సంక్షేమం, ఇది చాలా ప్రధానమైన అంశం . మైనారిటీలకు ........

ఛైర్మన్ ః మీరు ఇప్పటికే చాలా సేపు నుంచి మాట్లాడుతున్నారు, దయచేసి రెండు నిముషాల్లో ముగించండి. దయచేసి నన్ను ఇబ్బంది పెట్టకండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు ః మైనారిటీలను మీరు ఓట్ల గురించి ఉపయోగించుకున్నారు. మేము అధికారంలోకి వస్తే మీకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల సమయంలో దాన్ని మేనిఫెస్టోలో పెడుతూ ముఖ్యమంత్రిగారు ముస్లిం మైనారిటీలకు హామీ ఇచ్చారు . అమలు చేసిన సందర్భము కూడా మీరు చూశారు. ప్రతిపక్ష పార్టీలన్నీ చెప్పాయి, మీరందరూ ఆలోచించుకోండి, ఐదు శాతం రిజర్వేషన్ అయితే న్యాయపరంగా అభ్యంతరాలు వస్తాయని చెప్పినా, వీళ్లు ఓట్ల గురించి వారికి హామీలు ఇచ్చి ఆచరణలో మాత్రం సాధ్యంగాకుండా చేశారు.

ఉ.11.40

వారు ఓట్ల గురించి హామీ ఇచ్చి , ఆచరణలో సాధ్యం కాకుండా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని మైనారిటీలకు చేయవలసిన అవసరం ఉంది. మశీదులకు నీళ్లు లేవు. చదువుకోవడానికి స్కాలర్‌షిప్స్ లేవు. మైనారిటీ కార్పోరేషన్‌కు రు.10 లక్షలు కేటాయిస్తే అది ఎవరికి మేలు జరుగుతుంది? ఎవరికి ఉపయోగపడుతుంది? మైనారిటీలను మీరందరు మోసం చేసి ఓట్లు వేయించుకున్నారు. కాబట్టి ఈ రెండు సంవత్సరాలలో అత్యధిక నిధులు కేటాయించి వారికి న్యాయం చేయాలి. రిజర్వేషన్ కన్‌ఫ్యూజ్‌ను వెంటనే తొలగించాలని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మహిళా సంక్షేమం గురించి మీరు చాలా హామీలిచ్చారు. తాము అధికారంలోకి వస్తే గ్యాస్ కనెక్షన్ మీద రు.100లు సబ్సిడీ ఇస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొని , దానిని అమలు చేయకుండానే, సాధ్యం కాదని మ్యానిఫెస్టో నుండి తొలగించిన ఘనత కాంగ్రెసు పార్టీకే దక్కింది. దానికి మీరందరూ సిగ్గుపడాలి. మ్యానిఫెస్టోలో పెట్టి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారు. మహిళలకు రు.100లు సబ్సిడీ

ఇస్తామన్నారు. ఇంతవరకు అతీ గతీలేదు. చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు స్వావలంబన తీసుకురావాలని ఎన్నో సంఘాలను పెట్టి లోన్సు ఇప్పించడం జరిగింది....

( టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

డా. కె. రవిబాబు(ఎస్.కోట): అధ్యక్షా, జనాభాలో ఉన్న వెనుకబడిన వర్గాలు, దళితులు, గిరిజనులు 84 శాతం మంది ఉన్నారు. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం గురించి ఈ రోజు సభలో మాట్లాడే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిగారికి, మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అచ్చన్నాయుడుగారు చాలా విషయాలు మాట్లాడారు. మా ప్రియతమ నాయకుడు రాజశేఖర్ రెడ్డిగారు ఎన్నికల సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా 1700 కి. మీ. పాదయాత్ర చేసి , రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల బాగోగులు తెలుసుకొని ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల గురించి తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడడం బాధాకరమైన విషయం . పూర్తిగా సంక్షేమాన్ని, సంక్షేమ రంగాన్ని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విస్మరించి ప్రజల ఆగ్రహానికి గురి అయ్యారు. ఈ ప్రభుత్వం సంక్షేమ రంగం పట్ల వివక్షత చూపుతుందని అచ్చన్నాయుడుగారు మాట్లాడారు. సంక్షేమం అంటే హైదరాబాదును హైటెక్‌గా నిర్మాణం చేయడమా? లేక ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు కట్టడమా? ఒకసారి టిడిపి వారు ఆలోచన చేయాలని కోరుతున్నాను. పేదలు, మధ్యతరగతి ప్రజానీకం భూమిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు. అటువంటి వారి భూమిని వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించి ఈ రాష్ట్రంలో ఉన్న రైతాంగం యొక్క ఆగ్రహాన్ని టిడిపి చవి చూసింది. వారు పేదప్రజల సంక్షేమం గురించి మాట్లాడడం మొసలి కన్నీరు కార్చినట్టు అవుతుంది......

( టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

ఛైర్మన్: ఇది సభా మర్యాద కాదు. మీకు మరల ఎప్పుడైనా రెండు నిమిషాలు సమయం ఇస్తాను. మధ్యలో ఒక్క నిమిషం కూడా అవకాశం ఇవ్వను. అచ్చన్నాయుడుగారు పద్ధతి తప్పవద్దు. సభా మర్యాదలను కాపాడుదాము. నేను చెప్పింది వింటే ధన్యవాదాలు చెప్పినట్లే అవుతుంది.

డా.కె. రవిబాబు: అచ్చన్నాయుడుగారు సుదీర్ఘంగా గంటసేపు మాట్లాడారు. అనేక రకాలుగా ప్రభుత్వం మీద ఆరోపణలు చేశారు. దయచేసి సహకరించాలని కోరుతున్నాను.

( టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

1970వ సంవత్సరంలో ఆనాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారు ముఖ్యమంత్రుల సమావేశంలో మాట్లాడిన మాటలను ఒకసారి గుర్తు చేస్తున్నాను. గ్రామంలో అసంతృప్తిని, రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం వాడుకోవచ్చు, ఆర్గనైజ్ చేయవచ్చు. కాని అసంతృప్తిని వారు సృష్టించవద్దు. ఈ అసంతృప్తికి కారణాలను అన్వేషించి పరిష్కరించాలి. ఇవే భారతీయ ప్రజాస్వామ్యానికి పునాదులవుతాయి. ఈ రోజు ఈ ఛాలెంజెస్ మన ముందున్నాయి. సామాజిక ఆర్థిక అసమానతలు తొలగితే భారతీయ సమాజం ప్రపంచంలో గొప్ప సమాజంగా రూపాంతరం చెందుతుందని ఇందిరాగాంధీగారు అన్న మాటలను మరొకసారి గుర్తు చేస్తున్నాను. చట్టం, సామాజిక ఉద్దేశ్యాన్ని కలిగి ఉండాలి. సామాజిక విలువలు మారుతున్న సామాజిక అవసరాలకు తోడ్పడే విధంగా ఉండాలి. అభివృద్ధి చెందుతున్న మన వంటి దేశాలలో, రాష్ట్రాలలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే సంక్షేమం నుండి అభివృద్ధిలోకి పయనించినప్పుడే ఆర్థికాభివృద్ధి

సాధ్యమవుతుంది. పేదరికంలో మ్రగ్గుతున్న కోట్లాది ప్రజల శక్తి సామర్ధ్యాలను గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, వారి శక్తి యుక్తులను గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేసి ప్రజాపథంలో నడిపించే ప్రభుత్వమే సరైన ప్రభుత్వము అవుతుంది. అందుకే గత ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిన సంక్షేమానికే, ఈ ప్రభుత్వం పెద్ద పీట వేసి అభివృద్ధి పథంలో అణగారిన ప్రజానీకాన్ని భాగస్వామ్యుని చేస్తుంది ఈ ప్రభుత్వం ఈ రోజు. ప్రభుత్వాలకు దానిని నడిపించే నాయకత్వానికి ప్రస్తుత అవసరాలకు స్పందించే సామర్ధ్యం, భవిష్యత్తు అవసరాలకు సరిపడే ముందుచూపు సామాజిక విలువలు మారుతున్న సామాజిక అవసరాలకు తోడ్పడే విధానాలతో ముందుకు వెళ్లాలి.

ఉ. 11.50

అందుకే రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో, వారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేసి గతంలో ఎన్నడూ లేని విధంగా 4537 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. రాష్ట్ర చరిత్రలో కేవలం సంక్షేమానికి ఇంత పెద్ద బడ్జెట్‌ను కేటాయించిన ఘనత గతంలో ఏ ప్రభుత్వానికి లేదని నేను మరొక్కసారి గుర్తుచేస్తున్నాను. గౌరవసభ్యులు అచ్చన్నాయుడు గారు మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులో సంక్షేమానికి పెద్ద పీట వెయ్యలేదని ఆరోపణ చేశారు. దానికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉంది. 2002-03 నుండి 2007-08 దాకా బడ్జెట్ కేటాయింపులు సంక్షేమ రంగానికి ఏ విధంగా ఉన్నాయో సభ ముందు ఉంచుతాను. సంక్షేమ రంగం విషయంలో 2002-03 లో 531 కోట్ల రూపాయలు, 2003-04లో 829 కోట్ల రూపాయలు, 2004-05లో 744 కోట్ల రూపాయలు, 2005-06లో 611 కోట్ల రూపాయలు, 2006-07లో 1527 కోట్ల రూపాయలు కేటాయించారు. 2007-08లో 1700 కోట్ల రూపాయలు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. అంటే 58 సంవత్సరాల చరిత్రలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షేమ రంగం కోసం బడ్జెట్ కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. షెడ్యూల్డ్ ట్రైబ్స్ విషయంలో 2002-03లో 311 కోట్ల రూపాయలు, 2003-04లో 374 కోట్ల రూపాయలు, 2004-05లో 498 కోట్ల రూపాయలు, 2005-06లో 453 కోట్ల రూపాయలు కేటాయించారు. అలాగే, 2006-07లో 673 కోట్ల రూపాయలు కేటాయించారు. 2007-08 సంవత్సరం బడ్జెట్‌లో 722 కోట్ల రూపాయలు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది.

అధ్యక్షా, వెనుకబడిన తరగతుల సంక్షేమంలో 346 కోట్ల రూపాయలు కేటాయిస్తే, అదే 2007-08 కి వచ్చేసరికి 530 కోట్ల రూపాయలు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. 2003-04 బడ్జెట్‌లో 248 కోట్ల రూపాయలు కేటాయిరిచారు. ఇవ్వాళ బడ్జెట్‌లో దాదాపు 50 శాతం అధికంగా కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. అలాగే మిగతా సంక్షేమ రంగాలకి 2002-03 లో 1595 కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఇవ్వాళ సంక్షేమ రంగానికి మొత్తం కలిపి 4537 కోట్ల రూపాయలు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. దీనిని అంకెల గారడీగా మాట్లాడకుండా వాస్తవాలుగా గుర్తించవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను. ఈ సందర్భంలో మరో వాస్తవాన్ని వెలికిలోకి తీసుకురావలసిన బాధ్యత నా ముందు ఉంది.

( శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నటువంటి 9 సంవత్సరాలలో కేటాయించిన బడ్జెట్‌లో ఎక్కువ శాతం ఖర్చు పెట్టకుండా నిధులు మళ్లించినటువంటి ఘనత వారికే దక్కుతుంది. 1996-97 లో

సంక్షేమ రంగానికి బడ్జెట్‌లో 351 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 310 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. 1997-98లో 486 కోట్ల రూపాయలు కేటాయిస్తే 318 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు, 1998-99 లో 442 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 485 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు, 1999-2000లో 471 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 364 కోట్లరూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. అలాగే 2000-01లో 532 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 474 కోట్ల రూపాయలు మాత్రుమే ఖర్చు పెట్టారు. 2001-02లో 645 కోట్ల రూపాయలు కేటాయిస్తే 400 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 2003-04లో 807 కోట్లు కేటాయిస్తే 710 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. 2004-05లో 860 కోట్ల రూపాయలు కేటాయిస్తే 820 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో ఈ విధంగా షెడ్యూల్డ్ కులాల వారి కోసం బడ్జెట్‌లో కేటాయింపులు చేసి కూడా సంపూర్ణంగా ఆ బడ్జెట్‌ను షెడ్యూల్డ్ కులాల వారికి ఖర్చు పెట్టకుండా ఆ డబ్బును వేరే విధాలుగా దారులు మళ్లించి ఈ రోజు సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. షెడ్యూల్డ్ కులాల కోసం ఏర్పాటు చేసినటువంటి స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్‌లో కూడా కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు పెట్టకుండా ఏ విధంగా దారి మళ్లించారో ఈ సభ దృష్టిలో పెడుతున్నాను. 1997-98లో 339 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 213 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. 1998-99లో 510 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 501 కోటి మాత్రమే ఖర్చు పెట్టారు. 1999-00 లో 547 కోట్లరూపాయలు కేటాయిస్తే కేవలం 189 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 2000-01లో 344 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 106 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 2001-02లో 424 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 214 మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ విధంగా షెడ్యూల్డ్ కులాల వారి కోసం రాష్ట్రంలో కేటాయించిన బడ్జెట్ కాకుండా స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్‌లో కూడా న్యాయంగా రావలసిన ఫండ్‌ను కూడా దారి మళ్లించినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని తెలియజేస్తున్నాను. ఇవాళ సంక్షేమం గురించి మాట్లాడుతూ అబద్ధపు లెక్కల్ని సభ ముందు ఉంచి, రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించాలనుకోవడం సముచితమైన ఆలోచన కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోసం కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు పెట్టకుండా పక్కదారికి మళ్లించినటువంటి విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. 1995-96లో 170 కోట్ల రూపాయలు కేటాయించి కేవలం 139 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. 1996-97లో 190 కోట్ల రూపాయలు కేటాయించి కేవలం 103 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. 1997-98లో 233 కోట్ల రూపాయలు కేటాయించి 207 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. 1998-99 లో 240 కోట్లు కేటాయిస్తే కేవలం 210 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. 1999-2000లో 274 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 189 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. అలాగే 2000-01లో 412 కోట్ల రూపాయలు కేటాయిస్తే 292 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. 2001-02లో 320 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 301 కోటి మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. 2003-04లో 433 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 272 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. 2004-05 లో 533 కోట్ల రూపాయలు కేటాయిస్తే 414 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. ప్రణాళిక బడ్జెట్‌లో కూడా వారికి రావలసిన కేటాయింపులో భారీ కోత విధించారు. ట్రైబల్ సబ్ ప్లాన్‌లో అమలుకానటువంటి పరిస్థితిని ఆరోజు తెలుగుదేశం పార్టీ అవలంభించింది. నాలుగు సంవత్సరాల ట్రైబల్ సబ్ ప్లాన్ బడ్జెట్ గురించి చెబుతాను. 1999-00లో 224 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 210 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 2000-01 లో 462 కోట్ల రూపాయలు

కేటాయిస్తే కేవలం 198 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. 2001-02లో 502 కోట్ల రూపాయలు కేటాయిస్తే 320 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. 2002-03లో 606 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 572 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. 2003-04లో 735 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 658 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టడం జరిగింది. ఈ విధంగా షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ జాతులకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులో జరిగినటువంటి కేటాయింపులను ఈ వర్గాల వారి కోసం ఖర్చుపెట్టకుండా సంక్షేమ రంగాన్ని అన్ని రకాలుగా తూట్లు పొడిచి ఈ రోజు సంక్షేమం గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. ఈ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల కోసం అనేక రకాలైన కార్యక్రమాలు చేసింది.

మ.12-00

2001 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 123 లక్షల 39 వేల మంది జనాభా ఉన్నారు. అంటే రాష్ట్ర జనాభాలో 16.19 శాతం షెడ్యూలు కులాలవారున్నారు. వీరిలో 82.82 శాతం గ్రామాలలోనే నివసిస్తున్నారు. సమాజంలో అణగారిన ఈ వర్గాల అభివృద్ధియే ప్రధాన ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది. ముఖ్యంగా దళితులు సంపూర్ణంగా అక్షరాస్యులు కావాలి. సమాజం చైతన్యం కావాలంటే ఈ సమాజంలోని అణగారిన దళిత ప్రజానీకం చైతన్యం కావాలంటే వారు సంపూర్ణ అక్షరాస్యులు కావాలి. బయట ప్రపంచంలో జరుగుతున్న పరిజ్ఞానాన్ని ఈ బిడ్డలకు అందించాలనే ప్రధాన ధ్యేయంతో ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది.

దానితోబాటు దళితులు సాంఘికాభివృద్ధి, వారి సంక్షేమం, వారి పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది. తరతరాలుగా అణగారిన ఈ ప్రజానీకాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే ఈ ప్రభుత్వం ప్రధానమైన ధ్యేయంగా పెట్టుకున్నదని ఈ సంధర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న దళితులందరికీ విద్య అతి చేరువలో అందించాలనే ప్రధాన ధ్యేయంతో ఇవాళ రాష్ట్రంలో దాదాపు 2356 హాస్టళ్లను ఏర్పాటు చేయడం, అందులో 1691 హాస్టళ్లను బాలురకోసం, 665 హాస్టళ్లను బాలికలకోసం ఏర్పాటు చేసి మొత్తం రెండు లక్షల యాభైవేల మంది విద్యార్థులు చదువుకునే ఏర్పాటు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా సాంఘిక సంక్షేమ రంగంలో అనేకమైన వినూత్నమైన మార్పులు తీసుకొస్తున్న పరిస్థితి. కాలేజీలలో చదువుతున్న విద్యార్థులకు పూర్తి స్థాయిలో మెస్ ఛార్జీలు ఏర్పాటుచేయాలనే ప్రధాన ధ్యేయంతో స్కాలర్‌షిప్పుకు దాదాపు 478 కోట్ల రూపాయలు ఎస్సీ విద్యార్థులకోసం కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 152 కళాశాలతోబాటు కొత్తగా మరో 46 కళాశాలలు తెరచి రాష్ట్రంలో ఎవరైతే ఉన్నత చదువులు చదవాలనే దళిత విద్యార్థులు ఉన్నారో ఆ విద్యార్థులందరినీ ప్రోత్సహించాలి. తరతరాలుగా అణగారిన దళిత సమాజాన్ని ఈ సమాజంలో ముందు భాగంలో నడిపించే ప్రక్రియను ప్రారంభించిన ఘనత మన ప్రియతమ నాయకులు రాజశేఖరరెడ్డిగారికే దక్కుతుంది.

అంతే కాకుండా ఇప్పటిదాకా జనరల్‌గా వెల్ఫేర్ హాస్టళ్లంటే డిసిప్లిన్ లేకుండా అకడమిక్ అట్మాస్ఫియర్ లేకుండా ఉండేది. కానీ ఇవాళ ముఖ్యమంత్రిగారు బ్రహ్మాండమైన నిర్ణయం తీసుకొన్నారు అదేమిటంటే దాదాపు 220 కోట్ల రూపాయలతో రాష్ట్రంలో 120 ఇంట్రిగేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్ ఏర్పాటుచేసి రాష్ట్రంలోని

కార్పొరేట్ కళాశాలలతో సమానంగా రాష్ట్రంలో ఉన్నటువంటి వెనుకబడిన విద్యార్థులకు, దళిత విద్యార్థులకు, గిరిజన విద్యార్థులందరికి మంచి నాణ్యమైన విద్యాను అందించాలనే మంచి ఆలోచనతో బహుశా దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని అద్భుతమైనటువంటి ఆలోచన చేశారు. లక్షలాది మంది విద్యార్థులను అనగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులిందరినీ ఒకే హాస్టల్ కాంప్లెక్స్‌లో ఉంచి, ఉదయం 5 గంటలనుంచి రాత్రి పది గంటలవరకు వారి సమయాన్ని పూర్తిగా అధికారుల, వార్డెన్లు స్వీకరించి నాణ్యమైన విద్యను అభ్యసించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రగతి పథంలో ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తున్న భారత యువతను పరిపూర్ణంగా ప్రగతి పథంలో నడిపించే ప్రయత్నంలో భాగంగా ఈ రోజు తీసుకొన్న నిర్ణయాన్ని అద్భుతమైన నిర్ణయంగా నేను పేర్కొంటున్నాను. అలాగే ఉన్నత విద్య చదువుతున్న ముఖ్యంగా ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చరల్, వెటర్నరీ సైన్స్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, బి.ఎల్., కానివ్వండి, సిఏ కానివ్వండి, ఎంబీయే కానివ్వండి, ఇలాంటి ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న దళిత విద్యార్థులున్నారో, ఆ విద్యార్థులకు నెలకు 5 వేల రూపాయలు పుస్తకాల కోసం ఇస్తున్న ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. అలాగే షెడ్యూల్డు కులాలకు చెందిన న్యాయవాదులకు రుణాలు అందించి వారిని కూడా ఆదుకొని మంచి న్యాయవాదులుగా తయారుచేసే విధాన ప్రక్రియలో ఈ ప్రభుత్వం భాగస్వామ్యం అవుతుందని తెలియజేయడానికి చాలా సంతోషిస్తున్నాను. అదే విధంగా దళిత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ పోటీ పరీక్షలకు హాజరై విజయం సాధించాలనే దృక్పథంతో ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటుచేసి వందలు, వేల మంది విద్యార్థులను పోటీ పరీక్షలకు తయారుచేస్తూ వారిలో వందలాది మంది ఐఏఎస్‌లుగా, ఐపిఎస్‌లుగా, ఐఆర్ఎస్‌లుగా అనేక రకాలైన ఉన్నత పదవులకు ఎంపిక కావడానికి ఈ ప్రభుత్వం దోహదం చేస్తున్నది.

అంతేకాకుండా సంక్షేమ రంగంలో రక్షణ ప్రధానమైన ఆలోచన. 1955లో వచ్చిన పౌర హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టపరచి మరింత బలోపేతం చేసి ఈ రాష్ట్రంలో పౌరహక్కుల విషయంలో ఎవరైనా సరే అంటరానితనాన్ని పాటిస్తే వారిపై కఠినచర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే 1989లో వచ్చిన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల చట్టం విషయంలో ప్రభుత్వం చాలా చాకచక్యంగా, జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఎక్కడైనా రాష్ట్రంలో దళితులపై, గిరిజనులపై అత్యాచారాలు నమోదైతే వెంటనే ఆ నేరానికి పాల్పడిన వారి మీద చర్యలు తీసుకొని, బాధితులకు తగిన జాగ్రత్తలన్నీ తీసుకొని, సహాయ కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అలాగే రాష్ట్రంలో షెడ్యూలు కులాలకు, జాతులకు సంబంధించినటువంటి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ప్రభుత్వం మరింత త్వరలోనే ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించడం చాలా సంతోషకరమైన పరిణామం . అలాగే రాష్ట్రంలో ఇండ్లు లేని దళితులు ఉంటే వారు స్థానిక ఎమ్మార్వోలకు దరఖాస్తు చేసుకొంటే ఆ గ్రామంలో భూమి అందుబాటులో లేకుంటే ప్రైవేట్ వ్యక్తులనుంచి కొని అయినా సరే ఆ దళితులకు ఇండ్లు ఏర్పాటుచేయాలని ప్రధాన ధ్యేయంగా పెట్టుకొని వంద కోట్ల రూపాయలు కేటాయించిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది.

అలాగే ఇందిరమ్మ గ్రామాల్లో భాగంగా రాష్ట్రంలో ఉన్నటువంటి దళితులను అగ్రభాగాన కూర్చోబెట్టి గ్రామాలలోని ఇండ్లులేని దళితులందరికీ ఇండ్లు కట్టించే బ్రహ్మాండమైన కార్యక్రమానికి రూపకల్పన చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారికే దక్కుతందని మనవిచేస్తున్నాను.

అదే విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి దళితవాడల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణంకోసం మూడు లక్షల రూపాయలు కేటాయిస్తున్న ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. అట్లాగే డా.బి.ఆర్.అంబేద్కర్ భవనాలు, బీజేఆర్ విగ్రహాలు ఏర్పాటుచేయడంలోసం యాభై వేల రూపాయల నుంచి లక్ష రూపాయల డబ్బు ఏర్పాటుచేసి విగ్రహాలను దళితవాడల్లో ఏర్పాటుచేసుకొని వారి ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా దళిత ప్రజానీకం అభివృద్ధి పథంలో నడిపించాలనే మంచి ఆలోచనతో అలాంటి స్ఫూర్తిని ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అలాగే సమాజంలో జోగినీ వ్యవస్థ చాలా దురదృష్టకరమైన దురాచారం . అనాదిగా, తర తరాలుగా జోగినీ వ్యవస్థిలో నానా ఇబ్బందులు పడుతున్నవారిని బయటకు తీసుకరావడానికి ఈ వ్యవస్థను రూపుమాపడంకోసం వారికి కావలసిన ఆర్థిక సహాయాన్ని ఇంతకు ముందున్న రెండు వేల రూపాయలనుంచి ఇరవై వేల రూపాయలకు పెంచిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. ఇలా మంజూరు చేస్తున్న ఇరవై వేల రూపాయలలో పది వేల రూపాయలు సబ్సిడీరూపంగా, పదివేల రూపాయలు రుణంగా అందించి ఈ రాష్ట్రంలో జోగినీ వ్యవస్థను సంపూర్ణంగా రూపుమాపాలనే అకుంఠిత దీక్షతో ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది. అలాగే వెట్టి చాకిరిలో మగ్గుతున్న బాలలను కూడా వెట్టినుంచి విముక్తి కల్పించి వారికి పునరావాస కేంద్రాలు తయారుచేసి ఈ వ్యవస్థను కూడా రూపుమాపాలని ఎంతో బలోపేతమైన చర్యలు తీసుకొంటున్నదని తమరిద్వారా మనవిచేస్తున్నాను.

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలలో అత్యాచారాలకు గురైనవారికి ఆర్థిక సహాయం అందించడంలో కూడా ఈ ప్రభుత్వం ఎంతో ముందంజలో ఉంది. 2004-05లో ఈ పథకం కింద 663 మందికి ఆర్థిక సహాయం అందించగా, 2005-06లో 1197 మందికి ఆర్థిక సహాయం, పునరావాస కార్యక్రమాలు అందించారు. అలాగే 2006-07లో 747 మందికి ఆర్థిక సహాయం, పునరావాస కార్యక్రమాలు సక్రమంగా అమలు జరుగుతున్నవి. అలాగే రాష్ట్రంలో ఈ మూడు సంవత్సరాలలో దళిత విద్యార్థులకు 2004-05లో 3,46,495 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందాయి.

మ 12.10

అలాగే 2005-2006 లో 3,77,529విద్యార్థులకు, 2006-2007 లో 4,21,274 మంది అభ్యర్థులకు స్కాలర్‌షిప్స్ అందాయి. ఈ సంవత్సరం 5,56,000 మందికి స్కాలర్‌షిప్స్ ఇవ్వడానికి ప్రభుత్వం ప్రతిపాదనలు పెట్టుకుంది. ఈ విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి చదువుకునే ప్రతి దళిత విద్యార్థికి కావలసిన పరిజ్ఞానాన్ని ప్రభుత్వ పరంగా అందించాలనే మంచి ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఆధునిక విజ్ఞానం పుణికిపుచ్చుకున్న భారతీయ యువత కోసం ప్రపంచ దేశాలు అన్నీ ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఆర్థిక అస మానతలను రూపుమాపడానికి సమాజంలో అందరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో వెనుకబడిన సమా జంలో ఉన్నటువంటి యువతను తీర్చిదిద్దడానికి చదువుకునే ప్రతి ఒక్కరికీ హాస్టల్‌లో సీటు, స్కాలర్‌షిప్ ఇవ్వా లనే మంచి ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది అని చెప్పడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. ఈ కార్యక్రమాలు అన్నీ మర్చిపోయారు. గత ప్రభుత్వం షెడ్యూలు కులాల వారికి కేటాయించిన డబ్బులు ఖర్చు పెట్ట కుండా ఇతర కార్యక్రమాలకు మళ్లించి రాష్ట్రంలో ఉన్నటువంటి దళితులకు తెలుగు దేశం పార్టీ హయాములో ఎలాంటి అన్యాయం చేశారో మర్చిపోయి దళితుల పట్ల ఇవ్వాళ కపట ప్రేమ ప్రకటించడాన్ని ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు అందరూ జాగ్రత్తగా గమనిస్తున్నారు. షెడ్యూలు తెగల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తు

న్నది. దాదాపు 58 లక్షల మంది జనాభా ఉన్న గిరిజన సమాజంలో 33 కులాలు గిరిజన సమాజంలో ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 30 లక్షల మంది ఉంటే మిగతా ప్రాంతాలలో 28 లక్షల మంది ఉన్నారు. గతంలో బడ్జెటుతో పోల్చుకుంటే ఈ సంవత్సరం బడ్జెటులో గిరిజనుల కోసం గణనీయంగా కేటాయింపులు జరిగాయి. బడ్జె టులో రు.722 కోట్లు కేటాయించి రాష్ట్ర చరిత్రలో గిరిజనులకు ఒక సువర్ణమైన అధ్యాయాన్ని రాజశేఖర రెడ్డి గారు తెరిచారని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ప్రధానంగా గిరిజన సమాజం బాగుపడాలంటే గిరిజనులలో ఉన్న టువంటి అమాయకత్వం రూపుమాపాలి. కొండలలో, కోనలలో ఉన్న గిరిజనులు నాగరిక సమాజానికి దూరంగా ఉన్న గిరిజనులు బాగుపడాలంటే గిరిజన సమాజం సంపూర్ణ అక్షరాస్యతలో ముందు ఉంటేనే తప్ప ఈ సమాజం బాగుపడదు అనే ప్రధాన ధ్యేయంతో ఇవ్వాళ ఈ ప్రభుత్వం కేటాయించిన బడ్జెటులో 66 శాతం వారికి ఖర్చు పెడుతున్న సందర్భం చాలా సంతోషంగా ఉందని చెబుతున్నాను. గిరిజన సమాజం బాగుపడా లంటే సంపూర్ణమైన గిరిజన గ్రామాలు, గిరిజన బిడ్డలు అక్షరాస్యులు కావాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. షెడ్యూలుప్రాంతంలో ఉన్న గిరిజన హక్కులను కాపాడుతూ దోపిడీకి గురి కాకుండా ఉండడం కోసం వారి యొక్క సమగ్రాభివృద్ధికి దోహదపడడం ఈ ప్రభుత్వం యొక్క ప్రధానమైన ధ్యేయం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దాని కోసం రాష్ట్రంలో ఉన్నటు వంటి ఏజెన్సీ ప్రాంతాలలో 9 జిల్లాల్లో మొత్తం 10 ఐ.టి.డి.ఏ లను ఏర్పాటు చేసి 41 మాడా ప్రాజెక్టులను ఏర్పాటు చేసి 17 క్లస్టర్సను, 12 ఆదమ గిరి జనుల సమూహాలను ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఉన్న 55 లక్షల మంది గిరిజన సమాజాలను మొత్తం అన్నీ కూడా చైతన్యపరచి ప్రభుత్వం నుంచీ వచ్చే ప్రతి పైసా వారికి ఖర్చు పెట్టి గిరిజనులను ముందుకు నడిపంచాలన్న ప్రధా నమైన ధ్యేయంతో ఈ ప్రభుత్వం పని చేస్తున్నదని ఈ సందర్భంగా అందరికీ తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న గిరిజనులు అందరికీ కూడా తప్పనిసరిగా ప్రాథమిక విద్యను అందించాలనే మంచి ఆలోచనతో ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఉన్నత విద్యను అభ్యసించే గిరిజన విద్యార్థులకు అందరికీ ఉచిత స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే దళిద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తూ జన జీవన స్రవంతిలో కల వాలి, గిరిజన విద్యార్థులు అందరూ కూడా మంచి చదువులు చదవాలి పోటీ పరీక్షలలో విజయం సాధించాలనే దృక్పథంతో ఈ ప్రభుత్వం పని చేస్తున్నదని మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అంతే కాకుండా షెడ్యూలు కులాలు ఉన్న ప్రాంతాల అభివృద్ధికి ఒక ప్రత్యేకమైన కార్యక్రమంగా రాజశే ఖర రెడ్డి గారి ప్రభుత్వం తీసుకుంది. రాష్ట్రంలో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన గ్రామాలలో అంద రికీ తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయలానే ప్రధానమైన ధ్యేయంతో పని చేస్తున్నది. అలాగే మారుమూల ఉన్న ఏజెన్సీ ప్రాంతాలన్నిటికీ రహదారులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ ఇవ్వాలని, చిన్న, *సన్నకారు రైతులు ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనలు పరిపూర్ణంగా వ్యవసాయం చేయాలంటే పెద్ద పెద్ద ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం కష్టం కాబట్టి స్థానికంగా ఉన్నటువంటి నీటివనరులు సద్వినియోగం కావాలంటే చెక్‌డ్యామ్స్ ఏర్పాటు చేయడం అవసరం కాబట్టి వేలాది చెక్ డ్యామ్స్ ఏర్పాటు చేసి గిరిజన ప్రాంతాలలో ఆర్థికవ్యవస్థను పటిష్టం చేయ డానికి చెక్ డ్యామ్‌ల ద్వారా గిరిజన వ్యవసాయాన్ని ప్రోత్సహించిన* ప్రభుత్వం ఈ ప్రభుత్వం. వ్యవసాయ రంగంలో అనేకమైన రుణాలు ఇస్తున్నారు. వారికి ఉన్న చిన్న చిన్న భూములను *సాగు చేయడానికి వాటికి కావల సిన రుణాలను అందించడానికి ఈ ప్రభుత్వం స్థిరమైన విధానాలతో* ముందుకు *వెళుతోంది.*

*గడచిన* 9 సంవత్సరాలలో రాష్ట్రంలో ఉన్నటువంటి ఏజెన్సీ ప్రాంతాలలో విపరీతంగా మరణాలు సంభ విస్తే కనీసం ఒక్క డాక్టర్‌ను కూడా గత ప్రభుత్వం రిక్రూట్ చేయలేదు. ఈ రోజు రాజశేఖర రెడ్డి గారి ఆధ్వ ర్యంలో రాష్ట్రంలో ఉన్నటువంటి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న హాస్పిటల్స్‌లో డాక్టర్లను రిక్రూట్ చేసి ఒక్క ఏజెన్సీ

ప్రాంతాలలోనే 90 మంది డాక్టర్ల ఉద్యోగాలను భర్తీ చేశారు. వేలాదిమంది పారామెడికల్ సిబ్బందిని రిక్రూట్ చేసి గిరిజనుల ఆరోగ్యపరమైన విషయాల పట్ల అత్యంత శ్రద్ధ చూపుతున్న ప్రభుత్వాన్ని తెలుగు దేం పార్టీ గౌరవ సభ్యులు అచ్చన్నాయుడు గారు వ్యతిరేకిస్తూ మాట్లాడడం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన సమూహం జాగ్రత్తగా పరిశీలిస్తున్నది.

గిరిజనులు అధిక శాతం అడవి మీద ఆధారపడ్డ బిడ్డలు. అడవులలో ఉన్న ఫలసాయాన్ని తీసుకువచ్చి వాటికి గిట్టుబాటుధరలు లభించాలని, మధ్యదళారుల చేతులలో మోసపోవడానికి వీలు లేదన్న ప్రధానమైన ధ్యేయంతో గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు చేసి గిరిజన కార్పొరేషన్ ద్వారా అటవీ ఫలసాయం మొత్తానికి కూడా గిట్టుబాటు ధర ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన సంఘాల ద్వారా వారికి కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది.

పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ గిరిజన విద్యార్థులకు అందించడానికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో మినీ జలపాతాలలో మినీ జల విద్యుత్ పథకాలు ఏర్పాటు చేసి స్థానికంగా ఉన్న గిరిజన మహిళలకు అప్పచెప్పడం వల్ల గిరిజన మహిళల ఆర్థిక స్థితి మెరుగుపరచాలని ఒక మంచి ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. గిరిజన సమాజంలో ఉన్నటువంటి విద్యార్థులను ప్రోత్స హించడానికి హైదరాబాదులో ఉన్న పబ్లిక్ స్కూల్‌లో సీట్లను కేటాయించారు. ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ గిరిజన ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. 54 గురుకుల పాఠశాలలు, 40 కుస్తూర్బా బాలికా విద్యాలయాలు ఏర్పాటు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. 1976 లో ప్రారంభమైన ట్రైకార్ కానీ, 2002 లో ప్రారంభించిన గిరిజన విద్యాసంస్థలు కానీ ఇవన్నీ కూడా రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచాలనే మంచి ఆలోచనతో ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది.

వెనుకబడిన తరగతులకు సంబంధించి సంక్షేమ కార్యక్రమాల గురించి అచ్చన్నాయుడు గారు మాట్లాడుతూ బడ్జెటు కేటాయింపులలో చాలా తక్కువగా జరిగాయని మాట్లాడారు. ఈ సంవత్సరం బడ్జెటులో రు.530 కోట్లు కేటాయించారు. గడచిన 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి తెలుగు దేశం ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు సంబంధించి బడ్జెటులో ఏనాడైనా రు.200 కోట్లకు మించి కేటాయింపులు చేశారేమో ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నాను. రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం రు.530 కోట్లు కేటాయించింది. వెనుకబడిన తరగతుల విద్యార్థులకు అందరికీ అన్ని కార్యక్రమాలు చేయాలనే ఆలోచనతో ఇవ్వాళ ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

మ. 12.20

రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల విద్యార్థులకు సంబంధించి , అడిగిన వారందరికీ ఈ సంవత్సరం స్కాలర్‌షిప్స్ యివ్వాలనే మంచి వుద్దేశంతో బడ్జెట్‌లో రు. 214 కోట్లు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేస్తున్నాను. 9 సంవత్సరాలు అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ వెనుకబడిన వర్గాల విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్స్ విషయంలో ప్రత్యేక కే టాయింపులు ఎప్పుడైనా చేసిందేమో ఒక్కసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఈనాడు వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బడ్జెట్‌లో రు. 214 కోట్లు కేటాయించింది. ఈ ఘనత డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి కే దక్కుతుంది. వెనుకబడిన తరగతుల విద్యార్థులు పోటీ పరీక్షల్లో ముందుకు వెళ్లాలంటే వారికి

తగిన ఆర్థిక సహాయం, ప్రభుత్వ సహాయం లేనందున, రాష్ట్ర వ్యాప్తంగా వరంగల్, అనంతపురం, గుంటూరు, హైదరాబాదు, మహబూబ్‌నగర్, వైజాగ్, కర్నూల్, రాజమండ్రిలలో 8 స్టడీ సర్కిల్స్ ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకోసం బడ్జెట్ ద్వారా రు. 3 కోట్లు ఖర్చు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. బాలుర హాస్టల్స్ కోసం దాదాపు రు. 171 కోట్లు ఖర్చుతో 1104 హాస్టల్స్ నిర్మించడం జరిగింది. బాలికల కోసం 320 హాస్టల్స్, మొత్తం రు. 171 కోట్లతో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులతో, విద్యార్థులు అభివృద్ధి చెందాలని, వెనుకబడిన సమాజంలో వున్న విద్యార్థులను ముందుకు తీసుకువెళ్లడమే ప్రధాన ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా వెనుకబడిన తరగతులలో అడ్వకేట్స్ వుంటే సబ్సిడీ అందించడం, స్టైఫండ్ అందించడం జరుగుతోంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించడం కోసం కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రు.5000 ప్రోత్సాహక నగదును ఈ ప్రభుత్వం యిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు ఏర్పాటుచేయడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సహకార సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ రజక సహకార సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమిషన్‌ల ద్వారా ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వపరంగా చేస్తూ ముందుకుపోతున్నాము. గడచిన ప్రభుత్వం కేవలం వెనుకబడిన తరగతుల కోసం 1999లో ఆదరణ పథకం , 2003లో కోటి వరాలు ప్రవేశపెట్టారు. గడచిన ఎన్నికల్లో ప్రజలు అద్భుతమైన తీర్పు యిచ్చారు. దాన్ని మర్చిపోకుండా ప్రభుత్వం ప్రజలకోసం పాటు పడుతోంది. ప్రతిపక్షాలు అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించడం మంచిది కాదని తెలియజేస్తున్నాను.

సంక్షేమరంగంలో రాజశేఖర రెడ్డి ప్రభుత్వం వినూత్న విధానాలతో ముందుకు పోతున్నది. రేషన్ కార్డుల విషయంలో 9 సంవత్సరాలు అధికారంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వం 7 లక్షల రేషన్ కార్డులు మాత్రమే యిస్తే , ఈ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో 50 లక్షల 28 వేల కార్డులు యిచ్చింది. రేషన్ కార్డులకు సంబంధించి ఐరిస్ విధానం ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్రంలోని పేద ప్రజలకు వారి అర్హతలను బట్టి కార్డులను యివ్వాలనే వుద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోవడం హర్షించదగ్గ పరిణామం . అంతే కాకుండా పేదరికంతో మగ్గిపోతున్న జనాభాను ఆదుకొని వారికి తిండి పెట్టాలనే మంచి ఆలోచనతో అంత్యోదయ ద్వారా రాష్ట్ర చరిత్రలోనే ముందెన్నడూ లేనివిధంగా వారిని ఆదుకోవడం కోసం 16 లక్షల అంత్యోదయ కార్డులు యిచ్చిన ఘనత రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

భూపంపిణీ కార్యక్రమానికి సంబంధించి యిప్పటివరకు ఈ రాష్ట్రంలో వున్న మిగులు భూములను పేదలకు పంచాలనే ప్రధాన ధ్యేయంతో యిప్పటివరకు దాదాపు 5 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు 97 వేలమంది, షెడ్యూల్డ్ తెగలకు చెందినవారు 71 వేలమంది, వెనుకబడిన కులాలవారు 90 వేలమంది లబ్దిదారులు వున్నారు. కేవలం భూమి యివ్వడమే కాకుండా ఆ భూమిని సాగుచేసుకోవడానికి ఆర్థిక సహాయం అందించడానికి ఈ ప్రభుత్వం పూనుకుంది. ఇందిర ప్రభ కార్యక్రమం ద్వారా రు. 500 కోట్లు నాబార్డ్ ద్వారా తెచ్చి , యిప్పటికే రు. 206 కోట్లు పంచిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. భూపంపిణీ కానీయండి, భూమి సాగు చేసుకోవడానికి కావలసిన ఆర్థిక సహాయం అందించడం కానీయండి, గత 9 సంవత్సరాల్లో మీరెప్పుడైనా చేశారా? భూపంపిణీ చేయడమే కాకుండా , భూమిని సాగుచేయడానికి కావలసిన ఆర్థిక సహాయం యిచ్చిన ఘనత మీకు వుందా?

చైర్మన్: ప్లీజ్ , కన్‌క్లూడ్.

డాక్టర్ కె. రవిబాబు: ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు,మూడు సంవత్సరాల్లో అనేక వినూత్న కార్యక్రమాలతో , రాష్ట్ర చరిత్రలోనే కాకుండా బహుశా దేశ చిరిత్రలోనే మన ముఖ్యమంత్రి సాహసోపేతమైన నిర్ణయాలతో ముందుకు పోవడం జరుగుతోంది. ఆనాడు ప్రారంభించిన జలయజ్ఞం, భూయజ్ఞం, ఇందిరమ్మ కార్యక్రమం, వీటన్నింటిని గురించి ఆలోచిస్తే దేశంలోని ఏ రాష్ట్రంలోను ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని ప్రత్యేక కార్యక్రమాలతో ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వం ముందుకుపోతున్నదని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రెండు సంవత్సరాల్లో 12 లక్షల ఇళ్లను బలహీనవర్గాల వారి కోసం నిర్మించడం జరిగింది. రాష్ట్ర ప్రజానీకం అందరికీ ఇళ్లు కావాలని, తరతరాలుగా గ్రామాల్లోని పూరి గుడిసెల్లో నివశిస్తున్న వారు అదేవిధంగా మగ్గిపోవడానికి వీలులేదని, గ్రామాలకు మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన ధ్యేయంగా వుండాలని ఇందిరమ్మ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. ఏ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేని ప్రత్యేక ఆలోచన రాజశేఖర రెడ్డి గారికి వచ్చింది. ఇందిరమ్మ కార్యక్రమం ద్వారా గ్రామాల లోని ఇళ్లులేని పేద ప్రజలందరికీ రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో 60 లక్షల ఇళ్లు నిర్మించే ఆలోచనతో , రాష్ట్రంలో ఒక్క కూలీ కూడా లేకుండా చేసే కార్యక్రమానికి అంకురార్పణ చేసిన ఘనత డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి గారిదే. మొదటి సంవత్సరం 20 లక్షల ఇళ్లు నిర్మించిన ఘనత ఈ ప్రభుత్వానిది. మొదటి విడతగా రాష్ట్రంలోని 8046 గ్రామపంచాయతీలలో , 1341 మునిసిపల్ వార్డులలో 17 లక్షల 67 వేల 492 ఇళ్లు కేటాయించడం జరిగింది. అర్బన్ అండ్ మునిసిపల్ ఏరియాస్‌లో 2 లక్షల 34 వేల 280 ఇళ్లు నిర్మించడం జరుగుతోంది ఈనాడు . ఈరకంగా ప్రత్యేకమైన ఆలోచనలతో ముందుకు పోతున్నాము. అదేవిధంగా వరద ప్రాంతాలలో 2 లక్షల 86 వేల 938 ఇళ్లు నిర్మించడం జరిగింది. అర్బన్ హౌసింగ్ ప్రోగ్రామ్ క్రింద రు. 937 కోట్ల ఖర్చుతో 79 వేల321 ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతోంది. వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారందరికి మరుగుదొడ్లు నిర్మించే కార్యక్రమంలో భాగంగా రు. 3050 ఉచితంగా అందించడం జరుగుతోంది.
మ.12.30

అలాగే అధ్యక్షా, ఇళ్లు కట్టుకోవడానికి డబ్బు లేక, ఇబ్బంది పడుతున్న పరిస్థితులుంటే, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ద్వారా బ్యాంక్ లింకేజ్ ఇప్పించి, వాటి ద్వారా దాదాపు పది వేల రూ.లు చొప్పున రుణ సహాయం అందిస్తున్న ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియచెప్పాలి. అంతేకాకుండా రాష్ట్రంలో ఎవరయితే కన్న తల్లిదండ్రులు ఉన్నారో, ఎవరికయితే చేసుకోవడానికి శక్తి లేక, తినడానికి తిండి లేక నానా అవస్థలు పడుతూ, 65 సంవత్సరాలు దాటి చావుకు దగ్గరగా ఉన్నారో, అటువంటి వారికి నెలకు రూ. 200 చొప్పున వృద్ధాప్యపు ఫించను మంజూరు చేస్తోంది. ఆ విధంగా దాదాపు 9 లక్షల వృద్ధాప్యపు ఫించన్లు ఇచ్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కుతుంది.

ఇక మహిళా, శిశు సంక్షేమ విషయానికి వస్తే, ఈ ప్రభుత్వం ఈ సంక్షేమానికి రూ.1043 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. ప్రత్యేకంగా మహిళా సంక్షేమానికి రూ. 1000 కోట్లు, వికలాంగుల సంక్షేమానికి రూ. 27.79 కోట్లు, బాల నేరస్థుల సంక్షేమానికి రూ.13.25 కోట్లు కేటాయించి, ఖర్చు పెడుతున్న ఘనత కూడా

ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. గడిచిన సంవత్సరం, పాఠశాల దూర విద్య విధానం ద్వారా 15,50,092 మంది బాలలు లబ్ది పొందారు. ఈ సంవత్సరం 2,67,413 మంది పిల్లల్ని అంగన్ వాడీ కేంద్రాల నుండి ప్రాథమిక విద్యా కేంద్రాల్లో చేర్పించడమయింది. అలాగే అధ్యక్షా, రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలు మొత్తం 66,101 ఉండగా, అందులో 63,303 కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో, 5798 కేంద్రాలు పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. మహిళలు అయితే 61,09,452 మంది ఉన్నారు. పిల్లలు 73,50,836 మంది ఉన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ప్రధాన ధ్యేయం -- శిశు మరణాల రేటు తగ్గించడం, ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం, మాతృ సంబంధమైన మరణాల రేటు తగ్గించడం, తక్కువ బరువుతో పుట్టే పిల్లల సంఖ్య తగ్గించడం, ఆరోగ్య పౌష్టికాహారం గురించి తల్లులకు తెలియచెప్పడం వంటి కార్యక్రమాలు చేపట్టడం.

వికలాంగుల కోసం ఈ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, అమలు చేస్తోంది. వికలాంగుల సంక్షేమం కోసం ఇప్పటికే రాష్ట్రంలో 40 హాస్టళ్లు, 3 సదనాలు ఏర్పాటు చేసి, 4080 మంది వికలాంగ విద్యార్థుల్ని ప్రోత్సహిస్తోంది. హైదరాబాద్‌లో అంధ వికలాంగుల కోసం ఉపాధ్యాయ శిక్షణా కేంద్రం, 8 ప్రత్యేక పాఠశాలలు ఉన్నాయి. ప్రీ మెట్రిక్ విద్యార్థులకు బ్రెయిలీ పాఠ్య పుస్తకాల్ని సరఫరా చేస్తోంది. అదే విధంగా పాలిటెక్నిక్, ఐటిఐ విద్యార్థులకు పుస్తకాలతోపాటు, పరికరాలు సరఫరా చేస్తోంది. న్యాయవాదులకు ఆర్థిక సహాయం చేయడం కోసం పుస్తకాల కొనుగోలు నిమిత్తం రూ. 1700 ప్రభుత్వం అందిస్తోంది. అలాగే సంగీతం నేర్చుకునే అంధ విద్యార్థులకు సంగీత వాయిద్యాల్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. అలాగే ప్రొఫెషనల్ కోర్సులు చదువుకుంటున్న విద్యార్థుల ట్యూషన్ ఫీజు రీఇంబర్స్‌మెంట్, ఒకటి నుండి ఎనిమిదవ తరగతి వరకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు, ఎం.ఫిల్, పిహెచ్.డి., రీసెర్చ్ చేస్తున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఉచితంగా అందించడం, టైపు, షార్టుహ్యాండ్ తదితర పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి కోచింగ్ ఇవ్వడం జరుగుతోంది. తొమ్మిదవ తరగతి పాస్ అయినవారికి, డిగ్రీ, పి.జి. ప్రొఫెషనల్ కోర్సులు, మ్యూజిక్ కానివ్వండి, ఓరియంటేషన్ కోర్సులు కానివ్వండి, టెక్నికల్ కోర్సులు కానివ్వండి చదివే వారికి నెలకు రూ. 175 చొప్పున స్కాలర్‌షిప్పులు అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఛైర్మన్ : రవిబాబుగారు కన్‌క్లూడ్ చేయండి.

డా. కె. రవిబాబు : అయిదు నిమిషాల్లో పూర్తి చేస్తాను సార్.

అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అనేక రకాలైన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ముందుకు వెళ్లుతోంది. ఈవేళ రాష్ట్రంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలే కాకుండా, దేశంలో ఉన్న రాజకీయ పార్టీలు మొత్తం కూడా రాజశేఖర్‌రెడ్డిగారు ఎలాంటి విధానాలతో ముందుకు వెళ్లుతున్నారు, ఏ విధంగా ప్రజల మన్ననలు పొందుతున్నారు అనే ఆలోచనతో దేశ ప్రజానీకం మొత్తం ఎదురుచూస్తోంది. జలయజ్ఞంతో ప్రారంభమైన కార్యక్రమాలు, ఇందిరమ్మ వంటి కార్యక్రమాలు, చివరకు భూయజ్ఞం వంటి అద్భుతమైన ఆలోచనలతో ముందుకు వెళ్లుతున్న ఈ ప్రభుత్వం రాష్ట్ర , దేశ ప్రజల్ని, రాజకీయ వ్యవస్థల్ని ఆలోచింప చేస్తున్నాయి. అందుకే దేశ ఆర్థిక వ్యవస్థ బాగుపడాలంటే, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుపడాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుపడాలంటే, ఆ గ్రామంలో ఉన్న ప్రజలందరికీ సంవత్సరం పొడుగునా పనులు

కల్పించాలి. కూలీనాలీ చేసుకుని, కాయకష్టం చేసుకునే శ్రామికులు, వ్యవసాయదార్లు, వ్యవసాయ కూలీలు, బడుగు, బలహీన వర్గాల్ని గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములుగా చేయాలి ఈవేళ. పేద వానికి భూమి ఉండటం ఒక గౌరవం. పేద వానికి భూమి సమాజంలో భద్రత కల్పిస్తుంది. సమాజంలో విలువ తెస్తుంది. పేదరికాన్ని భూమి తొలగిస్తుంది. నిరక్షరాస్యతను కూడా రూపుమాపుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చే సాధనం ఈ దేశంలో భూమి ఒక్కటే ఈవేళ. ఈ దేశంలో పేదరికాన్ని పారదోలడానికి అనేక నినాదాల నుండి విధానాలు పుట్టుకు వచ్చాయి ఈవేళ. భూసంస్కరణలు కానివ్వండి, దున్నే వాడికే భూమి నినాదం కానివ్వండి, గరీబ్ హటావో నినాదం కానివ్వండి, బ్యాంకుల జాతీయకరణ కానివ్వండి ఈ నినాదాల నుండి వచ్చిన విధానాలే ఈ దేశ రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్ని ఒక కుదుపు కుదుపాయన్న విషయం మనం ఈరోజు గుర్తు తెచ్చుకోవాలి. సామాజిక, ఆర్థిక నిర్మాణ వ్యవస్థలో భూమి అత్యంత కీలకపాత్ర పోషిస్తుంది. అధ్యక్షా, ఈవేళ ప్రపంచ దేశాల్ని కనుక మనం ఒకసారి చూస్తే, చైనా, వియత్నాం వంటి సోషలిస్టు దేశాలే కాక, ఇండోనేషియ, థాయ్‌లాండ్ వంటి ఆగ్నేయాసియా దేశాలు, అలాగే జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాల నిర్మాణంలో భూమి పంపకం కీలకమైన పాత్ర వహించింది. ఆ దేశాల్లో ఆర్థికాభివృద్ధి గట్టి పునాది వేసిందంటే, భూ పంపిణీ సక్రమంగా జరిగింది కాబట్టే అక్కడ ఉన్నటువంటి ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయిందనే విషయాన్ని ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాలి...

చైర్మన్ : మీరు కన్‌క్లూడ్ చేయాలండీ !

డా. కె. రవిబాబు: చివరి అయిదు నిమిషాలు అధ్యక్షా. మన దేశంలో భూ పంపిణీ సక్రమంగా జరగకపోవడం వల్లనే ఆర్థికాభివృద్ధి ఆశించినంత మేరకు జరగలేదు అన్నది కఠోరమైన వాస్తవము. అది సామాన్యుల జీవన ప్రమాణాలు పెంపొందించలేకపోయింది, ఉపాధి అవకాశాలు అందరికీ సక్రమంగా అందించలేకపోయింది అనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. నేను మా గ్రామానికి వెళ్లినపుడు, అక్కడి ప్రజానీకం మధ్యాహ్నం రెండు గంటలకు నిద్ర పోతూ కనిపించింది. బహుశా, ఏ దేశంలో కూడా ప్రజలు మధ్యాహ్నం వేళ పనులు చేయకుండా నిద్ర పోవడం జరగదు. అది మన భారతదేశంలోనే చూస్తున్నాము. కాబట్టి ఈ దేశం బాగుపడాలంటే, ఈ దేశంలో ఉన్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగు పడాలంటే, ఈ దేశం ప్రపంచంలోని ఇతర దేశాల కంటే అగ్రగామిగా ముందుకు వెళ్లాలంటే ఈ దేశంలో పుట్టిన ప్రతి మనిషికి కూడా పనులు కల్పించి, ఆర్థిక వ్యవస్థలో వారిని భాగస్వాములు చేయాలనే ఆలోచన ఈ దేశంలో ఉన్న రాజకీయ వ్యవస్థలన్నీ ఆలోచించవలసిందిగా ఈ సందర్భంగా మిమ్మల్ని కోరుతున్నాను. ఇది సామాన్యమైన విషయం కాదు. ఈ దేశంలో ఉన్న ప్రజానీకం పనులు లేక తినడానికి తిండి లేక, లక్షలాది మంది, కోట్లాది మంది ప్రజలు వలస పోతున్నారంటే, దాని గురించి ఆలోచించవలసిన బాధ్యత ఈ దేశంలో ఉన్న అన్ని రాజకీయ వ్యవస్థల మీద ఉందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ దేశంలో, ప్రపంచలో జరిగినటువంటి భూ పంపిణీ కార్యక్రమాన్ని మనం ఒకసారి పరిశీలిస్తే, చైనాలో 43 శాతం భూ పంపిణీ జరిగింది. అలాగే థాయిలాండ్‌లో 37 శాతం, దక్షిణ కొరియాలో 32 శాతం, జపాన్‌లో 33 శాతం పంపిణీ జరిగింది. కాని దురదృష్టం, భారతదేశంలో కేవలం 1.2 శాతం మాత్రమే భూ పంపిణీ జరిగింది. దీనికి కారణాలేమిటో అన్వేషించుకోవలసిన నైతిక బాధ్యత ఈ దేశంలో ఉన్న రాజకీయ వ్యవస్థల మీద, భారత సమాజం మీద ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలని తెలియచేస్తున్నాను.

భూపంపిణీ సక్రమంగా జరగకపోతే , ఈ దేశంలో ఉన్న భూమి లేని నిరుపేద రైతులకు భూమి మీద హక్కు కల్పించకపోతే, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, బాగు చేయడం అసాధ్యమైన విషయమని మనం గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఛైర్మన్ : మీరు కన్‌క్లూడ్ చేయాలండీ! ఏమిటి ఇది?

డా. కె.రవిబాబు : అయిపోయింది సార్. అయిదు నిమిషాల్లో ముగిస్తాను.

అధ్యక్షా, ఒక విషయాన్ని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను. స్వతంత్ర భారతదేశ చరిత్రలో 1 కోటి 55 లక్షల ఎకరాలు భూమి పంపిణీ జరిగినట్లుగా లెక్కలు చూపుతున్నాయి. అందులో దాదాపు 50 లక్షల ఎకరాలు కేవలం మన ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగినట్లుగా కూడా లెక్కలు చూపుతున్నాయి. కాని అధ్యక్షా, ఆ విధంగా పంపిణీ కాబడిన భూమి మళ్లీ ఒరిజినల్ కౌలుదార్లు ఎవరయితే ఉన్నారో, వారి చేతుల్లోని ఉండి, ఆ భూమి అంతా అన్యాక్రాంతం అయింది ఈవేళ.
మ.12.40

కాని గౌ. రాజశేఖర రెడ్డి గారు మంచి ప్రయత్నాలు చేస్తున్నారు.

రెండు విషయాలు ఈ సభ ముందు ఉంచుతాను. ఈ రాష్ట్రంలో అనేక పోరాటాలకు భూమి కేంద్ర బిందువు. నక్సలైట్లు పుట్టి పెరిగింది ఈ భూ పోరాటంలోనే. గడచిన భూపోరాటాలు నక్సలైట్లకు పెట్టుబడి అయితే, గత తెలుగుదేశం ప్రభుత్వం 9 సంవత్సరాలలో భూమిపై ఆధారపడ్డ వ్యవసాయ రంగంలో ఘోరవైఫల్యం చెందడం ఈ ప్రభుత్వానికి పెట్టుబడి అయింది. వారికీ వీరికీ భూమే కేంద్ర బిందువు అయిందని మనవి చేస్తున్నాను.

ఒకటి గుర్తుంచుకోవాలి. గౌ. ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాలు హర్షనీయం. సాగుదారుడే హక్కుదారుడు కావాలని ముఖ్యమంత్రి గారిది అద్భుతమైన నిర్ణయం. దేశంలోని ఇతర ముఖ్యమంత్రులందరికీ ఆదర్శవంతమైన ముఖ్యమంత్రిగా రాజశేఖర రెడ్డి గారు నిలబడ్డారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ఇలాంటి అద్భుతమైన భూ యజ్ఞానికి అంకురార్పణ చేసిన రాజశేఖర రెడ్డి గారు దేశంలోనే ఆదర్శవంతమైన ముఖ్యమంత్రి. అధ్యక్షా, ఒక్క విషయం. భూయజ్ఞం అంటే కేవలం మిగులు భూమిని పేదలకు పంచడమే కాదు. సాంఘికంగా, ఆర్థికంగా ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేసే ఒక మానవీయ ప్రక్రియ ఇది. భూమి హక్కు కాదు. భూమి ఒక ఉత్పత్తి సాధనం. భూమి ఒక అభివృద్ధి సాధనం. ఇలాంటి అద్భుతమైన భూయజ్ఞాన్ని ప్రారంభించి, ఈ రాష్ట్రంలో బడుగు బలహీన, దళిత, హరిజన, వెనుకబడిన, మైనారిటీ, మహిళలందరినీ అభివృద్ధి పథంలో భాగస్వాములను చేయాలి. ఎక్కడైతే మిగులు భూములున్నాయో వాటిని పేద ప్రజలకు పంచాలనే అద్భుతమైన ఆలోచనతో, స్ఫూర్తితో మనస్ఫూర్తిగా ఈ రాష్ట్రంలో ఉన్న దళిత వర్గాల తరపున, గిరిజనుల తరపున, వెనుకబడిన వర్గాల తరపున అభినందిస్తున్నాను. కేవలం ఓర్వలేనితనంతో రాజకీయ పరిజ్ఞానం లేక ఆరోపణలు చేస్తున్నారు. మొసలి కన్నీరు కారుస్తున్నారు. వారి వైఖరిని ఖండిస్తున్నాను.

ఛైర్మన్ : Please sit down రవిబాబు గారూ.

డా. కె. రవిబాబు : అధ్యక్షా, అచ్చంనాయుడు గారు మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల సంక్షేమం గురించి మాట్లాడుతున్నపుడు సభలో ముఖ్యమంత్రి గారు లేరని చెప్పడం జరిగింది. అది మంచి ఆలోచన కాదు. ఎందుకంటే సంక్షేమ కార్యక్రమాలతో బాటు సంక్షేమ కార్యక్రమాలకు కూడా పెద్ద పీట వేసి, అభివృద్ధి కార్యక్రమాలలో సంక్షేమ కార్యక్రమాలను భాగస్వామ్యం చేస్తూ, ఈ రాష్ట్రంలో అణగారిన దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాలు, అల్పసంఖ్యాక వర్గాల వారందరినీ ఇందులో భాగస్వాములను చేయాలనే మంచి ఆలోచనతో సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ముందుకు వచ్చి, నడిపిస్తున్న ముఖ్యమంత్రి గారిని మనస్ఫూర్తిగా బలపరుస్తూ, ఇలాంటి చర్చ సందర్భంగా మొసలి కన్నీరు కారుస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు గారు ఇప్పటికి కూడా సభలో లేకపోవడాన్ని గుర్తు చేస్తూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడిఉందని, అన్ని రంగాలలో ఇటువంటి కార్యక్రమాలతో ముందుకు నడుస్తోందని తెలియజేస్తూ నాకీ చక్కని అవకాశాన్ని ఇచ్చినందుకు గౌ. ముఖ్యమంత్రి గారికి, మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ డి. శ్రీధరబాబు(మంథని) : అధ్యక్షా, ఇంత ఇంపార్టెంట్ వెల్ఫేర్ డిమాండ్సు మీద చర్చ జరుగుతూ వుంటే, ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఎవరూ సభలో లేరు . డెప్యూటీ లీడర్సు కూడా ఎవరూ లేరు. ఒక మంత్రి గారు అనారోగ్యంతో రాలేకపోతే ఆయన పేరు తీశారు అచ్చంనాయుడు గారు. బి.సి.లపై గాని, ఎస్‌సి లపై గాని వారి చిత్తశుద్ధి ఏమిటో దీని ద్వారా కనిపిస్తోంది.

శ్రీ నోముల నర్సింహయ్య : హోం మినిస్టరు గారి స్టేట్‌మెంటు ఇప్పించండి సార్.

శ్రీ చాడ వెంకట రెడ్డి : హోం మినిస్టరు గారి స్టేట్‌మెంటు ఇప్పించండి సార్

శ్రీ నాయని నరసింహా రెడ్డి : ఎడ్యుకేషన్ మినిస్టరు గారి స్టేట్‌మెంటు ఇప్పించండి.

ఛైర్మన్ : దయచేసి వినండి, హోం మినిస్టరు గారి ప్రకటన తర్వాత ఎడ్యుకేషన్ మినిస్టరు గారు స్టేట్‌మెంటిస్తారు.

## హోం శాఖా మంత్రిగారి వివరణ

## టి.వి.9 మీడియా టీమ్‌పై ఎం.ఎస్.ఆర్. ప్రైవేటు యాజమాన్యం దాడి గురించి

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, తేది 2-3-2007న జరిగిన సంఘటన 3వ తేదీ ఉదయం నాకు స్వయంగా జర్నలిస్టు యూనియన్ వారు, పత్రికా విలేఖరులు స్వయంగా వచ్చి నాకు విజ్ఞప్తి చేశారు. అక్కడ జరిగిన సంఘటన గురించి వివరంగా తెలియజేశారు. వెంటనే నేను సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, మెదక్, డిఐజి, డిజి లను సంప్రదించి వెంటనే డిఐజి పర్యవేక్షణలో ఈ సంఘటనపై దర్యాప్తు చేసి, తగిన యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉందని నేను నా ఆదేశాలను జారీ చేశాను. దాని ప్రకారం వెంటనే డిఐజి గారు హుటాహుటిన బయల్దేరి, 3 సెర్చి టీమ్సును ఏర్పాటు చేసి, విచారణ కొనసాగిస్తున్నారు. ఆ తర్వాత అక్కడ

జరిగిన ఒక దర్యాప్తు ప్రకారం 2-3-07 తేదీ ఉదయం టీవి 9 చంద్రకాంత్, కెమెరామన్, రామిరెడ్డి అనే ఇద్దరు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జరుపుతున్న కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి అక్కడకు బయల్దేరి, అక్కడ లోపల షూట్ చేస్తున్న సమయంలో అక్కడ ఉన్న రమణ అనే పిఆర్ఓ వీరిని నిలిపి, అక్కడ నుండి డైరెక్టరుతో ఇంటర్వ్యూ ఇప్పిస్తానని లోపలకు తీసుకువెళ్లడం, తర్వాత వారిని కన్సల్ట్ చేయడం, తర్వాత 3 గంటలకు భోజనం పెట్టడం, 6.30కి వదిలిపెట్టడం, బట్టలు ఊడదీశారనే విషయం తెలియజేయడం, ఈ సంఘటన తర్వాత 6.30 గంటలకు పోలీసు స్టేషనుకు వచ్చి రిపోర్టు చేయడం, ఆ తర్వాత వారు కూడా పోలీసు స్టేషనుకు వచ్చి, రిపోర్టు చేశారు. ఈ విషయంలో అటు వారు, ఇటు వీరు కూడా చేసిన రిపోర్ట్సును రిసీవ్ చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తూ, మాకు తెలియజేసిన సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని మేనేజ్‌మెంటు పైన కేసులు పెట్టడం జరిగింది.

మ . 12 .50

అండర్ సెక్షన్స్ 342, 323, 355, 427, 504,506, 384 ఐపిసి ప్రకారంగా వారిమీద కేసులు నమోదుచేసి వెంటనే ఇన్వెస్టిగేషన్ , దర్యాప్తు కొనసాగిస్తున్నాము . ఆ తరువాత మేనేజ్‌మెంట్ నుండి వచ్చిన రిపోర్టు ఆధారంగా కూడా అది కూడా పరిశీలన చేస్తున్నాము . దీనికొరకూ ప్రత్యేకంగా మూడు టీములను ఏర్పాటుచేయడం జరిగింది . ఈ మూడు టీములు అనేక ప్రాంతాలలో పర్యటించి , నిందితులను అరెస్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు . ఇప్పటివరకు అబ్‌స్కాండ్‌లో ఉన్నారు . దొరకలేదు . అయినప్పటికీ అక్కడ వున్న సెక్యూరిటీ చీఫ్ ఆఫీసర్ మిస్టర్ సాయిబాబా అనే ఆయనను, మిగతా నలుగురు సెక్యూరిటీ గార్డులు మొత్తం 5 మందిని పోలీసు కస్టడీలోకి తీసుకుని ఆ రోజు జరిగిన సంఘటనకు బాధ్యులైనవారు ఎవరెవరు ? మాకు వచ్చిన రిపోర్టు వెంకట రమణ, వాసువర్మ, రవి వర్మ ఈ ముగ్గురు డైరెక్టర్స్ పైన , వారితోపాటు ఆ రోజు కన్‌ఫైన్‌చేసిన ఇతర సెక్యూరిటీగార్డులు, వారికి సహకరించిన వ్యక్తులు ఎవరు అనేది ఐడెంటిఫై చేయడానికి పోలీసుకస్టడీలో ఉదయం నుండి ఇంటరాగేషన్ జరుగుతున్నది . వెంటనే వారిని ఐడెంటిఫై చేయడం, అబ్‌స్కాండ్‌లో వున్నవారిని పట్టుకోవడం కోసం ప్రభుత్వం చాలా సీరియస్‌గా ప్రయత్నం చేస్తుంది, ఇది కేవలం శాంతిభద్రతలతో పాటు సెన్సిటివ్ విషయం, ఇటు పత్రికల మీద దాడిచేయడం గానీ, యదార్థ విషయాలు బయట పడుతున్నపుడు వాటికి ఆటంకం కలిగించడంతో పాటు దౌర్జన్యం చేసే దుశ్చర్యలను ప్రభుత్వం తీవ్రంగా ఖండించడమే కాదు . సీరియస్‌గా దీనిపై యాక్షన్ తీసుకోడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని గౌరవసభ్యులందరికీ మనవిచేస్తున్నాను . ఈ విషయంలో ఇంకా దూరంగా ఆలోచిస్తున్నాము . నిందితులు దొరకకపోతే, సెక్షన్స్ 82, 83 క్రింద వారి ఆస్థులను జప్తుచేసి నిందితులను పట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము . దర్యాప్తు, ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసిన తరువాత వివరాలను గౌరవసభ్యులకు తెలియజేయడం జరుగుతుందని అంటూ, ప్రభుత్వం చేస్తున్న కృషిని , ప్రభుత్వం తీసుకుంటున్న సీరియస్‌నెస్‌కు మీరంతా సహకరించాలి, అభినందించాలనే విషయాన్ని ఆలోచించాల్సిన అవసరం ఉందని మీకు మనవిచేస్తున్నాను .

( అన్ని ప్రతిపక్ష నాయకులు తమ స్థానాలలో నిలబడి దీనిపై స్పందించడానికి తమకు అవకాశం కావాలని కోరసాగారు )

ఛైర్మన్ : మినిస్టరుగారు ఫర్‌దర్ యాక్షన్ తీసుకుని దానిని గురించి వివరిస్తారు . లేకపోతే ఒక్కొక్క పార్టీకి రెండు నిముషాల సమయం ఇస్తాను . మాట్లాడండి . మీరంతా దయచేసి కూర్చోండి .

శ్రీ డి . నరేంద్రకుమార్(పొన్నూరు) : స్పీకర్ సర్, ముఖ్యంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వపరంగా పత్రికాస్వేచ్ఛ మీద దాడులు ఎక్కువ అవుతున్నాయి .

( అంతరాయం )

గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకుంటారు అనే సామెత ఉంది . నేను చెప్పీ చెప్పకముందే ఇదేమిటి సార్ అంటున్నారు . ఎందుకంటే అధ్యక్షా, హోంమినిస్టరుగారు మాట్లాడుతూ చివరలో ఒక మాట చెప్పారు . మేము ఈ విధంగా స్పందించాము, చేశాము, మీరు అభినందించాలి అని చెప్పినట్లుగా ఉన్నారు . సరే కోపరేట్ చేయాలని అన్నారు . ఖచ్చితంగా మేము కూడా ప్రభుత్వాన్ని కోరేది, ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలి . పత్రికాస్వేచ్ఛ మీద ప్రభుత్వపరంగా జరిగే దాడులు ఉన్నాయి . పత్రికాస్వేచ్ఛను హరించేవిధంగా ప్రభుత్వపరంగా ఈ సభలో మనం 938 జివో మీద చర్చించాము .

శ్రీ కె . జానా రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడుచేసిన స్టేట్‌మెంట్‌కు, గౌరవసభ్యులు తెలిపేదానికి ఎటువంటి సంబంధం లేదు . గుమ్మడికాయలు లేవు, దొంగతనం లేదు . దానికి దీనికి సంబంధం లేదు . కాబట్టి దీనికే పరిమితం కావాలని కోరుతున్నాను .

శ్రీ డి . నరేంద్రకుమార్ : సార్, వారికి ఒక సూచన చేస్తున్నాను . హోంమినిస్టరుగారు చివరలో చెప్పారు కాబట్టి వారికి సూచన సార్ . ఎంఎన్ఆర్ వారి మీద ఒక సంస్థవారు దాడిచేశారు . ఎంఎన్ఆర్ సంస్థ, టివి 9 విలేఖరుల మీద దాడిచేశారు . మేము ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్స్ చూసుకుంటే, ఈ పత్రికాస్వేచ్ఛకు సంబంధించిన విషయం ఇందులో ఇమిడివున్న మాట వాస్తవమా కాదా ? హోంమినిస్టరుగారు చెప్పారు . వారి స్వేచ్ఛను హరించేవిధంగా, వ్యక్తులు కావచ్చు, వ్యవస్థలు కావచ్చు దాడిచేయడం వలన ఇటువంటి పరిణామాలు జరుగుతున్నాయనేది మేము చెబుతున్నాము .

CHAIRMAN : Be specific. There is a specific Statement on the MNR incident. If you want anything to add or clarify, you ask. కన్‌క్లూడ్ చేయండి .

శ్రీ డి . నరేంద్రకుమార్ : సార్, మేము విజ్ఞప్తి చేసేది ఒకటే . పరోక్షంగా కానీ, ప్రత్యక్షంగా కానీ పత్రికాస్వేచ్ఛ మీద జరగడానికి వీలులేదని మా అభిప్రాయం . మేము చెప్పేది ప్రత్యక్షదాడులు చేసిన ఎంఎన్ఆర్ సంస్థకు సంబంధించిన వారిపైన చర్యలు తీసుకుంటామని అంటున్నారు . పరోక్షంగా ప్రభుత్వం జివో 938 తీసుకుని వచ్చి ఇప్పటివరకు 25 కేసులు పెట్టారు . ప్రభుత్వం పారదర్శకంగా ఎందుకు ఉండదు ? దానికి సంబంధించిన ఫైల్స్ సభలో ఎందుకు పెట్టరు? ప్రభుత్వం పారదర్శకంగా ఉన్నపుడు ఇవన్నీ జరగవు .

( అంతరాయం )

మ . 1.00

ఛైర్మన్ : మీరు కూర్చోండి . మీరంతా ఎందుకు లేస్తారు ? స్టేట్‌మెంట్ దేనిపైన ? దయచేసి కూర్చోండి . You please sit down. We have another Statement. We have another important Statement coming up.

శ్రీ డి . నరేంద్రకుమార్ : సార్ మేము అడిగేది, హోం మినిస్టరుగారు మాట్లాడుతూ, మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన కంప్లయింట్ ఉందని చెపారు . దానికి బాధితుల పక్షాన ప్రభుత్వం, అధికార యంత్రాంగం నిలబడాల్సిన అవసరం ఉంది . జివో నెం . 938కు సంబంధించిన ఫైల్స్, నోట్ ఈ సభలో పెడితే ఖచ్చితంగా హోంమినిస్టరుగారు చెప్పినట్లు, పత్రికాస్వేచ్ఛకు సంబంధించి, ప్రభుత్వం ఆలోచనావిధానం ఏదైతే ఉందో మేము కూడా అప్రిషియేట్ చేస్తాము .

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, హోంమినిస్టరుగారు మంచిగానే స్పందించారు . ఫరవాలేదు . కానీ దీంట్లో జరిగిన విషయాలు ఆలోచిస్తే చాలా ప్రమాదకరమైన పరిస్థితిలో ఆ కాలేజ్ వారు వ్యవహరించారు . వారిమీద యాక్షన్ తీసుకోడానికి మంత్రిగారు టీమ్స్ పంపడం, ఎంక్వయిరీ చేస్తున్నారు, వాళ్లు దొరకకపోతే ఆస్థి జప్తు చేస్తామని అన్నారు . సంతోషమే . వాళ్లు చట్టానికి విరుద్ధంగా కౌన్సిలింగ్ జరిగేప్పుడు రోగులను బయటనుండి తెచ్చి నందుకు టివి 9 వాళ్లు బయటపెట్టడానికి ప్రయత్నం చేస్తే దారుణంగా రూములో బంద్‌చేసి కొట్టి చాలా హింసలు చేశారు . అవసరమయితే ఆ కాలేజ్ పర్మిషన్ క్యాన్సిల్ చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలనీ, ఇటువంటివి 1, 2 చేస్తే వేరే ఎవరూ ధైర్యం చేయరని నేను మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను తమద్వారా రెండు మూడు సూచనలు చేయదలచుకుంది ఏమిటంటే, మంత్రిగారి స్టేట్‌మెంట్ మీద క్లారిఫికేషన్స్ కోరుతూ, మంత్రిగారు చాలా అపారమైన అనుభవం ఉన్న వారు . ఈ జరిగినదానిపై మంత్రిగారు చర్య తీసుకుంటామని చెప్పారు . బాగుంది . జరగడానికి ఆ రకమైన పరిస్థితులు ప్రాక్టికల్‌గా ఆ ఆరకమైన పరిస్థితులు గతంలో మా జిల్లాలో కామినేని వారు ఆ పనిచేశారు . ఇంతకుముందు వీరు ఈటివి మీద చేశారు, ఇప్పుడు టివి 9 మీద చేశారు . దాడులు జరగడం ఏమిటంటే మనమయితే నోటితో ఏ టీం పోయినా చూచి రాలేము . ప్రత్యక్షంగా కళ్లకు కట్టనట్లుగా రోగులు ఎక్కువమంది ఉంటే వారికి సంబంధించి వైద్యం నేర్చుకుంటే ఆ డాక్టరు బయటకు వెళ్లి వైద్యం చేస్తాడు . రోగులు లేకుండా వైద్యం నేర్చుకున్నట్లు యాక్షన్‌చేసి ఇక్కడకు వచ్చి లైసెన్సుడ్ కిల్లర్ అవుతారు . ఇది చాలా అన్యాయం . మీడియా చేసిన పని ఆ రకంగా ఉందని చేశాను అంటున్నారు . ఆ రకంగా బయటకు రాకుండా చేస్తున్నపుడు అది అత్యంత ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య . ప్రజాస్వామ్యానికి ప్రజలకు ప్రమాదం . రెండవ అంశం బ్లాక్‌మెయిల్ చేయడానికి వచ్చారు, కొంతమంది విలేఖరులు అని కొంతమంది పెద్దలు బయట చెబుతున్నారు . బ్లాక్‌మెయిల్ చేస్తే చట్టం ఉంది . తప్పుచేస్తేనే బ్లాక్‌మెయిల్ చేస్తారు, లేకుండా చేయరు . ఏమీలేకుండా బ్లాక్‌మెయిల్ చేస్తే చట్టం ఉంది . అందుకని జర్నలిస్ట్‌లకు సంబంధించి , ప్రత్యేకించి వీడియోగ్రాఫర్స్‌కు సంబంధించి దాడిచేసే విషయంలో అత్యంత క్రూరమైన పద్ధతి ఉంది . ఇది

ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిది, ప్రతిపక్షాల నోరుమూయించడమో, మీడియాకు సంబంధించి అన్ని వాస్తవాలను కళ్లకు కట్టినట్లు చిత్రీకరించేవారిని ఈ విధంగా చేయడం సరైనది రాదు . ప్రభుత్వానికి తమరిద్వారా నా మనవి ఏమిటంటే, సపోజ్, కోర్టులో సెర్చ్ వారంట్ తీసుకుంటాము . అది ఎవరి మీద సర్చ్ వారంట్ తీసుకుంటున్నామో ఆ పార్టీకి తెలియదు . కోర్టుకు మాత్రమే తెలుస్తుంది . మీడియాకు సంబంధించి ఆ రకంగా వచ్చినప్పుడు మీరు ఒక ప్రొసీజర్ పెట్టండి . అది ప్రైవేటు ప్రాపర్టీ . వాడి జాగీరు కాదు . ఇందులో రు . 10 లక్షల రూపాయలు ఒక్కొక్కరి దగ్గర వాళ్లు ఎక్కువ తీసుకుంటున్నారు . మీకు వాస్తవాలు చెబుతారు . మీరు కనీసం కొంత ప్రొటెక్షన్ వారికి సర్చ్ వారంట్ వారికి ఇచ్చినట్లుగా ఇవ్వండి . ప్రజలకు లాభం జరుగుతుంది. ప్రజాస్వామ్య యుతంగా ఉంటుంది . అందుకనే ప్రతిసారీ ఏదో పద్ధతిలో దాడి చేయడం సరైనది కాదు . మంత్రిగారు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు . సార్, మీ ఇంటిలిజెన్స్ పెద్దది, వాళ్లు దొరకకపోవడం ఏమిటి సార్ . దొరికించుకోండి . మీ ఇంటిలిజెన్స్‌ను బాగా ఉపయోగించాలి . ఆ రకంగా అరికట్టాలి . భవిష్యత్తులో రాకుండా చూడాల్సిన అవసరం ఉంది .

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, హోంమినిస్టరుగారు ఇచ్చిన సుదీర్ఘమైన స్టేట్‌మెంట్ లో అనేక అంశాలు చాలా స్పష్టంగా , లోతుగా చెప్పారు . సీరియస్ చర్యలు తీసుకుంటామని చెప్పారు . అయితే ఈ కాలేజ్‌లో ఇప్పుడే కాదు . గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి . ప్రమాణాలు లోపిస్తున్నాయని స్పష్టంగా మనకు కనిపిస్తుంది . ఈ లోపిస్తున్న ప్రమాణాలను మనం రెక్టిఫై చేయాల్సిన అవసరం ఉంది . డాక్టర్లు సరైన ట్రైనింగ్ పొందకపోతే బయట ఏమిచేస్తారనేది ఒక భాగం . అందువలన ఈ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు వచ్చినపుడు రోగులను బయటనుండి తీసుకుని వచ్చి కూర్చుండబెట్టి అది ఒక ప్రాక్టీసుగా చేస్తున్నారు . దానికి కెమెరామ్యాన్ వాళ్లు వాస్తవాలు బయటకు చెప్పడానికి ప్రయత్నం చేస్తే ఆయనపైన దాడిచేసినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఇది నగ్నసత్యం . దీనిని తప్పకుండా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా మన ప్రభుత్వానికి తెలియజేయాలి . బోగస్ కాలేజ్‌ల యాజమాన్యాలను ఎట్టి పరిస్థితిలోను క్షమించడానికి వీలులేదు . అట్టి వాటి గుర్తింపు రద్దుచేయడానికి ఏ మాత్రం కూడా వెనుకాడకుండా చర్యలు తీసుకోవలసి ఉంది . యాజమాన్యాన్ని శిక్షించడానికి కఠినమైన సెక్షన్లు పెడతామని అంటున్నారు . సంతోషం . అలాంటి చర్యలు తీసుకుని ఇటువంటివి పునరావృతం కాకుండా , యాజమాన్యాలు ఇటువంటివాటికి పాల్పడకుండా చర్యలకు తీసుకోవాలని చెబుతున్నాము . ఇప్పుడు సమస్య ఏమిటంటే, ఈ కెమెరామ్యాన్ పైన కూడా యాజమాన్యం ఇచ్చినదానిపై పరిశీలిస్తాము అని చెప్పారు . పత్రికాస్వేచ్ఛ గురించి మనందరికీ తెలుసు . దానికి కూడా పరిమితులు దాటిపోయారు అనేదానికి కూడా లేదు . అది పబ్లిక్‌ప్లేస్ . రహస్యస్థలం కాదు . దానిపై సెక్షన్లు పెట్టి ప్రెస్‌పైన చర్యలు తీసుకుంటుంది ఈ ప్రభుత్వం అనే చెడ్డపేరు తెచ్చుకోకుండా తగువిధైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ మహమ్మద్ ఖాద్రి :

جناب سیّد احمد پاشاہ قادری۔ اسپیکر صاحب 2 / مارچ کو جو واقع رونما ہوا ہے اس پر وزیر داخلہ نے اپنا بیان دیا ہے۔ یقیناً میڈیا کے افراد آزادانہ اور غیر جانبدارانہ طور پر عوام کی خدمات کرتے ہیں۔ ایسے لوگوں پر حملہ کرنا باعث افسوس ہے۔ مجلس اتحاد المسلمین اس کی مذمت کرتی ہے اور حکومت سے مطالبہ کرتی ہے کہ صحیح طور پر انکوائری کروا کر خاطیوں کے خلاف سخت سے سخت کاروائی کریں۔

శ్రీ జి . కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ఈ మధ్యలో మన రాష్ట్రంలో వరదలు వచ్చినపుడు నేను ఈస్ట్ గోదావరి జిల్లాకు వెళితే బాధితులు చెప్పారు . వరదలు వచ్చాయి, వెంటనే టివి9 కూ ఫోన్ చేశాము మాకు సహాయం కావాలని ఎంఆర్‌వో, కలక్టరుకు ఫోన్ చేశామని చెప్పడం ఏదైతే ఉందో ఈ టివి 9 కూ ప్రజలలో వచ్చిన ప్రాచుర్యా న్ని, ప్రభుత్వదృష్టికి తీసుకుని వస్తూ, ప్రభుత్వ పరంగా , ప్రభుత్వేతర సంస్థలలో జరుగుతున్న అక్రమాలను, అధికార దుర్వినియోగాన్ని బయట పెట్టి, అవినీతి చర్యలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత , అధికారం, హక్కు ప్రచార సాధనాలమీద ఉంది . దీనిని కాదానడానికి వీలులేదు . ఎంఎన్‌ఆర్ కాలేజ్‌లో జరుగుతున్న అవినీతిని టివి 9 బయటపెట్టడానికి ప్రయత్నం చేసింది . అంతమాత్రాన ఆ విలేఖరులను పట్టుకుని తందాము, దౌర్జన్యం చేద్దాము, గూండాగిరీ చేద్దాము అని ఏ వ్యక్తులైనా అనుకునే ఆలోచన ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం . ఈ రకమైన ఆలోచనలను మొగ్గలోనే తుంచివేయాలి . అందుకు అవకాశం వచ్చింది . ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అక్రమాల గురించి వెలుగులోకి తెస్తున్న సంస్థలను ఈ జివో 938 ద్వారా అణచివేయాలని చూస్తున్నారు .

ఛైర్మన్ ః మీరు ఈ స్టేట్‌మెంట్‌కు సంబంధించి మాట్లాడాలనుకుంటే మాట్లాడండి .

శ్రీ జి. కిషన్ రెడ్డి ః సార్, ప్రభుత్వం గానీ, ప్రైవేటు సంస్థలు గానీ ఎవరు పత్రికల మీద దాడి చేసినా, వారి విషయంలో ప్రజలు గుర్తిస్తున్నారు . ఈ రకమైన దాడి ఇదొక్కటే కాదు . మీడియా చాలా చురుకుగా, రెస్పాన్సిబిలిటీతో ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్నది . ఎక్కడ పొరబాటు జరిగినా ఏ వ్యక్తి పొరబాటు చేసినా, ఎక్కడ అవినీతి జరిగినా మీడియా వేయి కళ్లతో గమనిస్తున్నది . ఆ విషయం రాజకీయపార్టీలు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది . అదే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వేతర సంస్థలు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది . రాజకీయ పార్టీలు చేయలేని కొన్ని పనులను, మీడియా చాలా బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తున్న పరిస్థితిలో ఈ రకమైన దాడులు అణచివేయాల్సిన అవసరం ఉంది . అన్ని ప్రజాస్వామ్య సంస్థలు ఖండించాల్సిన అవసరం ఉంది . వారికి ఉన్న హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉన్నది, ఈ అసెంబ్లీపైన ఉన్నదని మీద్వారా ప్రభుత్వానికి, ప్రజాస్వామ్య వాదులకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ పి . శశిధర రెడ్డి ః స్పీకర్ సర్, హోంమినిస్టరుగారి స్టేట్‌మెంట్ లో ఈ సభలో కొంతమంది ఏకీభవించినట్లు గానీ , కొంతమంది సంతృప్తి చెందినట్లుగాను, చెందనట్లుగాను ఉంది . ప్రధానంగా ప్రజాసమస్యలు, సామాజికంగా అవినీతి, అక్రమాలను అరికట్టడంలో అగ్రభాగాన ఉన్న టివి 9 బృందంపైన వారు ఎంఎన్‌ఆర్ కాలేజ్‌కు వెళ్లినపుడు అక్రమంగా, అన్యాయంగా, అధర్మంగా దాడిచేయడం, దానికి హోంమినిస్టరుగారు సమగ్ర విచారణ జరిపిస్తామని అన్నారు . డి ఐ జి స్థాయి వ్యక్తిని అక్కడకు పంపడం, పంపినపుడు కొన్ని విషయాలు బయటకు వచ్చాయి . ఆ విషయాలు సభకు తెలియజేయాలి . ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వాళ్లు వచ్చినపుడు అది ఒక ప్రైవేటు కాలేజ్ . ప్రోటోకల్ అవసరం లేదు . డిఎస్‌పి, సి ఐ, ఎస్ ఐ, పోలీసు కానిస్టేబుల్స్ మరి ఒక రోజు ముందు ఎస్‌టివో గానీ , లేకపోతే ఇసేవా కేంద్రం ద్వారా గానీ డబ్బులు చెల్లించి పెయిడ్ సెక్యూరిటీ కావాలని అడిగారా ? ఈ విషయం మినిస్టరుగారు స్పష్టం చేయాలి . ఇందులో మెడికల్ అండ్ హెల్త్ మినిస్టరుగారు, ఇందులో శిఖం భూమిని ఆక్రమించుకుని దాదాపుగా 6 ఎకరాలు భూమి ఆక్రమించుకున్న విషయం సభకు తెలుసా ?

ఇది రెవిన్యూ మినిస్టరుగారు చెప్పాలి . ఈ ముగ్గురు మంత్రులకు సంబంధించిన విషయం వారు చెప్పాలి .

మ.1.10

అధ్యక్షా, చివరిగా మీ ద్వారా నేను మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్ గారిని ఒకటి కోరుతున్నాను. అసలు దీనికి గుర్తింపు ఏ విధంగా ఇచ్చారు ? ఆ కళాశాల గుర్తింపును రద్దు చేసే విధంగా ఒక తీర్మానం చేయాలని కోరుతున్నాను. ప్రతి విద్యార్థి దగ్గరా వారు రు.10 లక్షల చొప్పున వసూలు చేస్తున్నారు. వారి గూండాల ద్వారా వసూలు చేస్తున్నారు. గుర్తింపుకు సంబంధించిన విషయాలను కూడా వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి గారు చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.జానా రెడ్డి : అధ్యక్షా, జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలను చెప్పడం జరిగింది. దానికి సంబంధించి అక్కడ తప్పు జరిగిన విషయాన్ని గమనించి, కేసు రిజిస్టర్ చేసి ఇన్వెస్టిగేషన్ చేయడం జరుగుతోంది. అంత కంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే, కేసును చాలా సీరియస్‌గా దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ తరువాత పత్రికా స్వేచ్ఛే కాదు, పౌరల స్వేచ్ఛను కాపాడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీదా, చట్టం మీదా వుంది. అందుకని ఆ పత్రికా స్వేచ్ఛను, పౌరుల స్వేచ్ఛనూ కాపాడతామని ఈ సభకు హామీ ఇస్తున్నాను.

గౌరవ సభ్యులు కొందరు మాట్లాడుతూ, ఈ శాఖకు సంబంధించని అంశాలను గురించి కూడా చెప్పారు. నేను మాత్రం శాంతిభద్రతలకు పరిమితమవుతున్నాను. మిగతా అంశాలకు సంబంధించి, ఆయా శాఖల మంత్రులు గమనించి, ఎప్పుడు ఏ విధంగా చర్యలు తీసుకోవాలనేది ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కిషన్ రెడ్డి గారు ఒక విషయం చెప్పారు. పార్టీలకు సంబంధం లేని కొందరు వ్యక్తులు చేస్తున్నారని చెప్పారు. పార్టీలు, పార్టీల ద్వారా వచ్చిన ప్రభుత్వమే మొత్తానికి మొత్తంగా చేయాలనే బాధ్యత వున్నది. అందువల్ల మనకు మనం ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం వుంది. అందుకని ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ, పరస్పరం గౌరవించుకుంటూ, ఎవరి పాత్ర వారు నిర్వహించుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వం బాధ్యత వహించి తన పాత్రను తాను నిర్వహిస్తుందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

## ఉన్నత విద్యాశాఖా మంత్రి వివరణ

## ఇంటర్మీడియెట్ విద్యార్థులలో కొందరికి హాల్ టికెట్లు ఇవ్వడానికి నిరాకరించడం గురించి

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ఉదయం గౌరవ ప్రతిపక్ష సభ్యులు ఒక వాయిదా తీర్మానాన్ని ఇస్తూ, ఇంటర్మీడియట్ విద్యార్థులలో కొందరికి హాల్ టికెట్లు ఇవ్వడం నిరాకరించడం జరిగిందని చెప్పారు. దాని మీద నేను ఈ వివరణనిస్తున్నాను.

ఇంటర్మీడియట్ బోర్డు రెగ్యులేషన్స్ ప్రకారం 75 శాతం అటెండెన్స్ వుంటేనే పరీక్షలకు అలౌ చేయడం జరుగుతుంది. ఏమైనా ప్రత్యేకమైన పరిస్థితులలో, ప్రత్యేకమైన కారణాలు వున్నపుడు, ఆ విద్యార్థుల అటెండెన్స్

తక్కువగా వున్నపుడు, 15 శాతం ప్రిన్సిపాల్స్ డిస్క్రెషన్ మీద 60 శాతం అటెండెన్స్ వున్నపుడు కూడా పరీక్షలకు అలౌ చేసే అధికారం బోర్డు రెగ్యులేషన్స్‌లో వుంది. దానికి సంబంధించి ఫస్ట్ ఇయర్‌లో 4,275 మంది, సెకండ్ ఇయర్‌లో 4,117 మంది విద్యార్థులు 60 శాతం కంటే తక్కువ అటెండెన్స్ కలిగి వుండడం వల్ల వారికి హాల్ టిక్కెట్లను నిరాకరించడం జరిగింది. దీని మీద బోర్డులో మళ్లీ 2వ తారీఖున ఒక మీటింగు పెట్టుకుని, రెవ్యూ చేసుకుని, ఎవరైతే విద్యార్థులు 60 శాతం కంటే అటెండెన్స్ తక్కువగా కలిగి వున్నారో, వారికి స్పెషల్‌గా సమ్మర్ కోచింగ్ క్లాసెస్ కండక్ట్ చేయాలని నిర్ణయించడం జరిగింది.

ఈ సమ్మర్ కోచింగ్ క్లాసులలో నూటికి నూరు శాతం అటెండెన్స్ వుండేటట్లయితే వారికి ఎటువంటి అపరాధ రుసుమూ లేకుండా సప్లిమెంటరీ ఎగ్జామ్స్‌కు పర్మిషన్స్ ఇచ్చి, వారికి ఎగ్జామ్స్ కండక్ట్ చేయడం జరుగుతుందని చెప్పడం జరుగుతుంది. లేనట్లయితే రు.500 ఫైన్ కట్టించుకుని, ఆర్ట్స్ విభాగం విద్యార్థులకు ఈ పరీక్షలకు అనుమతినివ్వడం జరుగుతుంది. అట్టి విద్యార్థులు గవర్నమెంట్ కాలేజీలలో చదువుకున్నప్పటికీ, వారు ప్రైవేటు విద్యార్థులుగానే పరీక్షలకు హాజరు కావలసి వుంటుంది. ఈ రకమైన రెండు ఆప్షన్స్‌ను విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.

ఇది ఈ సంవతసరం పెట్టింది కాదు. 1972వ సంవత్సరంలో ఇంటర్మీడియట్ బోర్డు ఏర్పడినప్పటి నుంచీ ఈ రూల్స్ వున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచీ ఈ రూల్స్‌ను అమలు చేయకపోవడం వల్ల ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులందరికీ అటెండెన్స్ తక్కువగా వుండడం వల్ల రిజల్ట్స్ పడిపోయి, 29, 21 శాతానికి దిగజారిపోయిన పరిస్థితులలో ప్రభుత్వం ఉత్తీర్ణతా ఫలితాలను రెవ్యూ చేయడం జరిగింది. 2005వ సంవత్సరంలో ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 21.65 శాతం మంది, సెకండ్ ఇయర్ విదార్థులు 29.94 శాతం మంది పాస్ అవడం జరిగింది. అప్పుడు ఈ అటెండెన్స్‌ను పరిగణనలోకి తీసుకోలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, 2005వ సంవత్సరంలో ఫలితాలు ఈ రకంగా వచ్చాయి, ఇంప్రూవ్ చేయాలని అనుకున్నపుడు, ముఖ్యమంత్రి గారి ఆదేశాలకు అనుగుణంగా, అన్ని రకాల ఇంప్రూవ్‌మెంట్ చర్యలలో భాగంగా ఫస్ట్ ఇయర్‌లో అటెండెన్స్ పరంగా కూడా చర్యలు తీసుకోవడం జరిగింది.

అటెండెన్స్ పై చర్యలు తీసుకున్న నేపద్యంలో ఫస్ట్ ఇయర్‌లో 42.4 శాతం, అంటే దాదాపు 23.59 శాతం అధికంగా ఫలితాలను సాధించడం జరిగింది. సెకండ్ ఇయర్‌లో 45.75 శాతం అంటే, అంతకు ముందు సంవత్సరం సాధించిన ఫలితాల కంటే 15.81 శాతం ఎక్కువగా ఫలితాలను సాధించడం జరిగింది. ప్రభుత్వం గత సంవత్సరం కూడా ఇటువంటి చర్యలనే తీసుకోవడం జరిగింది, అప్పుడు గౌరవ సభ్యులెవరూ మాట్లాడ లేదు. గత సంవత్సరం 10000 మంది విద్యార్థులపై అటెండెన్స్‌కు సంబంధించి చర్యలు తీసుకోవడం జరిగింది. విద్యార్థులకు కూడా చెప్పడం జరిగింది. మీరందరూ బాగా చదువుకోవాలని, మీ యొక్క విద్యా ప్రమాణాలు పెరగాలనే ఉద్దేశ్యంతోనూ, డిసిప్లైన్‌ను అమలు చేయాలనే ఉద్దేశ్యంతోనూ ఈ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందని అటు విద్యార్థులకూ, ఇటు వారి తల్లితండ్రులకూ చెప్పడం జరిగింది. మొట్టమొదటి నుంచీ ఈ విషయంలో విద్యార్థులలో అవేర్‌నెస్ కల్పిస్తూ, నోటీసు బోర్డులో ఫలానా విద్యార్థులు ఇన్ని రోజులు ఆబ్సెంట్ అయ్యారని డిస్‌ప్లే చేయడం, వారి తల్లితండ్రులకు మీ పిల్లలు ఇన్ని రోజులు ఆబ్సెంట్ అయ్యారని, అతని/ఆమె అటెండెన్స్‌ను మెరుగు పరుచుకోని పరిస్థితులలో ఎగ్జామ్స్‌కు వెళ్లడానికి అవకాశం వుండకపోవచ్చును కాబట్టి దయచేసి ఆ విద్యార్థులు క్లాసులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వ్రాత పూర్వకంగా ఉత్తరాలు వ్రాయడం జరిగింది.

కాలేజీలలో ఎప్పటికప్పుడు పేరెంట్స్ మీటింగ్ పెట్టినప్పటికీ, విద్యార్థుల తల్లితండ్రులు రావడం లేదు. ఆ వచ్చిన నలుగురైదుగురికీ కూడా మేము ఫలానా చర్యలు తీసుకుంటున్నాము, రిజల్ట్స్ ఇంప్రూవ్‌మెంట్ కోసం అనేకమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పడం జరుగుతోంది. గవర్నమెంట్ కాలేజీలలో ఎంసెట్ కోచింగ్ కాని, ఇంగ్లీష్ కోచింగ్ కాని, పర్సనాలిటీ డవలప్‌మెంట్ టెస్ట్ కాని, ఇంటర్మీడియట్‌లో ఇంప్రూవ్‌మెంట్‌లో భాగంగా తీసుకోవడం జరుగుతోంది.

దయచేసి నేను మనవి చేస్తున్నాను. ఎవరైనా స్టూడెంట్స్ 60 శాతం కంటే తక్కువగా అటెండెన్స్ కలిగి వున్నపుడు వారిని ఎగ్జామ్స్‌కు పర్మిట్ చేయడం జరగదని సభ్యులకు మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులకు చేసే ఇంకొక సూచన ఏమిటంటే, వారి దగ్గరకు ఎవరైనా విద్యార్థులు వస్తే, 60 శాతం అటెండెన్స్ తప్పనిసరిగా వుండాలని చెప్పండి. దానిని మార్చే ఉద్దేశ్యం లేదు. స్టూడెంట్స్‌ను దిగజార్చే పరిస్థితులలో ప్రభుత్వం లేదు. ప్రభుత్వం ఈ చర్యలను కొనసాగించడానికి నిర్ణయం తీసుకున్నది. అందుకు అనుగుణంగా సభ్యులందరూ సహకరించాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఈ రోజు మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి, చాలా ప్రశాంతంగా ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. రు.500 అపరాధ రుసుము చెల్లించే విద్యార్థులకు సంబంధించిన వివరాలు మనకు మొత్తం అన్ని జిల్లాల నుంచీ రాలేదు, కేవలం 3 జిల్లాల నుంచి మాత్రమే వచ్చింది. మిగతా జిల్లాలకు సంబంధించిన సమాచారం సాయంత్రానికి వస్తుంది. కనీసం 50 శాతం మంది విద్యార్థులు రు.500 కట్టి ఈ అవకాశాన్ని అవైల్ చేసుకుంటారని ఆశిస్తున్నాను.
మ.1.20

బ్యాలెన్స్ 50 శాతం మంది విద్యార్థులు రేపు సమ్మర్‌లో పెట్టే కోచింగ్ క్లాసెస్‌కు అటెండ్ అయితే, వారు రు.500 కట్టే పరిస్థితి వుండదు. వారు రెగ్యులర్ స్టూడెంట్స్‌గా తరువాత సంవత్సరం చదివే అవకాశం వుంటుంది కాబట్టి ఈ రెండు ఆప్షన్స్‌లో విద్యార్థులు ఏ ఆప్షన్స్‌ను తీసుకున్నా వారిచే ఎగ్జామ్ వ్రాయించడానికి అన్ని రకాల చర్యలూ తీసుకోవడం జరుగుతుంది, ఆ రోజుకు ఆ రోజు కట్టినా హాల్ టికెట్లు ఇచ్చేందుకు అన్ని రకాల చర్యలూ తీసుకొనేందుకు గాను ప్రిన్సిపాల్స్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ఈ రోజు పరీక్షలు చాలా ప్రశాంతంగా జరుగుతున్నాయి. రేపు సెకండ్ ఇయర్ పరీక్షలు స్టార్ట్ కాబోతున్నాయి. స్టూడెంట్స్ అందరూ అర్థం చేసుకునే విధంగా ఇక్కడ నుంచి ఒక మెసేజ్ పంపిస్తే, వారందరూ అర్థం చేసుకునే పరిస్థితి వస్తుంది కాబట్టి తప్పకుండా మంచి సజెషన్స్ ఇస్తే ఈ ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా వుందని గౌరవ సభ్యులకు మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు పాపం అధికారులు వ్రాసి ఇచ్చింది ఇక్కడ చదివారు తప్ప వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకున్నట్లుగా లేదు. మనం సంక్షేమ రాజ్యంలో వున్నాము. అటువంటి సంక్షేమాన్ని వదిలి పెట్టేసి ప్రపంచ బ్యాంకు మెప్పు కోసమో, ఎక్స్‌టర్నల్ ఎయిడ్ ఇచ్చే బ్యాంకుల కోసమో ప్రైవేటు వారిని ఎంకరేజ్ చేసి మనకున్న గవర్నమెంట్ కాలేజీలను క్లోజ్ చేయడానికి వారికి ఊడిగం చేసే విధంగా కనపడుతోంది తప్ప మరొకటి కాదు.

ఇక్కడ 5000 మందా, 8000 మందా అన్నది కాదు. 1972లోనే ఈ రూల్స్ తయారయ్యాయని అంటున్నారు. మరి అటువంటపుడు విజన్ 2020 ఏమైంది, హరిత విప్లవాలు ఏమైనాయి ? నేను అడిగేది, మనం నాలెడ్జ్ సొసైటీలను పెట్టుకున్నపుడు కూడా ఇంత ఆందోళనలు రాలేదే ? అటువంటపుడు ఏ నాలెడ్జ్ కోసం చేస్తున్నారు ఇది ? ప్రభుత్వ కాలేజీలను మూసివేయాలి, ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలకు ఊడిగం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇదంతా చేస్తున్నారు. గవర్నమెంట్ కాలేజీలలో లెక్చరర్లు వున్నారా ? అక్కడ కనీస వసతులు వున్నాయా ? వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలో కాని, ఉత్తరాంధ్ర ప్రాంతంలో కాని, దిక్కు తోచని పరిస్థితులు వున్నాయి.

ఇప్పుడు మాత్రం వేసవిలో చదువులు చెబుతారట. హాల్ టిక్కెట్లు తీసుకున్న వారికందరికీ చల్లని ఎయిర్‌కూలర్స్ పెట్టి చదువు చెప్పేస్తారా ? కాంట్రాక్ట్ లెక్చరర్లకు నౌకరీ రాలేదు, వారు ఉద్యోగం లేకుండా పోయారు. ఇక మంత్రి గారూ, చక్రపాణి గారూ ఇద్దరూ పోయి చదువు చెప్పాలి. సమ్మర్‌లో స్పెషల్ క్లాసెస్ చెప్పడానికి మీకున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమిటి ? కూట్లో రాయి తీయలేని వాడు ఏట్లో రాయి పట్టుకుని వేలాడాడట. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు పరీక్షలకు నిరాకరించబడుతున్నారు. ఫీజులు కట్టిన వారికి హాల్ టిక్కెట్లు ఇవ్వమని మేము అడుగుతున్నాము. మీరు అక్టోబరులో కట్టమని అంటున్నారు. ఏ ధైర్యంతో ఆ విధంగా అంటున్నారో అర్థం కావడం లేదు.

ఉస్మానియా యూనివర్సిటీలో ఇదే పరిస్థితి తయారైనపుడు, హై కోర్టు ముందర ఎగ్జామ్ వ్రాయనివ్వండని ఇన్‌టెరిమ్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. మీరు ఫీజు కట్టించుకున్నారు. ఇప్పుడు నిరాకరించబడిన వారు పెద్దల పిల్లలు కాదు, ఎస్.సి, ఎస్.టి., బి.సి., వర్గాలు, పేదలకు సంబంధించిన పిల్లలు. మీరు వారిని పరీక్షలు వ్రాయనివ్వరు. మన విద్యా విధానం మీద అధికారులకు ఆలోచన వుందా ? అధ్యయనం చేసి చెప్పారా, పరిశీలన చేసి చెప్పారా ? మరి చట్టాలను చేసారా ? చట్టాలను చేయడానికి చాత కాలేదు, అధ్యయనం చేయడానికి చేత కాలేదు. ఎం.ఎన్.ఆర్. కాలేజీలో పేషెంట్స్ లేరు. అక్కడ డాక్టర్లను తయారు చేసేస్తుంటే ఆ విషయాలను బయట పెట్టేందుకు వెళ్లిన వారిపై దౌర్జన్యం చేస్తే దిక్కు లేదు. ఉన్న వారికి ఒక రూల్, లేని వారికి ఒక రూల్. ఫస్ట్ ఇయర్ కాని, సెకండ్ ఇయర్ కాని, ఫీజు కట్టిన వారిని ఎగ్జామ్‌కు అలౌ చేయండి. సెకండ్ ఇయర్ వారిని అలౌ చేస్తామని మంత్రిగారే ఒప్పుకున్నారు. మంత్రి గారు ఒప్పుకున్నా అధికారుల వద్దకు వెళితే అది ఉత్తగా మారుతుందని అన్నాను, అదే జరిగింది.

సెకండ్ ఇయర్ విద్యార్థులకు సంబంధించి, ప్రైవేటుగా చదువుకునే వారికి స్కాలర్‌షిప్ ఇచ్చే అవకాశము లేదు కాబట్టి మొత్తానికి మొత్తంగా గవర్నమెంట్ నుంచి స్కాలర్ షిప్ ఇచ్చి, రెగ్యులర్ విద్యార్థులుగా వారిని పరీక్ష వ్రాయనివ్వండి. ఇక ఫస్ట్ ఇయర్ విద్యార్థుల విషయానికొస్తే, మీరే కాదు, మేము కూడా వారికి చెబుతాము, మీ అటెండెన్స్ శాతం బాగుండాలి, ఎడ్యుకేషన్ బాగుండాలి అని మేమే చెబుతాము. ఇక ఉత్తరాలు వ్రాస్తారట. నియోజక వర్గాల స్థాయిలో, మీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి, ఓరియంటేన్‌కు సంబంధించి మీ విధానాలు సిగ్గు పడే విధంగా వున్నాయి. అధికారులు మిమ్మల్ని, మమ్మల్ని మోసం చేస్తున్నారు, దళిత, పేద వర్గాల విద్యార్థులను నాశనం చేస్తున్నారు. అందువల్ల దయచేసి విద్యార్థులను ఎగ్జామ్స్‌కు అలౌ చేయమని కోరుతున్నాను.

శ్రీ ఇ.రాజేందర్(కమలాపూర్) : అధ్యక్షా, మంత్రి గారు చెప్పే ఉద్దేశ్యాన్ని తప్పకుండా మేము హర్షిస్తాము. మీరు 1972 నుంచీ ఇప్పటివరకూ అదే రూల్స్ వున్నాయి, వాటినే మేము అమలు చేస్తున్నామని అన్నారు. అది బాగానే వుంది. ఎడ్యుకేషన్‌ను నిజంగా సంస్కరించాలి. కాని గ్రామీణ ప్రాంతాలలో వుండే విద్యార్థినీ విద్యార్థులకు చదువు అందించాలనే కాన్‌సెప్ట్‌కు తప్పకుండా కట్టుబడి వుంటాము, తప్పకుండా మేము దానిని హర్షిస్తాము. కాని ఎంత దుర్మార్గం జరుగుతున్నదంటే, 30 శాతం మంది విద్యార్థులను ఎగ్జామ్ ఫీజు కట్టనీయలేదు. మీరు ప్రిన్సిపాల్స్ మీదా, లెక్చరర్ల మీదా టార్గెట్లు పెడితే, రిజల్ట్స్ సక్రమంగా రాకపోతే వారి మీద చర్య తీసుకునే అవకాశం వుంది కాబట్టి, విద్యార్థులందరినీ ఫీజులు కట్ట నివ్వకుండా ఎలిమినేట్ చేస్తున్నారు.

ఇక రెండోది, అక్టోబరులో ఫీజు కట్టించుకుంటామని చెబుతున్నారు. అప్పటికే 60 నుంచి 75 శాతం మధ్యనున్న వారి దగ్గరే కట్టించుకున్నారు. మీరు సౌకర్యాల గురించి ఎప్పుడైనా పట్టించుకున్నారా ? దీనికి ఇంకొక లింక్ బస్ సౌకర్యం. ఎక్కడా కాలేజ్ టైమ్‌కు బస్సు నడిపిన సందర్భాలు లేవు. ఈ సబ్జక్ట్ వారికి సంబంధం లేకపోవచ్చును కాని, వాస్తవంగా, 5 నిమిషాలు ఆలస్యమైనా కాని బయట నిలబెట్టి గార్డెన్ వర్క్ చేయించిన దుర్మార్గం ఇంకా కొనసాగుతూనే వుంది.

ఒక పీరియడ్‌కు రాకపోయినా, ఆ రోజు అటెండెన్స్ లేకుండా ఆబ్సెంట్ వేసిన సందర్భాలు చాలా వున్నాయి. ఈ రోజు హాస్టల్ సౌకర్యాలు లేవు, బస్ సౌకర్యాలు లేవు, టీచర్లు లేరు, లాబ్స్ లేవు, రూమ్స్ లేవు. మీకు నిజంగా చిత్తశుద్ధి వుంటే, సౌకర్యాలు కల్పించి, ఈ చర్యలను తీసుకోండి. అప్పుడు మేము కూడా సపోర్ట్ చేస్తాము. రేపు రాబోయే కాలంలో అణగారిన వర్గాల విద్యార్థులకు మొత్తం ఎడ్యుకేషన్‌ను దూరం చేసే కుట్రలో భాగమే తప్ప ఇది మరొకటి కాదు. ఎక్కడైతే కాలేజ్ లేదో, అక్కడ లెక్చరర్లను ఇవ్వరు, ఎక్కడైతే విద్యార్థులు లేరో, అక్కడ రూమ్స్ ఇచ్చే అవకాశం లేదు. ప్రభుత్వ కళాశాలలను మూసివేసే భాగమే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. మేము బేషరతుగా డిమాండ్ చేస్తున్నాము.
మ.1.30

మేము టి.ఆర్.ఎస్ తరపున బేషరతుగా డిమాండ్ చేసేదేమంటే, ఒకటవ సంవత్సరం, రెండవ సంవత్సరంలో ఈసారి ఆల్‌రెడి 35 మంది విద్యా ర్థులు ఫీజులు కట్టలేకపోయారు, కనీసం కట్టినవారికయినా బేషరతుగా పరీక్ష నిర్వహించాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. దీనితోబాటు ఇంతకుముందు డిబేట్‌లో పాల్గొన్నప్పుడు చెప్పాము. వారంటున్నారు, ఎక్కడా ఉత్తరాలు పంపించలేదు, ఎక్కడ పేరెంట్స్‌మీటింగ్ పెట్టలేదు, అవన్నీ బోగస్, ఒకవేళ దీనిని అమలుచేయాలని ప్రయత్నం చేస్తే తప్పకుండా ప్రజాప్రతినిధులను ఇన్‌వాల్వ్ చేయండని కోరుతున్నాను. ఎడ్జ్యుకేట్ చేయండని అంటున్నాను. గ్రాడ్జ్యు ల్‌గా చర్యలు తీసుకోమనండి. ఒక్కసారి విద్యార్థులను చదువుకు దూరం చేయడం మంచిది కాదు. ఇప్పటికే రూరల్ ఏరియాలలో చూస్తే విద్యకు దూరమవుతున్నారు. ఈ సందర్భంలో మనం ప్రభుత్వపరంగా ఇలా దూరం చేయడం మంచి పద్ధతి కాదు. తప్పకుండా ఈ రోజు బేషరతుగా పరీక్ష వ్రాసే ఆస్కారం కలిగించాలని తమద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: మంత్రిగారి సమాధానం వింటూ ఉంటే, కొంత ఆశ్చర్యం, ఆవేదన కలుగుతున్నాయి. సమస్య ఏమంటే, 1972లో ఇంటర్మీడియట్ బోర్డ్ రూల్స్ వస్తే, వాటిని గాలికి వదిలారు. ఇప్పటివరకూ పట్టించుకోలేదు. గత సంవత్సరం నుండి పట్టించుకుంటున్నామన్నారు. కనీసం శాసనసభ్యులకు

ఇలా ఉంది, మేము అమలుచేయబోతున్నామని సమాచారం ఇచ్చిన పాపాన పోలేదు. ప్రాథమిక విద్యకు సంబంధించి సర్వ శిక్షా అభియాన్, ఇతర అంశాల మీద ఉత్తరాలు వస్తున్నాయి. వేరే వాటి గురించి ఉత్తరాలు వస్తున్నాయి. కానీ ఉన్నత విద్యకు సంబంధించి చూస్తే, శాసనసభ్యులంటే వారికి పట్టింపు లేదా? తెలియడం లేదు.

CHAIRMAN: Definitely, it is a good point.

శ్రీ చాడా వెంకటరెడ్డి : పదవ తరగతి తరువాత విద్యార్థులంతా 63.47 శాతం డ్రాపవుట్స్అవుతున్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎస్.సి., ఎస్.టి., బి.సి, బలహీనవర్గాల వారు, మైనారిటీలు డ్రాపవుట్స్ అవుతున్నారు. ఉన్నత విద్య అంతా కార్పొరేట్ రంగం చేతుల్లోకి పోయింది. మొన్ననె బడ్జట్లో చెప్పాము. విద్యార్థులకు సంబంధించి ప్రమాణాలు కావలసినదే. ప్రమాణాలు పెరగవలసినదే. దానిని వ్యతిరేకించడం లేదు. ఎక్కడ పెంచుతారో? ఇప్పుడు మన దగ్గర ఎంతో మంది రెగ్యులర్ లెక్చరర్స్ ఉన్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్ జూలైలో వస్తారు, ఫిబ్రవరిలోవెళతారు. విద్యా విధానం లోపభూయిష్టంగా తప్పులు తడకలు పెట్టుకొని ప్రమాణాలు పెంచుతామని గొప్పలు చెబితే ఎలా?వారిలో మానసిక పరివర్తన తీసుకురావడానికి, ఆలోచించడానికి ప్రయత్నం చేస్తున్నారా? ఏమి చేశారనేది చూడాలి. అదంతా లేకుండా ఒకేసారి 10,000 మందిని పరీక్ష వ్రాయకుండా చేశాము, మీరు అప్పుడు ఏమీ చేయలేదు. నిమ్మకు నీరెత్తకుండా ఉన్నారు. చడి చప్పుడు లేకుండా ఉన్నారు. ఇప్పుడు 8,000 మంది ఉన్నారు. 2,000 మంది తక్కువగా ఉన్నారు, ఇప్పుడు మాట్లాడుతున్నారు అంటే ఎలా? ఎంతో మంది సమస్య . కాబట్టి 8,000 మంది జీవితాలు బయట పడతాయి. వారు బలి అవుతారు. కాబట్టి వారు డ్రాపవుట్ అవుతున్నారు. ఇటువంటి దశలో వారి జీవితాలకు సంబంధించి ఆలోచించాలి. అక్టోబరులో ఫీజు కట్టించుకున్నారు. ఫస్ట్, సెకండ్ ఇయర్ వారికి కట్టించుకున్నారు. వారికి సంబంధించి కష్టనష్టాలు లేవు. చట్టాలన్నీ వారు ఉన్నవారి చుట్టాలుగా మార్చారు. 1972 నుండి తిలోదకాలు ఇచ్చారు. ఇప్పుడు అమలుచేశారంటే, కనీసం శాసనసభ్యులను పరిగణనలోకి తీసుకోలేదు. మా దృష్టికి తీసుకురాలేదు. ఇంతకుముందే ఫీజులు తీసుకున్నారు. తప్పకుండా అక్టోబరులో ఫీజులు కట్టించుకున్న వారిని పరీక్షకు కూర్చోనివ్వమనండి. సెకండ్ ఇయర్కి అవకాశం ఇప్పించమనండి. మొదటి సంవత్సరంలో బాగా అటెండెన్స్ పెంచుకోవలసిందిగా చెబుతాము. అలాగే సెకండ్ ఇయర్కి సంబంధించి ఆలోచన చేయాలని కోరుతున్నాను. లేకుంటే వారు బజారుపాలవుతారు. వేసవి కాలంలో పెట్టిన ప్రాక్టికల్స్ హాజరు కావడానికి ప్రయత్నం చేయమనండి. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా వారిని బజారుపాలు చేయకుండా ఉండాలని కోరుతున్నాను. వారికి అన్యాయం చేస్తే సహించమని తమకు తెలియచేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, this issue was raised by our Party. An Adjournment Motion was given in this regard. The question, here, is that what would be the future of those more than 10,000 students who are denied hall-tickets and would not be able to write their examinations. The Hon'ble Minister has quoted rules and regulations of 1972. Yes, Sir. There is a rule and a regulation. Attendance is must and it is compulsory. There is no dispute in that regard. Sir, the Hon'ble Minister has, also, said that to improve the standard of teaching and to improve the standard of education in junior colleges this decision has been taken. The question which arises is that will only the attendance improve the standard of education in these junior colleges? The Hon'ble Minister is quoting and saying that in 1972 all G.Os are issued and this was very clearly mentioned. In 1972 this rule was existing. There are many rules which are also existing. Is the Government serious of implementing all those rules and regulations? I

would like to state that on 13.6.2006 the Commissioner of Intermediate Education has issued an order. In that guidelines of monitoring the academic activities are there. In that it is said that close tracking and monitoring of students by the institute and planning of academic activities are there. Supervision, evaluation of house examination results, quarterly evaluation, proforma of lecturer-wise performance etc., are there. Direct interaction of students with principal and handling strict teaching are there. Such a big booklet is there which employs so many things. The question arises is that will the attendance improve the standard of education? What is the standard of education? Proper infrastructure is there? In these guidelines which are issued it is also said that toilets of class-rooms and the premises should be clean. The class-rooms are cleanly swept, class-room black-boards are clean, toilets should be clean and that drinking water tank should be clean. There should be watch and ward of class-rooms. So many things are there. Here, the Government is not serious about the issues like teaching staff which need to be addressed immediately. I have mentioned in this House. I have raised during Zero-Hour stating that 11 Junior Colleges of Urdu medium have been closed. The law says that each Section should have 30 students in subjects like Arts and 40 students in Science. What has happened? There is no teaching staff. Parallel classes have to be conducted. G.O. Ms. No. 473 was issued. Was that implemented? Parallel classes are not being conducted. On contract basis teachers are not appointed. How can the standards will improve? Now, the Hon'ble Minister is saying that out of 20,000 students 10,000 students have paid a fine of Rs. 500/- and that they can write examinations. But, they will not be treated as Government College students. They would be treated as private students and when they are treated as private students these 10,000 students would be losing their scholarships. The S.C, S.T. B.C and Minority students studying in Government Colleges get scholarships. The moment they become private students they are denied scholarships. Who would be held responsible? The Hon'ble Minister says that for the second year the scholarships would not be there. No, Sir. The scholarships are disbursed only after the completion of the academic year. The second year students would be given the scholarships now. How can this be? 10,000 students are losing their academic year. When a student is falling short of attendance why, in the first instance, the examination fee was collected? If the examination fee was collected the college authorities or the Government should have stated clearly that the students with less than 40% attendance would not be entitled to pay their examination fees. When the money has to come they collect it left and right from all the students. Whether it was 0% attendance student or 50% attendance student they collected money. Now, they say that only students with 60% attendance would be allowed to write examination. Then why did you collect the fees? You should not have collected the fees when the attendance was less. Secondly if the attendance is less you should have conducted extra classes. You should conducted extra classes and compensated that loss. Now, the Hon'ble Minister says that they will have extra classes in the months of March, April and May and they allow supplementary examination. Yes, Sir, He might attend class for supplementary examination. Then what would come on the certificate? A compartmental pass will come on the certificate. Who would be responsible for that? The career will go. The drop-out level will go high. These are the important issues which need to be addressed by the Government. On behalf of my Party I request the Government through you to please relax and give the hall-tickets from whom the examination fees was collected. The Government is saying that there are extra classes in the summer. In the hot summer a village student has to walk 4 KM to go to the college. How can he go? Even one student has to go 10 KM or 20 KM. Yes. The rule should be implemented. But, please give relaxation for this year and save the future of the 20,000 students. The drop-out level in Andhra Pradesh is increasing. I have all the details. I do not have time. I have the vacancy position of all the institutions. I request that kindly 10% grace attendance may be given and let the students write the examination. For the next academic year you enforce the rules and regulations strictly. Bring some proper awareness so that the students enroll themselves

more and also go to the colleges. Sir, through you, I request that all the students whose hall-tickets are denied should be given their hall-tickets immediately.

మ.1.40

శ్రీ జి.కిషన్‌రెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వ కాలేజీల్లో పేద ప్రజలు, దళితులు, బలహీన వర్గాలు, రైతు కుటుంబాలు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారు వెళ్లి చదువుకొంటుంటారు. వీరికి ప్రోత్సాహం కల్పించాల్సి ఉంటుంది. విద్యార్థుల పర్సంటేజీ గురించి మాట్లాడుతున్నారు ఇది విచారకరం. ప్రైవేటు కాలేజీలతో మనం పోటీ పడే పరిస్థితి ఉందా. 70% అటెండెన్స్ లేని వారిని పరీక్షలకు హాజరుకానీయకుండా చేసి,పర్సంటేజీ పెంచుకొందామని అనుకొంటున్నారు అది సరికాదు. మనం సరైన వసతులు కల్పిస్తున్నామా. లెక్చరర్స్‌ఉన్నారా? క్లాసులు ఎన్ని జరుగుతున్నాయి, క్లాస్ రూమ్స్ సరిపడ ఉన్నాయా, ప్రాక్టికల్స్ ఎన్ని ప్లేసెస్‌లో జరుగుతున్నాయి, కాలేజీలో టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, వీటన్నిటి విషయంలో కూడా మనం చూడాల్సిన అవసరం ఉంది. పేరంట్స్ మీటింగ్ అని చెప్పారు. అసలు పేరంట్ మీటింగ్స్ జరుగుతున్నాయా, ఏ శాసనసభ్యుణ్ణి అయినా, ఆ పేరంట్స్ మిటింగ్‌కి పిలిచారా. ఏ పేరంట్స్‌నైనా మీరు పిలిచారు. అంతాబోగస్. పేరంట్ మీటింగ్స్ జరగడం లేదు. మీరు ఎమ్.ఎల్.ఏ. లను ప్రజాప్రతినిధులను ఇన్‌వాల్వ్ చేయాలి. ఈ సంవత్సరం నుండి ఈ కార్యక్రమాలు మొదలు పెట్టి, విద్యార్థుల హాజరు పర్సంటేజీ పెంచుదాము. దానికి తగ్గ విధంగా పాటుపడదాము. డైరెక్టర్ ఒక రూమ్‌లో కూర్చొంటారు, మంత్రి గారుఒక రూమ్‌లో కూర్చొంటారు. మేము పేరంట్స్ మీటింగ్‌కి ఉత్తరాలు వ్రాశాము అంటే ఎట్లా. ఎక్కడా పేరంట్స్ మీటింగ్ జరగలేదు. మా దగ్గర ఒక ప్రభుత్వ కాలేజీ ఉంది. ప్రతి 15 రోజులకు ఒక పర్యాయం నేను వెళ్లి అక్కడి పరిస్థితులను సమీక్షిస్తాను. అక్కడ క్లాస్ రూమ్స్‌ని ఊడ్చే పరిస్థితిలేదు. డ్రింకింగ్ వాటర్ సౌకర్యాలు లేవు. ఎమ్.ఎల్.ఏ. ఫండ్ నుండి నేను అక్కడ బోర్ వేయిస్తున్నాను. విద్యార్థులకు సరైన వసతులు కల్పిస్తే, వారి అటెండెన్స్ పెరగడానికి ఆస్కారం ఉంటుంది. ప్రైవేటు విద్యాసంస్థలు తెలివిగల విద్యార్థులను ఎంపికచేసుకొని వారి ద్వారా పర్సంటేజీ పెంచుకోగల్గుతోంది. పేద, దళితబడుగు బలహీన వర్గాల వారి స్థాయిలో ఉత్తీర్ణతా పర్సంటేంజీ ఉంటుందా. డ్రాపౌట్స్‌ని తగ్గించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. ఈ విధంగా పర్సంటేజీ పెట్టడం వల్ల డ్రాప్ అవుట్స్ సంఖ్య తగ్గించడానికి చూస్తున్నారు. డ్రాపవుట్స్ తగ్గించాలి. సప్లిమెంటరీ పరీక్షలకు 8వేల మందిని వ్రాయిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలి. అన్ని రంగాల్లో ఇదే రకమైన నిర్ణయాలు తీసుకోండి. లెక్చరర్స్ లేకపోతే దానిపైన యాక్షన్ తీసుకోండి. క్లాస్‌రూమ్స్‌లేకపోతే ప్రాక్టికల్స్‌జరగతపోతే దీనిపైన యాక్షన్‌తీసుకోండి. We are here to support. We are here to improve the educational standards అలా కాకుండా, ఇక్కడ కూర్చొని ఆదేశాలు ఇస్తున్నాము. మీరు ఎగ్జామినేషన్ వ్రాయనివ్వమనడం సరైన చర్య కాదు. ప్రభుత్వ కాలేజీల్లో ప్రమాణాలు తగ్గుతున్నాయి. ప్రైవేటు కాలేజీల్లో ప్రామాణాలు పెరుగుతున్నాయి. ఈ రోజు ఎగ్జామినేషన్ పార్టిసిపేషన్ అన్నది చాలా అవసరం. ఈ విషయంలో ఆలోచించాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం వారిని పరీక్షలు వ్రాయనీయండి. వచ్చే సంవత్సరం జూన్ నుండి విద్యార్థులను మోటివేట్ చేసి, వారి హాజరు శాతం పెంచండి. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులను పరీక్షలు వ్రాసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు) :- అధ్యక్షా, కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం తగ్గింది. కాబట్టి హాజరు తక్కువగా ఉన్న విద్యార్థులను పరీక్షకు హాజరు కానీయకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. విద్యార్థుల హాజరు శాతం తగ్గడానికి కల కారణాలను మీరు పరిశీలించాలి. ప్రభుత్వ నిర్లక్ష్యమే విద్యార్థుల హాజరు శాతం తగ్గడానికి కారణమని తెలియజేస్తున్నాను. ఈ రోజు కాలేజీల్లో రెగ్యులర్ లెక్చరర్స్ లేరు. ప్రిన్సిపాల్స్ లేరు. కాలేజీకి అటాచ్డ్‌గా హాస్టల్స్ లేవు. ఈ పరిస్థితుల్లో 15,20 కి.మీ. దూరం నుండి విద్యార్థులు

సరైన రవాణా సౌకర్యాలు లేకుండా ఉన్న కాలేజీలకు రావాలంటే ఏ విధంగా రాగల్గుతారు. లెక్చరర్స్‌ని కాంట్రాక్ట్ బేసిస్‌పై తీసుకోవడం వల్ల, వారికి ప్రభుత్వ ఉద్యోగమో లేక మరే ఉద్యోగమో వస్తే ఆయన కాలేజీ మానివేస్తాడు. ఈ విధంగా కాలేజీలో విద్యార్థులు కాలేజీకి వెళ్లినా చదువు చెప్పే వారు లేరని ఇంటివద్దే చదువుకోవచ్చున్న అభిప్రాయం విద్యార్థులోనూ, వారి తల్లిదండ్రుల్లోను ఉంది. నేను వాస్తవం చెపుతున్నాను. మంత్రిగార్ని వారికి సంబంధించిన అధికారులు పూర్తిగా తప్పుద్రోవ పట్టిస్తున్నారు. అధికారులు విద్యార్థులను హెచ్చరించడం జరిగిందని, అలాగే వారి తల్లిదండ్రులకు నోటీసులు పంపించామని చెపుతున్నారు. ఎక్కడ, ఎవరికి పంపించారు. ఎవ్వరికీ పంపించలేదు. అసలు ఆ విషయాన్ని పట్టించుకోలేదు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌ని అసలు హయ్యర్ ఎడ్యుకేషన్ శాఖకి సంబంధించి ప్రభుత్వం పూర్తిగా వదిలేసింది. ఈ కారణంగా,ఎస్.సి. ఎస్.టి. బి.సి. విద్యర్థులు నష్టపోతున్నారు. ప్రమాణాలతో కూడిన విద్య అందడం లేదు. లెక్చరర్లు, ప్రిన్సిపాల్స్, ల్యాబొరెటరీలు, అటాచ్డ్ హాస్టల్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఎట్లా చదువుతారు. ఈ కారణాలవల్లే హాజరు తగ్గుతోంది. విద్యార్థులను పరీక్షలకు హాజరు కానీయకపోవడం తప్పు. ఈ చర్యను ప్రభుత్వ క ప్పిపుచ్చుకోడానికి ప్రయత్నిస్తోంది. వీరిని పరీక్షలకు వెంటనే హాజరు కానీయాలి. ఈ విషయంలో సమూలమైన మార్పులురావాలి. దీనికి సంబంధించి ఎడ్యుకేషన్ మంత్రి గారు, సంబంధిత మత్రులు అధికారులు మే నెలలో సమావేశమై ఏ ఏ కారణాల వల్ల విద్యార్థుల హాజరు శాతం తగ్గుతోంది, విద్యా ప్రమాణాలను ఏ విధంగా పెంచాలి వంటి అంశాలపై చర్చించి చర్యలు గైకొనాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్ :- అధ్యక్షా, మంత్రి గారి సమాధానం పూర్తిగా బాధ్యతారాహిత్యంగా ఉంది. ఫలితాలు మెరుగుపరచడానికి అటెండెన్స్ లేని వారిని పరీక్షలను వ్రాయించడం లేదని అన్నారు. ఫలితాలు సాధించాలంటే కాలేజీల్లో మౌలిక సదుపాయాలు కల్పించిన తరువాత మనం మాట్లాడితే బాగుంటుది. ప్రొద్దున విపక్షాన్ని కూడా ఆందోళన చెందింది పరీక్షలు ప్రారంభమౌతున్నాయి, పది వేల మంది విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడం లేదు.

మ. 1.50

సంవత్సర కాలం వెనుకబడి పోతున్నారు, ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి అంటే, ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దురదృష్టకరం . మంత్రి గారికి ఈ విషయాలు దృష్టికి రావడం లేదు. 8,500 మంది విద్యార్థులు ఉన్నారని మంత్రి గారు చెబుతున్నారు. ఈ రోజు కార్పొరేట్ కాలేజీలు, ప్రైయివేట్ కాలేజీలలో అటెండెన్సు మెయింటైన్ చేసుకోగలుగుతున్నారని మంత్రి గారు అంటున్నారు. వారందరూ మెయింటైన్ చేసుకోగలరు. ఇక మిగిలిన విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలలో చదువుతున్న వారు, గిరిజన, బలహీన వర్గాల విద్యార్థులు మాత్రమే. వాళ్లేం పాపం చేశారు? వాళ్ల వద్ద కూడా ఫీజులు కట్టించుకుంటున్నారని మంత్రి గారు చెబుతున్నారు. ఇంకొక మాట వారు చెప్పారు. కాలేజీ మేనేజ్‌మెంట్స్, ప్రిన్సిపల్స్ విద్యార్థుల తల్లిదండ్రులకు మీ పిల్లలు కాలేజీలకు రావడం లేదని, వారికి అటెండెన్సు తక్కువగా ఉందని ఉత్తరాలు రాశారని తెలియజేయడం జరిగిందని కూడా మంత్రి గారు అంటున్నారు. ఎక్కడ ఎన్ని కాలేజీలు ఉన్నాయి? ఎంత మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఉత్తరాలు రాశారో మంత్రి గారిని తెలియజేయమనండి. వాస్తవ దూరమైన విషయాలను చెప్పి, వారు సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. సమస్య తీవ్రతను తగ్గించడానికి మంత్రి గారు ప్రయత్నం చేయడం మంచిది కాదు.

నేను మంత్రి గారిని అడుగుతున్నాను, ప్రభుత్వం విద్యార్థుల నుంచి ట్యూషను ఫీజు కట్టించుకుంటోంది. విద్యార్థులు కష్టపడి డబ్బులు తెచ్చి, ట్యూషను ఫీజులు కట్టేరు. అయినా వారికి హాల్ టికెట్సు ఇవ్వలేదు. వారికి ఎప్పుడు చెప్పేరు సార్? పరీక్షలకు 3 రోజుల ముందు హాల్ టికెట్సు ఇవ్వము అని చెబితే, ఆ విద్యార్థులు ఏమవుతారు? వారి పరిస్థితి ఏమిటి?

కాబట్టి మేము ప్రభుత్వాన్ని డిమాండు చేసేది, దీనిని ప్రత్యేకమైన పరిస్థితిగా తీసుకుని, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని కాలేజీలలో విద్యార్థులకు రిలాక్సేషన్సు ఇవ్వాలని. రెండు రోజుల ముందు ఈ విధంగా చేయడంతో విద్యార్థులు ఆందోళన చేసే పరిస్థితి వుంది. దీనిని ప్రత్యేకమైన పరిస్థితిగా పరిగణించి, వారందరికీ రిలాక్సేషను ఇవ్వండి. రేపు 2వ సంవత్సరం పరీక్షలు మొదలవుతున్నాయి. వారి సంగతి ఏమిటి? మంత్రి గారేం చెబుతున్నారంటే, సమ్మర్‌లో క్లాసులు పెడుతున్నాము, కోచింగ్ క్లాసెస్ కండక్టు చేస్తున్నాము. అందులో అటెండ్ అయినట్లయితే, అటెండెన్సు ఇవ్వడం జరుగుతుంది, లేదంటే రూ.500 కట్టడం వల్ల ప్రభుత్వ కాలేజీలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు కాలేజీలలో పరీక్షలకు అపియర్ అయ్యే అవకాశం ఉంది. ఈ విధంగా అయినట్లయితే విద్యార్థులు కాలేజీలకు రావలసిన అవసరం లేదు. కాబట్టే, మంత్రి గారు దీనిని ప్రత్యేకమైన పరిస్థితిగా తీసుకుని విద్యార్థులు అందరికీ రిలాక్సేషను ఇవ్వాలి. ఈ సారికి విద్యార్థులందరకూ రిలాక్సేషను ఇచ్చి, వారి చేత పరీక్షలు రాయించండి. విద్యార్థులకు 1972 రూల్సు అని చెప్పడం కాదు. ప్రత్యేకమైన పరిస్థితిగా పరిగణించి వారందరి చేత పరీక్షలు రాయించాలని మేము డిమాండు చేస్తున్నాము.

శ్రీ పి. శశిధర రెడ్డి : ఫలితాలు మెరుగుపరచడం కోసం అటెండెన్సు తక్కువ ఉందని చెబుతున్నారు. ఇదేమైనా న్యాయమా? వంద శాతం అటెన్డెన్సు ఉన్న కళాశాలలో వంద శాతం ఫలితాలు ఉన్నాయా? మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ముఖ్యంగా తమరు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు, నాదీ గ్రామీణ ప్రాంతమే. హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం వంటి చోట్ల చదువుతున్నటువంటి విద్యార్థుల విషయం సరే. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు క్లాసులకు ఉదయం 8 గంటలకు రావాలంటే, ఎన్ని గంటలకు ఇంటి నుంచి బయలుదేరాల్సి వుంటుంది? ఎన్ని గంటలకు లేచి, తల్లిదండ్రులు ఎప్పుడు వంట చేసి వారిని కళాశాలలకు పంపిస్తారు? గ్రామాలలో ఉన్నటువంటి విద్యార్థుల తల్లులు ఉదయమే లేచి, కళ్లాపి చల్లుతారు. తండ్రులు పొద్దున్నే లేచి, పొలాలకు పోతారు. ఉదయమే కళాశాలకు వెళ్లాల్సిన పిల్లలకు ఉదయమే లేచి ఎవరు వండిపెడతారు? మధ్యాహ్నం వారికి ఎవరు టిఫెను కడతారు? ఈ విషయాలను ఆలోచించాలి. ఈ విధంగా అటెండెన్సు తక్కువ అవుతున్నది కాబట్టి మేము ప్రతి ఒక్క విద్యార్థికి హాల్ టికెట్లు ఇచ్చి, పరీక్షలు రాయించవలసిందిగా ప్రయత్నం చేయాలని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

లిటరసీ రేటును పెంచాలని ప్రభుత్వం వారంటున్నారు. మరి ఎగ్జామ్సు రాయించకుండా లిట్రసీ రేటు పెరుగుతుందా? దీనిని గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ఎక్కువ మంది గౌరవ సభ్యులు 4 పాయింట్సు మీద మాట్లాడేరు. ఒకటి కాలేజీలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చరు లేదని. విద్యార్థులకు తక్కువ అటెండెన్సు ఉండటం మూలంగా ఎగ్జామ్సు రాయడానికి హాల్ టికెట్సు ఇవ్వడం లేదని. కాబట్టే, వారికి హాల్‌టికెట్సు ఇప్పించాలని. అలాగే చాడ వెంకట రెడ్డి గారు ఈ విషయాన్ని గురించి, ఎమ్మెల్యేలకు ముందే ఎందుకు చెప్పలేదు, అలా చెప్పకుండా

నిర్ణయం తీసుకున్నారని, కాలేజీలలో చెబితే సరిపోతుందా అని అడిగేరు. ఆ భావం వారు వ్యక్తం చేశారు. ఒవైసీ గారు కూడా ఈ విషయంలో మాట్లాడేరు. స్కాలర్‌షిప్పు విషయంలో అందరికీ కూడా ఇబ్బందికరమైన పరిస్థితి ఉందని, మీరు పర్మిషన్ ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఎక్కువ భాగం సభ్యులు ఈ విధంగా మాట్లాడేరు. గౌరవ సభ్యులు నరేంద్ర కుమార్ చెప్పింది మరీ ఆశ్చర్యం. వారు 9 సంవత్సరాల పరిపాలనలో ఉండి సౌకర్యాలు కల్పించవలసిన స్థితిలో లెక్చరర్సును రిక్రూట్ చేసుకోవలసిన పరిస్థితిలో కాంట్రాక్టు లెక్చరర్సు ఉండవచ్చని చెప్పారు. ఆ వ్యవస్థను ప్రవేశ పెట్టింది వారే. వారే ఈ విషయం గురించి మాట్లాడటం ఆశ్చర్యం.

నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను, అటెండెన్సు లేకుండా విద్యార్థులను పరీక్షలకు కూర్చోడానికి పర్మిషను ఇచ్చినట్లయితే ఎవరూ కూడా కాలేజీలకు వచ్చే పరిస్థితి ఉండదు. దాని వల్ల విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోయే అవకాశం ఉంది. కాబట్టి దయచేసి, ఈ విషయమై తిరిగి ఆలోచించుకోవలసిన పరిస్థితి ఉందని చెబుతున్నాను. ఇటువంటి పరిస్థితిలో 60 శాతం అటెండెన్సు కన్నా తక్కువ ఉన్న విద్యార్థులను పరీక్షలు రాసేందుకు అనుమతించడం లేదు.

8 వేల మంది విద్యార్థులు ఉన్నారు. హాల్ టికెట్లు ఇవ్వలేదు. గౌరవ సభ్యులందరూ విద్యార్థులు పరీక్షలకు పోకపోవడం మూలంగా విద్యా సంవత్సరం పోతుందని ఆందోళన పడుతున్నారు. నేను మొట్టమొదటనే సమాధానం చెప్పాను. సమ్మర్ క్లాసెస్ ఉన్నాయి. వాటిని అటెండ్ అయినట్లయితే, ఆ విద్యార్థిని రెగ్యులర్ విద్యార్థిగా పరిగణిస్తామని, స్టూడెంట్సుకు దీని వల్ల ఎటువంటి అసౌకర్యం ఉండదని, స్కాలర్‌షిప్పు పోయే పరిస్థితి లేదని, వాళ్లు పూర్తిగా పరీక్షలకు వచ్చే పరిస్థితి ఉంటుందని చెప్పడం జరిగింది. వారిని పరీక్షలకు పంపించడం, రెగ్యులర్ విద్యార్థిగా కాలేజీలో చేర్చుకునే పరిస్థితి ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఈ విషయాన్ని మరల తమకు తెలియజేస్తున్నాను.

లేదూ రెండవ పాయింటు, రూ.500 ఫీజు కట్టి, వాళ్లు ప్రైవేటు విద్యార్థిగా పరీక్షలకు వెళ్లవచ్చని, దానికి కూడా ప్రభుత్వానికి అభ్యంతరం లేదని అవకాశం ఇచ్చాము. కొంతమంది ఆ ఫీజు కట్టారు. కొంతమంది వచ్చారు. సమ్మర్ కోచింగ్‌కు వస్తే, రెగ్యులర్ విద్యార్థిగా యాక్సెప్ట్ చేయడం జరుగుతుంది.
మ.2.00

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ లేవని చెబుతున్నారు. నాబార్డ్‌నుండి రూ.43 కోట్లు తీసుకుని బిల్డింగ్స్ కట్టించాము. అదేవిధంగా మొట్టమొదటి సంవత్సరంలో 350 మంది లెక్చరర్స్‌ను నియమించాము. ఈ సంవత్సరం 536 మంది లెక్చరర్స్‌కు సర్వీస్ కమిషన్‌ద్వారా ఎగ్జామినేషన్స్ కండక్ట్ చేసి వచ్చే ఎకడమిక్ ఇయర్‌నాటికి వారిని కూడా జూనియర్ కాలెజెస్ లెక్చరర్స్‌గా తీసుకోవటం జరుగుతుంది. అంతకుముందు ఉన్న ప్రభుత్వం వీటిని నిర్లక్ష్యం చేసినప్పటికీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 900 మంది లెక్చరర్స్‌ను రిక్రూట్‌చేసుకోవటం జరిగిందని మనవిచేస్తున్నాను. వచ్చే సంవత్సరం మరికొంతమందిని రిక్రూట్ చేసుకోవటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. అవతలి ప్రభుత్వంవారినుండి వచ్చిన వారసత్వానికి మాత్రమే పరిమితమవ్వకుండా ఒకప్రక్క కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను కంటిన్యూ చేస్తూ పర్మనెంట్ రిక్రూట్‌మెంట్ కూడా చేపట్టాము. అంతకుముందు 6 నెలలపాటు మాత్రమే పనిచేసే కాంట్రాక్ట్ లెక్చరర్స్ కాలపరిమితిని 8 నెలలపాటు పెంచి విద్యా సంవత్సరం ఎక్కడా దెబ్బతినకుండా, అక డమిక్ యాక్టివిటీస్‌కు అడ్డంరాకుండా కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ద్వారా నడిపించటం

జరుగుతోందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులందరకూ నేను మరొక్కసారి మనవిచేస్తున్నాను. తప్పకుండా ప్రోత్సాహం ఇవ్వండి. ఇంతకుముందు రిజల్ట్స్ ఏవిధంగా పెరిగాయో ఆవిధంగానే రిజల్ట్స్ పెంచటానికి , విద్యా ప్రమాణాలు పెంచటానికి, వారిలో డిసిప్లిన్ పెంచటానికి తప్పకుండా చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: ఎగ్జామ్స్ వ్రాయనిస్తారా, వ్రాయనివ్వరా? అది చెప్పమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా,...................... (అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI: Sir, I am going to give the vacancy position.

CHAIRMAN: I request the Members not to interrupt the minister. Let him complete his reply.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, సభ్యులందరూ దీనిని గమనించాలని కోరుతున్నాను. అటెండెన్స్ తగ్గిన విద్యార్థులకు కూడా పర్మిషన్ ఇవ్వాలని కోరటం భావ్యం కాదు సర్. దయచేసి తిరిగి వారు ఆలోచించుకుని అటెండెన్స్ 60% ప్రభుత్వం ఏదైతే పెట్టిందో దానిని పూర్తిగా అమలుచేసేవిధంగా అందరూ సహకరించాలని కోరుతు శెలవుతీసుకుంటున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 AM tomorrow i.e., Tuesday, the 6th day of March, 2007.

(Then the House adjourned at 2.03 AN to meet again at 8.30 AM tomorrow i.e., Tuesday, the 6th day of March, 2007.)